## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:04 | సంచిక:42 | బుధవారం, సెప్టెంబర్ 3 ,2025 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00


## ఎరువుల సరఫరాపై రైతులకు ఆందోళన వద్దు

- యూరియా బ్లాక్ మార్కెట్ చేస్తే కఠిన చర్యలు
- మార్క్ ఫెడ్ ద్వారా 2 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా విక్రయాలు
- గత ఏడాదితో పోలిస్తే 91 వేల మెట్రిక్ టన్నుల అదనంగా యూరియా సరఫరా
- రసాయన ఎరువుల వినియోగంపై అన్నదాతలకు అవగాహన కల్పించాలి
- తక్కువ మొత్తంలో ఎరువులు, పురుగుమందుల వాడే రైతులకు సబ్సిడీలు
- కాఫీ తోటల తెగుళ్లపై తక్షణం చర్యలు చేపట్టాలి
- ఉద్యాన పంటలు, ఎరువుల లభ్యత, మార్కెటింగ్‌శాఖపై సీఎం చంద్రబాబు సమీక్ష



**అమరావతి, సెప్టెంబరు 02 (సదా మీకోసం) :** రాష్ట్రంలో ఎరువుల సరఫరాపై రైతులెవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని.. డిమాండ్ కంటే అదనంగానే నిల్వలు ఉన్నాయని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ఎరువులు బ్లాక్ మార్కెట్ కు తరలి పోకుండా కఠినంగా వ్యవహరించాలని సీఎం ఆదేశాలు జారీ చేశారు. మంగళవారం ఉండవల్లిలోని క్యాంపు కార్యాలయంలో ఉద్యాన పంటలు, ఎరువుల లభ్యత, మార్కెటింగ్ శాఖపై సమీక్ష నిర్వహించారు. ఇ-క్రాప్ ద్వారా రాష్ట్రంలో ఎంత మేర ఏ పంటలు సాగు అవుతున్నాయి. ఎరువుల వినియోగం ఎంత జరుగుతుందన్న లెక్కలు తీయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. నిరంతర పర్యవేక్షణ ద్వారా సమస్య రాకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈసారి 2.02 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా రాష్ట్రానికి సరఫరా అయ్యిందని.. వాస్తవ డిమాండ్ కంటే అదనంగా నిల్వలు ఉన్నాయని అధికారులు వివరించారు. గతంతో పోలిస్తే ఈసారి 91 వేల మెట్రిక్ టన్నుల యూరియా అదనంగా వచ్చినట్టు తెలిపారు. ఇక డిఏపి 51,700 మెట్రిక్ టన్నుల మేర వచ్చిందని.. గత ఏడాదితో పోలిస్తే 16 వేల మెట్రిక్ టన్నులు ఇది అదనమని అధికారులు సీఎంకు తెలిపారు. కాంప్లెక్స్ ఎరువులు కూడా ప్రస్తుత ఏడాదిలో 2.72 లక్షల మెట్రిక్ టన్నుల మేర వచ్చిందని వివరించారు. గతంతో పోలిస్తే 1.20 లక్షల మెట్రిక్ టన్నులు ఇది అదనమని తెలియచేశారు.దీనిపై స్పందించిన సీఎం రాష్ట్రంలో ఎరువుల లభ్యత ఇంతగా ఉన్నా.. కొందరు కావాలని దుష్ప్రచారం చేస్తున్నారని.. ఇంటిగ్రేటెడ్ ఫెర్టిలైజర్ మేనేజ్మెంట్ సిస్టం ద్వారా యూరియా వినియోగం కూడా లెక్కించాలని అన్నారు.

పేజి 2లో ▶

## స్వార్థపు సుంకాలు విధించినా మనల్ని ఎవరూ ఆపలేరు: ప్రధాని మోదీ

- భారతదేశ జీడీపీ 7.8% వృద్ధితో అంచనాలను మించిన ఆర్థిక వ్యవస్థ
- ట్రంప్ సుంకాలను విమర్శించిన మోదీ
- అన్ని రంగాల్లో కనిపిస్తున్న వృద్ధి
- భారత్‌పై అమెరికా సుంకాలు



**ఢిల్లీ, సెప్టెంబర్ 02 (సదా మీకోసం) :** ఈ ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికంలో "ఆర్థిక స్వార్థ ప్రయోజనాల వల్ల కలిగే సవాళ్లు" ఉన్నప్పటికీ భారతదేశం స్థూల దేశీయోత్పత్తి (జీడీపీ) 7.8 శాతం వృద్ధి రేటును సాధించిందని ప్రధాని మోదీ అన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక వ్యవస్థలు ఆర్థిక స్వార్థం ద్వారా నడిచే ఆందోళనలు, సవాళ్లను ఎదుర్కొంటున్నప్పటికీ, భారతదేశం ఈ వృద్ధిని సాధించిందని ఆయన పేర్కొన్నారు.
అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారతీయ వస్తువులపై విధించిన సుంకాలను మోదీ విమర్శించారు. చైనా, జపాన్ పర్యటన ముగించుకున్న ఒక రోజు తర్వాత ఢిల్లీలో జరిగిన సెమికాన్ ఇండియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, భారత ఆర్థిక వ్యవస్థ ప్రతి అంచనాను అధిగమించిందని అన్నారు. భారత జీడీపీ 6.5 శాతం అంచనాతో పోలిస్తే 7.8 శాతం పెరిగింది. గత సంవత్సరం ఇదే సమయంలో కంటే ఈ సంఖ్య 1.3 శాతం పాయింట్లు ఎక్కువ.

పేజి 2లో ▶



## జస్టిస్ సుదర్శన్ రెడ్డి గెలుపు అత్యావశ్యకం

### మీడియాతో ప్రొఫెసర్ కోదండరామ్

2లో..

## తల్లినిలా దూషిస్తారని అనుకోలేదు

### రాహుల్ తదితరుల వ్యాఖ్యలపై మోడీ ఆవేదన

న్యూఢిల్లీ,సెప్టెంబర్ 1
బీహార్‌లో ఇటీవల కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆధ్వర్యంలో జరిగిన 'ఓటర్ అధికార్ యాత్ర'లో కొంతమంది ప్రధాని నరేంద్ర మోదీ తల్లిపై అభ్యంతరకర వ్యాఖ్యలు చేశారంటూ బీజేపీ తీవ్ర ఆరోపణలు చేసింది.



2లో..

## కవితది వారి కుటుంబ సమస్య

» ఆస్తుల పంపకంలో వచ్చిన తగాదాలు
» ఆమె సస్పెన్షన్‌పై మేం స్పించబోం
» కవితను కాంగ్రెస్‌లో చేర్చుకునేది లేదు
» పిసిసి చీఫ్ మహేశ్ గౌడ్ తదితరుల విమర్శలు



**హైదరాబాద్,సెప్టెంబర్ 1 :** భారత రాష్ట్ర సమితి నుంచి ఎమ్మెల్సీ కవిత సస్పెండ్ కావడంపై తాము స్పందించబోమని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు. ఆమెపై సస్పెన్షన్ ఆ పార్టీ అంతర్గత వ్యవహారమని చెప్పారు. ఆస్తులు, వాటాల్లో వారి మధ్య తగాదాలున్నాయని గతంలోనే తాను చెప్పినట్లు- గుర్తు చేశారు. ఆ తగాదాలే సస్పెన్షన్‌కు దారి తీసి ఉండొచ్చన్నారు. కొందరు కవిత వెనుక ఉన్నామన్నారు. మరికొందరు హరీశ్‌రావు, సంతోష్ వెనుక ఉన్నామని చెబుతున్నారు. కానీ, మేం ప్రజల వెంట ఉన్నాం. మిగతా ఎవరి వెనకాల లేము. మేం ప్రభుత్వాన్ని నడుపుతున్నాం.

2లో..

## రైతుల ప్రయోజనాలు కాపాడుతాం

» పామాయిల్ ధరల విషయంలో నష్టపోకుండా చూస్తాం
» ఎంపీ పుట్టా మహేష్ కుమార్‌కు కేంద్ర మంత్రి లేఖ

**ఏలూరు,సెప్టెంబర్1 :** క్రూడ్ పామ్ ఆయిల్ ధరల విషయంలో ఆయిల్ పామ్ రైతుల ప్రయోజనాలను పరిగణలోకి తీసుకుంటామని కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమశాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ హామీ ఇచ్చారు.

2లో

## పవన్ కల్యాణ్ కు సీఎం చంద్రబాబు, మంత్రుల శుభాకాంక్షలు

- 'అడుగడుగునా సామాన్యుడి పక్షం, అణువణువునా సామాజిక స్పృహ'
- అమరావతి, ఒంగోలు, ఇతర ప్రాంతాల్లో ఘనంగా పుట్టినరోజు వేడుకలు
- కూటమి ప్రభుత్వ ఏర్పాటులో కీలక పాత్ర పోషించిన 'మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్' పవన్ కల్యాణ్: నేతలు



2లో..

## రోడ్డెక్కిన గ్రీన్‌ఫీల్డ్ భూ నిర్వాసితులు

» పొలాలకు వెళ్లేందుకు సర్వీస్ రోడ్లు నిర్మించాలి
» రైతుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్

**చింతలపూడి,సెప్టెంబర్1 :** గ్రీన్ ఫీల్డ్ హైవేకు సర్వీస్ రోడ్లు ప్రొవిజన్ కల్పించాలని, గ్రీన్ ఫీల్డ్ హైవే భూ నిర్వాసిత రైతుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గ్రీన్ ఫీల్డ్ హైవే భూ నిర్వాసిత రైతుల పోరాట కమిటీ

## కుటుంబం కన్నా పార్టీయే ముఖ్యం

» కెసిఆర్ నిర్ణయంతో మరోమారు స్పష్టం
» కవిత వెనక ఎవరో ఉన్నారన్న అనుమానం
» బిఆర్ఎస్ మహిళా నేతలు సత్యవతి, గొంగడి సునీత



**హైదరాబాద్,సెప్టెంబర్ 1:** తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితపై బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ సస్పెన్షన్ వేటు-వేయడంపై ఆ పార్టీలోని సీనియర్ నేతలు సత్యవతి రాథోడ్, గొంగిడి సునీత స్వాగతించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ నేతలు మాట్లాడుతూ.. మూడు నెలలుగా కవిత చేస్తున్న ఆరోపణలపై తమ పార్టీ అధినేత కేసీఆర్ ఈ నిర్ణయం తీసుకున్నారని తెలిపారు. తమ పార్టీ నాయకుడు తీసుకున్న ఈ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని స్పష్టం చేశారు. ఆయన నిర్ణయానికి తాము మద్దతు తెలుపుతున్నట్లు ప్రకటించారు. కవితను సస్పెండ్ చేయడంతో మహిళలు ఎక్కువగా సంతోషిస్తున్నారని పేర్కొన్నారు. కవిత తీరు బీఆర్ఎస్ కార్యకర్తల మనోభావాలు దెబ్బతీసేలా ఉన్నాయని చెప్పారు. సోమవారం కవిత చేసిన వ్యాఖలతో కేసీఆర్ చాలా బాధపడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు.

మిగతాద్ది 2 లో

# పవన్ కల్యాణ్ కు సీఎం చంద్రబాబు, మంత్రుల శుభాకాంక్షలు

మొదటిపేజీ తరువాయి

జనసేన అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పుట్టినరోజు సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రులు నారా లోకేశ్, కింజరాపు అచ్చెన్నాయుడు, బీసీ జనార్థన్ రెడ్డి, నిమ్మల రామానాయుడు, కందుల దుర్గేష్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.ముఖ్యమంత్రి చంద్రబాబు తన 'ఎక్స్' పోస్టులో 'పవన్ ది అడుగడుగునా సామాన్యుడి పక్షం, అణువణువునా సామాజిక స్పృహ, మాటల్లో పదును, చేతల్లో చేవ, మాటకు కట్టుబడే తత్వం, జన సైన్యానికి ధైర్యం, రాజకీయాల్లో విలువలకు పట్టం.. అన్నీ కలిస్తే పవనిజం' అని పేర్కొన్నారు. పాలనలో, రాష్ట్రాభివృద్ధిలో పవన్ సహకారం మరువలేనిదని కొనియాడారు. మంత్రి లోకేశ్ పవన్‌ను 'పవర్ స్టార్' నుండి 'పీపుల్ స్టార్'గా ఎదిగారని ప్రశంసించారు. ప్రజల కోసం తగ్గుతారని, ప్రజాస్వామ్యాన్ని గెలిపించేందుకు నెగ్గుతారని లోకేశ్ పేర్కొన్నారు.

మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, మంత్రి బీసీ జనార్థన్ రెడ్డి, మంత్రి నిమ్మల రామానాయుడు, మంత్రి కందుల దుర్గేష్‌లు ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. పవన్ కల్యాణ్ సినిమా రంగంలో, రాజకీయ రంగంలోనూ తన ప్రతిభతో కోట్లాదిమంది అభిమానులను అలరించారని, ప్రజల కోసం తపన పడే ధైర్యవంతుడైన నాయకుడిగా నిలిచారని అచ్చెన్నాయుడు అన్నారు. గిరిజనుల డోలీ కష్టాలు తీర్చడానికి, పల్లె సీమలకు పూర్వవైభవం తీసుకురావడానికి కృషి చేస్తున్న పవన్, వైసిపి అరాచక పాలనకు వ్యతిరేకంగా కూటమి ప్రభుత్వం ఏర్పడటంలో కీలక పాత్ర పోషించారని బీసీ జనార్థన్ రెడ్డి పేర్కొన్నారు. నీతి, నిజాయితీ, నిస్వార్థ రాజకీయాలకు నిలువుటద్దమైన పవన్ కల్యాణ్ 'రీల్ హీరో' మాత్రమే కాదని, 'రియల్ హీరో' కూడా అని నిమ్మల రామానాయుడు అభివర్ణించారు. కీలక ఎన్నికల సమయంలో, కూటమిని కూడగట్టడంలో, చంద్రబాబుకు అండగా నిలవడంలో పవన్ 'మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్' అని పేర్కొన్నారు.

మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ, ఎన్ని ఒడిదుడుకులు, అవమానాలు ఎదురైనా రికార్డు విజయం సాధించిన జనసేనాని ప్రజాసేవలో తనదైన ముద్ర వేశారని అన్నారు. తనకు ఎమ్మెల్యేగా, మంత్రిగా అవకాశం కల్పించిన పవన్ కు జీవితాంతం రుణపడి ఉంటానని పేర్కొన్నారు. పవన్ ఒక ప్రభంజనం, ఆయన మాట ప్రకంపనం, జనహితం ఆయన అభిమతం అని అభివర్ణించారు. సీఎం చంద్రబాబుతో కలిసి ఉప ముఖ్యమంత్రి పవన్ ఆంధ్రప్రదేశ్ పునర్నిర్మాణంలో కీలకపాత్ర పోషిస్తున్నారని మంత్రి దుర్గేష్ తెలిపారు.

# స్వార్థపు సుంకాలు విధించినా మనల్ని ఎవరూ ఆపలేరు: ప్రధాని మోదీ

మొదటిపేజీ తరువాయి

గత ఆర్థిక సంవత్సరంలో ఏప్రిల్-జూన్ త్రైమాసికంలో జీడీపీ 6.5 శాతం వృద్ధి చెందింది, 2025-2026లో అదే మూడు నెలల కాలంలో వృద్ధి ఐదు త్రైమాసికాలలో అత్యంత వేగవంతమైన పెరుగుదలను సూచిస్తుంది. మునుపటి అత్యధిక జీడీపీ వృద్ధి 2024 జనవరి-మార్చి త్రైమాసికంలో 8.4 శాతంగా ఉంది. తయారీ, సేవలు, వ్యవసాయం, నిర్మాణం వంటి అన్ని రంగాలలో ఈ వృద్ధి కనిపిస్తుందని ప్రధాని మోదీ అన్నారు. భారత్‌పై ట్రంప్ చేస్తున్న "చనిపోయిన ఆర్థిక వ్యవస్థ" అనే విమర్శను ప్రతిఘటిస్తూ, ఈ వృద్ధి పథం భారతదేశాన్ని మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా వేగంగా అభివృద్ధి చెందడానికి ముందుకు నడిపిస్తోందని ఆయన అన్నారు.

గత నెలలో భారత్‌పై 25 శాతం సుంకం, రష్యన్ చమురు కొనుగోలు చేసినందుకు అదనంగా 25 శాతం సుంకాన్ని అమెరికా విధించింది. జనవరిలో తిరిగి అధికారంలోకి వచ్చిన ట్రంప్, రష్యన్ చమురు కొనుగోలు చేయడం ద్వారా ఉక్రెయిన్‌పై మాస్కో ప్రాణాంతక దాడులకు భారత్ ఆజ్యం పోస్తోందని ఆరోపించారు.

# జస్టిస్ సుదర్శన్ రెడ్డి గెలుపు అత్యావశ్యకం మీడియాతో ప్రొఫెసర్ కోదండరామ్

మొదటిపేజీ తరువాయి

ఈ ఉపరాష్ట్రపతి ఎన్నికలు.. దేశ ప్రయాణం ఏ దిశలో సాగాలో నిర్దేశించే ఎన్నికలని తెలంగాణ జన సమితి అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరామ్ అన్నారు. రాజ్యాంగ నిపుణుడైన సుదర్శన్ రెడ్డి గెలుపు అవసరమన్నారు. కొందరి ఆధిపత్యం అడ్డుకోవాలంటే ఆయన గెలవాలని కోదండ అన్నారు. ఇండియా కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థి జస్టిస్ సుదర్శన్‌రెడ్డికి మద్దతుగా సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో కోదండరామ్ మీడియాతో మాట్లాడారు. ప్రజాస్వామ్య పరిరరక్షణ దేశ ప్రయోజనాలను జస్టిస్ సుదర్శన్ రెడ్డి కాపాడతారు. ఆయనకు మద్దతు ఇవ్వాలని కోరుతున్నట్లు కోదండరామ్ అన్నారు. ఆధిపత్యం, అధికారం కోసం మాత్రమే ఆలోచిస్తున్న కొందరికి అడ్డుకట్ట వేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలను రక్షించడం కోసం పార్టీలకు అతీతకంగా ముందుకొచ్చి జస్టిస్ సుదర్శన్‌రెడ్డిని గెలిపించాలన్నారు. న్యాయ కోవిదులు, యూనివర్సిటీల మాజీ వీసీలు, రాజ్యాంగబద్ధ సంస్థల మాజీ ఛైర్మన్‌లు, సీనియర్ జర్నలిస్ట్‌లు, రచయితలు, సామాజిక కార్యకర్తలు, సినీ ప్రముఖులు, జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన వ్యక్తులు సుదర్శన్ రెడ్డికి మద్దతుగా సంతకాల చేశారని చెప్పారు. అర్బన్ నక్సలైట్ అంశంపై కోదండరామ్ మాట్లాడుతూ.. అర్బన్ నక్సలైట్ అంటే అర్థం ఏంటో నాకు ఇప్పటికీ అర్థం కాలేదు. అర్బన్ ఏరియాలో పని చేసినంత మాత్రాన నక్సలైట్ ముద్ర వేయడం ఏంటి?ప్రజాస్వమ్య పరిరక్షణ కోసం పనిచేస్తే ఆ ముద్ర వేసేస్తారా?సామాజిక అభివృద్ధి, వికాసం పట్ల ఈ ముద్ర వేసేవారికి వ్యతిరేకత ఉందని అనుకోవాలి. అణచివేసే ప్రయత్నం చేస్తున్నారంటేనే.. ప్రజాస్వామ్యం పట్ల వ్యతిరేకత ఉందని అర్థం అన్నారు.

# తల్లినిలా దూషిస్తారని అనుకోలేదు రాహుల్ తదితరుల వ్యాఖ్యలపై మోడీ ఆవేదన

మొదటిపేజీ తరువాయి



ఈ క్రమంలోనే ప్రధాని మోదీ స్పందిస్తూ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఈ అంశంపై మాట్లాడుతూ ప్రధాని మోదీ భావోద్వేగానికి లోనయ్యారు. చనిపోయిన తన తల్లిని కాంగ్రెస్-ఆర్జేడీ ఈ విధంగా దూషిస్తారని ఊహించలేదని అన్నారు. ఈ అవమానం తన తల్లికి మాత్రమే కాదు. బీహార్ తల్లులు, కుమార్తెలకు కూడా అవమానమని వ్యాఖ్యానించారు. మంగళవారం బీహార్ రాజ్య జీవిక నిధి సాఖ్ సహకారి సంఘ్ లిమిటెడ్‌ను వర్చువల్‌గా ప్రారంభించిన సందర్భంగా చేసిన ప్రసంగంలో ఆయన ఈ కామెంట్స్ చేశారు. బిహార్ రాజ్య జీవికనిధి శాఖ సహాయ సంఘ్ లిమిటెడ్‌ను వర్చువల్‌గా ప్రారంభించిన అనంతరం ప్రధాని మోదీ సుమారు 20 లక్షల మంది మహిళలతో మాట్లాడారు. ఈ సందర్భంగా కొన్నాళ్ల క్రితం బీహార్‌లో ఆర్జేడీ-కారగ్రెస్ రాజకీయ కార్యక్రమంలో కొందరు నేతలు తన తల్లి హీరాబెన్‌ను అవమానకరంగా దూషించారని ప్రస్తావించారు. రాజకీయ వేదికలపై చనిపోయిన తన తల్లిని లాగడాన్ని తీవ్రంగా తప్పుబట్టారు.

# ఎరువుల సరఫరాపై రైతులకు ఆందోళన పడొద్దు

మొదటిపేజీ తరువాయి

**రసాయన ఎరువులు, పురుగుమందులు వాడకం తగ్గితే సబ్సిడీలు**

రసాయన ఎరువులు, పురుగు మందుల రహిత రాష్ట్రంగా ఏపీని తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. ఆ మేరకు వాటి వినియోగం తగ్గించేలా రైతుల్లో అవగాహన కల్పించాలని స్పష్టం చేశారు. పంటల సాగులో రసాయన ఎరువులు, పురుగుమందుల వినియోగం తగ్గించిన రైతులకు రాయితీలు ఇచ్చే అంశంపై ప్రణాళికలు చేయాలని సీఎం స్పష్టం చేశారు. ఎవరు ఎంత వినియోగిస్తున్నారనే అంశాన్ని రైతు సేవా కేంద్రాల ద్వారా పర్యవేక్షించాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. ఎప్పటికప్పుడు రైతు సేవా కేంద్రాల ద్వారా కూడా ఎరువుల వినియోగంపై గణాంకాలు నమోదు చేయాలని స్పష్టం చేశారు.

**11 ఉద్యాన పంటలకు సాగు ధర దక్కాలి**



రాష్ట్రంలోని 11 ఉద్యాన పంటలకు సంబంధించి సాగు వ్యయానికి తగినట్టే ఆయా పంటలకు కనీస ధర వచ్చేలా చూడాలని సీఎం ఆదేశాలు జారీ చేశారు. రైతులు ఎట్టి పరిస్థితుల్లోనూ నష్ట పోవడానికి వీల్లేదని ముఖ్యమంత్రి తేల్చి చెప్పారు. మరోవైపు కాఫీ తోటలకు కొత్తగా వచ్చిన బోరర్ తెగులు పై తక్షణమే చర్యలు చేపట్టాలని సీఎం ఆదేశాలు జారీ చేశారు. కొత్త తెగులు వచ్చిన కాఫీ పంట 20 ఎకరాల్లో ఉందని...దానిని తక్షణం తొలగించాల్సిన అవసరం ఉందని అధికారులు సీఎంకు తెలిపారు. ఇతర ప్రాంతాలకు తెగులు ఇతర ప్రాంతాలకు వ్యాపించకుండా చర్యలు చేపట్టాలని సీఎం సూచించారు. అలాగే తొలగించిన పంటకు నష్టపరిహారం చెల్లించి రైతులను ఆదుకోవాలని స్పష్టం చేశారు. వచ్చే మూడేళ్ల పాటు ట్రాప్ లను ఏర్పాటు చేసి నిరంతరం పర్యవేక్షించాల్సిందిగా ముఖ్యమంత్రి సూచనలు జారీ చేశారు. మరోవైపు ఉల్లి పంట మొత్తాన్ని కొనుగోలు చేయాల్సిందిగా అధికారులకు సీఎం స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. కొనుగోలు చేసిన ఉల్లిని స్థానికంగా కమ్యూనిటీ హాళ్లను తీసుకుని ఆరబెట్టాలని సీఎం సూచనలు జారీ చేశారు. ఇప్పటి వరకూ హెచ్డీ బర్లీ పొగాకు కొనుగోళ్లకు సంబంధించి రూ.54 కోట్ల రూపాయల చెల్లింపులు జరిగాయని .. మరో రూ.59 కోట్లు చెల్లించాల్సి ఉందని తెలిపారు. అలాగే ఈ సమీక్షకు వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు, సీఎస్ కె.విజయానంద్, వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ ఉన్నతాధికారులు

# రోడ్డెక్కిన గ్రీన్‌ఫీల్డ్ భూ నిర్వాసితులు

మొదటిపేజీ తరువాయి

ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో మంగళవారం రేచర్ల వద్ద రైతులు రోడ్డెక్కారు. భూ నిర్వాసిత రైతుల సమస్యలు పరిష్కరించాలంటూ నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రీన్ ఫీల్డ్ హైవేకు సర్వీస్ రోడ్లు ప్రొవిజన్ కల్పించకపోవడం దారుణమని విమర్శించారు. రైతులు తమ పొలాలకు వెళ్లే మార్గాలు లేక, తమ పంటలు తెచ్చుకునే అవకాశం లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అనేక చోట్ల అండర్ పాస్ లు తగినంత ఎత్తు, వెడల్పు తో నిర్మాణం చేయకపోవడంతో గ్రామాల మధ్య రాకపోకలకు ఇబ్బందులు ఏర్పడ్డాయని చెప్పారు. గ్రీన్ ఫీల్డ్ హైవే వలన ప్రతి గ్రామం పరిధిలో సమస్యలు ఉన్నాయని వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. గ్రీన్ ఫీల్డ్ హైవే అథారిటీ- అధికారులు, రెవిన్యూ అధికారులు, భూ సేకరణ అధికారులు క్షేత్ర స్థాయిలో గ్రామాల వారీగా రైతులతో మాట్లాడి సమస్యలు పరిష్కరించాలన్నారు. గ్రీన్ ఫీల్డ్ హైవే భూ నిర్వాసిత రైతుల సమస్యల పట్ల కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించాలన్నారు. గ్రీన్ ఫీల్డ్ హైవే భూ నిర్వాసిత రైతుల పోరాట కమిటీ నాయకులు కంచర్ల శ్రీనివాసరావు, చీకటి శ్రీనివాసరావు, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నాయకులు పి.పాండు రంగారావు, సిఐటియు జిల్లా నాయకులు ఆర్.వీ.ఎస్ నారాయణ తదితరులు మాట్లాడుతూ రేచర్ల ఎగ్జిట్ వద్ద రైతులు తమ పొలాలకు వెళ్లే మార్గం లేదన్నారు. సర్వీస్ రోడ్ ఏర్పాటు- చేస్తామని, ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూస్తామని అధికారులు ఇచ్చిన హామీలు అమలు కాలేదన్నారు. భూసేకరణలో రైతులకు అన్యాయం జరిగిందన్నారు. రేచర్ల నుండి లింగగూడెం వరకు ఉన్న అన్ని గ్రామాల పరిధిలో గ్రీన్ ఫీల్డ్ హైవే వలన అనేక సమస్యలు ఉన్నాయని వాటిని పరిష్కారం చేయాలని కోరారు. ఎన్నిసార్లు విజ్ఞప్తులు చేస్తున్నా పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా గ్రీన్ ఫీల్డ్ హైవే భూ నిర్వాసిత రైతుల సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల రైతులు కొనకళ్ళ రాఘవరావు, ఉప్పల శ్రీనివాసరావు, ఆది జగన్, ఆది ధర్మారావు, కెక్కిరాల ఉపేంద్ర, బులుసు సతీష్,హరికృష్ణ, చీకటి సర్వేశ్వరరావు,పర్వతనేని మురళీ మరియు పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం చేసిన వినతి పత్రం మేరకు జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదేశాల మేరకు హైవే అథారిటీ- అధికారులు, రెవిన్యూ అధికారులు, కేఎంవీఎల్ రోడ్డు నిర్మాణ సంస్థ మేనేజర్ తదితరులు గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణం వలన రైతులకు,ప్రజలకు వస్తున్న సమస్యలను పరిశీలించారు. రైతులు సమస్యలు ఏకరువు పెట్టారు. మా సమస్యలు ఎప్పుడు పరిష్కరిస్తారంటూ నిలదీశారు. ఈలోపుగా చింతలపూడి ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ అక్కడకు చేరుకొని రైతులతో మాట్లాడి సమస్యలు పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారు. ఇప్పటికైనా మా సమస్యలు పరిష్కరించాలని రైతులు కోరారు. వినతి పత్రాలు అందజేశారు.

# కటుంబం కన్నా పార్టీయే ముఖ్యం

మొదటిపేజీ తరువాయి

నష్టాన్ని నివారించడం కోసం కార్యకర్తలకు మనో ధైర్యం ఇవ్వడం కోసం కవితని సస్పెండ్ చేశారని వివరించారు. పార్టీకి నష్టం చేస్తే సొంత కుటుంబ సభ్యులపైన కూడా చర్యలు తీసుకుంటానని కేసీఆర్ గతంలో చెప్పిన విషయాన్ని ఈ సందర్భంగా సత్యవతి రాథోడ్ గుర్తు చేశారు. కోట్ల మంది పార్టీ కార్యకర్తల కంటే పేగు బంధం ఎక్కువ కాదంటూ ఈ నిర్ణయం తీసుకున్నారని తెలిపారు. తాము ఎన్నిసార్లు చెప్పినా కవిత.. తన వైఖరిని మాత్రం మార్చుకోలేదన్నారు. పార్టీ కంటే ఎవరు పెద్ద కాదని చెప్పారు. కవిత వ్యాఖ్యలు.. పార్టీ నేతలను మనోవేదనకు గురిచేశాయని చెప్పారు. కవిత వెనుక ఎవరో ఉండి మాట్లాడుతున్నారని ఈ సందర్భంగా సందేహం వ్యక్తం చేశారు. తమ నాయకుడి బిడ్డగా కవితంటే తమకు గౌరవం ఉందన్నారు. కానీ ఆమెకు దక్కిన గౌరవాన్ని కాపాడుకో లేక పోయిందని విచారం వ్యక్తం చేశారు. పార్టీ ఉంటే ఎంత పోతే అనడం ఏంటంటూ కవితను ఈ సందర్భంగా ఆమె సూటిగా ప్రశ్నించారు. మరి నువ్వు ఉంటే ఏంటి? పోతే ఏంటి? అంటూ కవితకు సత్యవతి రాథోడ్ చురకలంటించారు. బిఆర్ఎస్‌ను బీజేపీలో విలీనం చేస్తానంటే తానే వద్దనట్లు- కవిత చెప్పారని.. అలాంటి ఆమె మీద కేసీఆర్‌కు ఎంత ప్రేమ ఉందో తెలుస్తుందని పేర్కొన్నారు. ఎమ్మెల్సీ కవిత తనకు తానే గొయ్యి తీసుకుందని గొంగిడి సునీత స్పష్టం చేశారు. కేసీఆర్‌ను గౌరవించినట్లే కవితను సైతం తెలంగాణ సమాజం గౌరవించిందని గుర్తు చేశారు. బిఆర్ఎస్ ఉంది కాబట్టే కవితకు ఎంపీగా, ఎమ్మెల్సీగా పోటీ- చేసేందుకు బి ఫాం ఇచ్చారన్నారు. అది మరిచి పార్టీ ఉంటే ఎంత పోతే ఎంత అంటారా? అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. క్షేత్ర స్థాయిలో అడుగు పెట్టీ- చూడండంటూ కవితకు గొంగడి సునీత సవాల్ విసిరారు. నిన్ను నిలదీసేందుకు సిద్ధంగా ప్రజలు ఉన్నారని చెప్పారు. బీఆర్ఎస్ పార్టీ నీకు నచ్చక పోవచ్చు.. కానీ తెలంగాణ సమాజం మాత్రం బీఆర్ఎస్ పార్టీని కోరుకుంటు-దని పేర్కొన్నారు. బీఆర్ఎస్ పార్టీకి ద్రోహం చేసిన వారిలో మీరు ఒకరిగా మిగలాలంటే తాము చేసేది ఏమిలేదని కవితకు గొంగడి సునీత సూచించారు. బీఆర్ఎస్ పార్టీలోని సీనియర్ నేతలు హరీష్ రావు, సంతోష్‌లపై కవిత చేసిన వ్యాఖ్యలు తనను బాధించాయన్నారు. ఈ పార్టీని నమ్ముకుని ఎంతో మంది ఉన్నారని చెప్పారు. అలాంటి పార్టీ ఉంటే ఎంత పోతే ఎంత అంటే బాధేసిందన్నారు. పేగు బంధం కంటే పార్టీ బంధం గొప్పదని కేసీఆర్ నిర్ణయించారని తెలిపారు. కేసీఆర్ నిర్ణయాన్ని తాను స్వాగతిస్తున్నానని స్పష్టం చేశారు. పార్టీ కార్యకర్తల నిర్ణయం మేరకే కల్వకుంట్ల కవిత సస్పెండ్ చేసినట్లు వెల్లడించారు. పార్టీకి వ్యతిరేకంగా ఎవరూ మాట్లాడిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. పార్టీ వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టినందు వల్లే ఈ నిర్ణయం తీసుకున్నట్లు- వివరించారు. కవిత వ్యాఖ్యలు వెనుక కాంగ్రెస్ పార్టీ ఉందని ఆయన కుండ బద్దలు కొట్టారు. కల్వకుంట్ల కుటుంబాన్ని చీల్చాలని కాంగ్రెస్ పార్టీ కుట్ర పన్నిందని ఆరోపించారు. ప్రాంతీయ పార్టీలను చీల్చి వారి కుటు-ంబాలలో చిచ్చు పెట్టడం కాంగ్రెస్ పార్టీకి వెన్నతో పెట్టిన విద్య అంటూ అభివర్ణించారు. కర్ణాటక, తమిళనాడులో సైతం కాంగ్రెస్ పార్టీ ఇదే చేసిందని గుర్తు చేశారు. దురదృష్టవశాత్తు కాంగ్రెస్ పార్టీ మాటలకు కవిత లొంగిపోయిందంటూ ఆవేదన వ్యక్తం చేశారు.

# కవితది వారి కుటుంబ సమస్య

మొదటిపేజీ తరువాయి



ప్రజలు మా వెంట ఉన్నారు. ఎవరికో వత్తాసు పలకాల్సిన అవసరం మా పార్టీకి, సీఎంకు లేదని మహేశ్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. అవినీతిపరులందరినీ దూరం పెడతాం. కేసీఆర్ కుటుంబం కూడా అవినీతిలో కూరుకుపోయింది. అవినీతి సంపదలో వాటాల విషయంలో తగాదా వచ్చినట్లుంది. వారి తగాదాలతో మాకు సంబంధం లేదని మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు.అలాగే కవితను కాంగ్రెస్‌లో చేర్చుకునేది లేదని, అవినీతిపరులకు ఇందులో స్థానం లేదన్నారు. ఇదిలావుంటే కల్వకుంట్ల కవితను బీఆర్ఎస్ పార్టీ సస్పెండ్ చేయడంపై కాంగ్రెస్ పార్టీ ఎంపీ అనిల్ కుమార్ యాదవ్ మంగళవారం హైదరాబాద్‌లో స్పందించారు. కల్వకుంట్ల కవితది కుటుంబ సమస్య, డబ్బులు సమస్య అని ఆయన అవర్ణించారు. కవిత సస్పెన్షన్ విషయం కాంగ్రెస్ పార్టీతో సంబంధం లేని అంశమని స్పష్టం చేశారు. పంపకాలలో తేడా వచ్చినందుకే కవిత మాట్లాడుతోందని విమర్శించారు. గత పదేళ్ల పాలనలో జరిగిన అవినీతిపై పూర్తి విషయాలు బయట పెట్టాలంటూ కవితను ఎంపీ అనిల్ కుమార్ యాదవ్ డిమాండ్ చేశారు. హరీష్ రావు, సంతోష్ రావు వెనక రేవంత్ రెడ్డి ఎందుకు ఉంటారని ఆయన సందేహం వ్యక్తం చేశారు. హరీష్, సంతోష్ బాగోతాన్ని బయటపెట్టిందే సీఎం రేవంత్ రెడ్డి అని ఈ సందర్భంగా ఎంపీ అనిల్ గుర్తు చేశారు. ఇక ఇదే అంశంపై భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. కవిత చెప్పిన విషయాలను సాక్ష్యంగా తీసుకోవాలని ఆయన అభిప్రాయ పడ్డారు. 10 ఏళ్ల అవినీతి విషయాలను రాతపూర్వకంగా సీబీఐకి ఇవ్వాలని ఈ సందర్భంగా కవితకు ఆయన సూచించారు. తన కుటుంబంలో ఎవరెంత అవినీతి చేశారో కూడా బయట వచ్చి చెప్పాలంటూ కవితను ఆయన డిమాండ్ చేశారు. అయితే కాంగ్రెస్ పార్టీలోకి కవితను తీసుకునేదే లేదని ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.

# రైతుల ప్రయోజనాలు కాపాడుతాం

మొదటిపేజీ తరువాయి

క్రూడ్ పామ్ ఆయిల్ దిగుమతులపై కస్టమ్ డ్యూటీ తగ్గించకుండా కొనసాగించాలని, ఆయిల్ పామ్ సాగు మరియు రైతులకు సరైన ధరలు లభించేలా చూడాలని కోరుతూ ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ చేసిన విజ్ఞప్తికి స్పందిస్తూ ఏలూరు ఎంపీకి కేంద్ర మంత్రి లేఖ రాశారు. ఈసందర్భంగా లేఖలో ఆంధ్రప్రదేశ్ లో కూటమి ప్రభుత్వంపై కేంద్ర మంత్రి ప్రశంసలు కురిపించారు. దేశంలోనే అత్యధికంగా ఆంధప్రదేశ్‌లో 2.58 లక్షల హెక్టార్లలో పామ్ ఆయిల్ సాగు జరుగుతోందనీ, ఇది దేశీయంగా వంట నూనెల ఉత్పత్తిని పెంచి, స్వావలంబన సాధించాలనే కేంద్ర ప్రభుత్వ లక్ష్యానికి దోహదం చేస్తుందని కేంద్ర మంత్రి అభినందించారు. ఆయిల్ పామ్ సాగుకు ప్రాధాన్యత ఇస్తోందని, ఈ ప్రోగ్రాం కింద విత్తనాలు, నాణ్యమైన మొక్కలు, ఇన్ఫాస్ట్రక్చర్, ప్రాసెసింగ్ యూనిట్లు మొదలైన వాటిని అందించి ప్రోత్సహిస్తోందన్నారు. ఈ మిషన్ కింద ఇప్పటివరకు ఆంధప్రదేశ్‌లో 73,794 హెక్టార్లు మాత్రమే కవరయ్యాయని, కానీ కేంద్ర ప్రభుత్వ లక్ష్యం 1.12 లక్షల హెక్టార్లని, కాబట్టి ఇంకా విస్తృతంగా ఈ కార్యక్రమాన్ని కొనసాగించాల్సిన అవసరం ఉందని కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ పేర్కొన్నారు

# వారం రోజుల్లో 27,470 మెట్రిక్ టన్నుల యూరియా

ఇంకా, వచ్చే వారం రోజుల్లో కరాయికల్, గంగవరం, దామ్ర పోర్టుల ద్వారా మరో 27,470 మెట్రిక్ టన్నుల యూరియా రాష్ట్రానికి చేరనుందని తెలిపారు. ఈ ఎరువులను రైతులకు ఎటు-వంటి ఇబ్బందులు కలగకుండా డిమాండ్ కు అనుగుణంగా పంపిణీ చేయాలని సంబంధిత అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్లు- మంత్రిగారు పేర్కొన్నారు. రైతులకు ఎరువుల కొరత ఉండకుండా, అవసరమైన చోట తక్షణమే అందేలా సమన్వయం చేయాలని అధికారులు కృషి చేయాలని ఆదేశించారు.

# ఘనంగా మాజీ సీఎం స్వర్గీయ వైయస్సార్ వర్ధంతి వేడుకలు

- పేద ప్రజలకోసం ఎన్నో సంక్షేమ పథకాలను తెచ్చిన వైయస్సార్
- వైయస్సార్ పేద ప్రజల హృదయాల్లో చిరకాలం నిలిచిపోయారు

**యాదాద్రి భువనగిరి జిల్లా (సెప్టెంబర్.02) జనసముద్రం న్యూస్ బీబీనగర్:-**



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా బీబీనగర్ మండల కేంద్రంలోని గూడూరు టోల్ గేట్ వద్ద బీబీనగర్ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మరియు యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి మరియు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పొట్టోల శ్యామ్ గౌడ్.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కోసం అహర్నిశలు కష్టపడి పాదయాత్ర చేసి ఇటు రాష్ట్రంలో మరియు కేంద్రంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తెచ్చారని అన్నారు.డాక్టర్ వైస్సార్ పేద ప్రజలకోసం ఎన్నో సంక్షేమ పథకాలని తెచ్చి,వారి హృదయాలలో చిరకాలం నిలిచి పోయారు అని అన్నారు.వైయస్సార్ ని ఆదర్శంగా తీసుకొని యువత అయన అడుగు జాడల్లో నడువాలని కోరారు.ఈ కార్యక్రమంలో బీబీనగర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సురకంటి సత్తి రెడ్డి,పిఏసిఎస్ వైస్ చైర్మన్ గద్దం బాలకృష్ణ గౌడ్,మాజీ ఎంపీటీసీలు గోలి నరేందర్ రెడ్డి,పంజాల వెంకటేష్ గౌడ్,నాయకులు పంజాల పెంటయ్య గౌడ్,పంజాల శ్రీనివాస్ గౌడ్,పాలకూర శ్రీనివాస్ గౌడ్,సామల వేణు,టంటం రఘు,నరేష్,యూత్ కాంగ్రెస్ నాయకులు గూడూరు నిఖిల్ రెడ్డి,బద్దం వాసుదేవ రెడ్డి,కొలను నిఖిల్ రెడ్డి,సోమ శివ కుమార్,ఉప్పాలంచి శ్రీకాంత్,ప్రదీప్,కాసుల సాయి,పొట్ట శరత్, వర్మ, మధు, నరేష్, వేణు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వెలిచాల ప్రజా కార్యాలయ గణేష్ నిమజ్జనం..

- ప్రత్యేక పూజలు నిర్వహించిన వెలిచాల రాజేందర్ రావు..జిల్లా కలెక్టర్ సిపి..



**జనసముద్రం న్యూస్ కరీంనగర్ సెప్టెంబర్03**

వెలిచాల ప్రజా కార్యాలయంలో ఏర్పాటు చేసిన గణేష్ విగ్రహాన్ని కొత్తపల్లి చెరువులో మంగళవారం ఘనంగా నిమజ్జనం చేశారు. ఈ సందర్భంగా గణేష్ విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, సీపీ గౌస్ అలాం ఇతర అధికారులు కాంగ్రెస్ నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గణేష్ విగ్రహాన్ని కార్యాలయ సిబ్బంది కొత్తపల్లి చెరువులో నిమజ్జనం చేశారు. అనంతరం వెలిచాల రాజేంద్రరావు మాట్లాడుతూ కొత్తపల్లి లోని వెలిచాల ప్రజా కార్యాలయంలో గణపతిని ప్రతిష్టించి ప్రతిరోజు ప్రత్యేక పూజలు నిర్వహించామని పేర్కొన్నారు. మంగళవారం రోజు వైభవంగా విగ్రహాన్ని నిమజ్జనం చేశామని తెలిపారు. ప్రతి ఏటా వినాయక చవితి ఉత్సవాలను వైభవంగా నిర్వహిస్తామని రాజేందర్ రావు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మాజీ కార్పొరేటర్లు నాది కౌన్సిలర్లు, వెలిచాల ప్రజా కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి పర్యటనకు పట్టిష్టమైన బందోబస్తు ఏర్పాట్లు ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్

**జనసముద్రం న్యూస్ సెప్టెంబర్:02 భద్రాద్రి కొత్తగూడెం జిల్లా**





అధికారులు అలాగే సిబ్బంది తమకు కేటాయించిన విధులను భాద్యతతో సక్రమంగా నిర్వర్తించాలి ముఖ్యమంత్రి పర్యటనలో భాగంగా బందోబస్తుకు విచ్చేసిన అధికారులు సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేసి పలు సూచనలు చేసిన ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన సందర్భంగా జిల్లా పోలీస్ శాఖ తరపున పటిష్ఠమైన బందోబస్తు ఏర్పాట్లను చేయడం జరిగిందని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ వెల్లడించారు చంద్రుగొండ మండలంలో జరగబోయే కార్యక్రమానికి బందోబస్తు విధులు నిర్వర్తించడానికి విచ్చేసిన అధికారులు సిబ్బందితో చంద్రుగొండలోని లక్ష్య గార్డెన్స్ నందు సమావేశం ఏర్పాటు చేసి వారికి పలు సూచనలను చేశారు సుమారుగా 1200 మంది పోలీసులతో ముఖ్యమంత్రి పర్యటనకు బందోబస్తును ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు అధికారులు సిబ్బంది తమకు కేటాయించిన ప్రదేశాలలో బాధ్యతగా విధులు నిర్వర్తించి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలని సూచించారు శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తుల కదలికలపై ముందస్తుగా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు సమావేశానికి హాజరయ్యే ప్రజలు,ప్రజాప్రతినిధులు పోలీసు వారికి సహకరించాలని ఈ సందర్భంగా కోరారు బుధవారం ఉదయం 10:00 నుండి సాయంత్రం 5 గంటల వరకు వి ఏమ్ బంజర నుండి కొత్తగూడెం వైపుకు వెళ్లే వాహనాలు కల్లూరు తల్లాడ ఏన్కూర్ జూలూరుపాడు మీదుగా కొత్తగూడెం వైపు వెళ్లాలని సూచించారు అదేవిధంగా కొత్తగూడెం నుండి వి ఏమ్ బంజర వైపు ప్రయాణించే ప్రయాణికులు ఏన్కూర్ తల్లాడ కల్లూరు మీదుగా వెళ్లాలని తెలిపారు సామాన్య ప్రజానీకానికి ట్రాఫిక్ సమస్యలు కలగకుండా పోలీసు వారు చేపట్టిన ట్రాఫిక్ డైవర్షన్ ను పాటించి వాహనదారులు పోలీసు వారికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు

# నూతన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సుకినే సంతాజికి ఘన సన్మానం.

- హర్షం వ్యక్తం చేస్తున్న మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు.

**జనసముద్రం న్యూస్ 03 సెప్టెంబర్ 2025 ఎల్కతుర్తి మండలం.**



ఎల్కతుర్తి మండల నూతన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా నియమితులైన ఎల్కతుర్తి మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు, చింతలపల్లి మాజీ ఎంపీటీసీ,సుకినే సంతాజి ని వారి నివాసంలో మండల కాంగ్రెస్ నాయకులు శాలువతో సన్మానించడం జరిగింది, ఆయన నియామకం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ, భవిష్యత్తులో ఆయన మరిన్ని పదవులు చేపట్టాలని ఆయన కష్టానికి తగిన గుర్తింపు ఇచ్చిన రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ కి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సొసైటీ బ్యాంక్ డైరెక్టర్ ముప్పు మహేందర్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు బొల్లె పోగు రమేష్ బాబు, హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి, వీరమల్ల రంజిత్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ సిద్దిపేట జిల్లా మాజీ జనరల్ సెక్రెటరీ,మండ సుమన్ గౌడ్,యూత్ కాంగ్రెస్, మండల అధ్యక్షుడు,అంబాల శ్రీకాంత్, మార్కెట్ డైరెక్టర్ బచ్చు బాబురావు, గోడిశాల రాజయ్య, పాక రమేష్, కదారి సుధీర్, యూత్ కాంగ్రెస్ మండల కార్యదర్శి దాట్ల శ్రీకాంత్, బత్తిని శ్రీనివాస్ గౌడ్, అంచనగిరి వెంకట్,గోడిశాల ప్రదీప్,వంగనితిన్ లు పాల్గొన్నారు.

# గురుకుల్ ను కాపాడేందుకు అందరం కలిసి పోరాడుదాము:వైయస్ఆర్

- తన సేవాభావం,త్యాగ నిరతి ద్వారా ప్రజల్లో నిత్య చిరంజీవిగా మిగిలిన బన్సీ లాల్ వ్యాస్
- బిజెపి మేడ్చల్ నియోజకవర్గ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి ఏనుగు సుదర్శన్ రెడ్డి

**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (సెప్టెంబర్.02) జనసముద్రం న్యూస్**





ఘట్కేసర్ లోని గురుకుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు బన్సిలాల్ వ్యాస్ 69 వ వర్ధంతి సందర్భంగా ఏర్పాటు చేసిన హెూమం కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మరియు మేడ్చల్ నియోజకవర్గ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి ఏనుగు సుదర్శన్ రెడ్డి.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ...సమాజ ఉన్నతి కొరకు తనను తాను త్యజించి వారే నిత్య చిరంజీవిగా నిలిచిపోతారన్నారు.అదే విధంగా వ్యాస్ గురుకుల్ ట్రస్ట్ ఏర్పాటు చేసి వందలాది ఎకరాలను దానం చేసిన గొప్ప వ్యక్తి.భారత స్వాతంత్రోద్యమ సమయంలో గొప్ప పోరాటాన్ని ప్రదర్శించి జైలుకు వెళ్ళిన యోధుడు వ్యాస్ జీ.స్వాతంత్ర్యానికి పూర్వమే 1942 లో 25 ఎకరాల స్థలాన్ని కొనుగోలు చేసి ఘట్కేసర్ లో నెలకొల్పిన గురుకుల్ విద్యా సంస్థల్లో విద్యనభ్యసించిన అనేక మంది నేడు సమాజంలో చట్ట సభ సభ్యులుగా,ఉన్నతాధికారులుగా మరియు వ్యాపారస్తులుగా తమదైన శైలిలో రాణిస్తున్నారని అన్నారు.నేటి హైదరాబాద్ గుండె కాయ వంటి శేరిలింగంపల్లి పరిసర ప్రాంతాల్లో వందలాది ఎకరాల భూములు వేలాది కోట్ల విలువను కలిగి ఉన్నాయని,కానీ ఆ విలువైన భూములు నేడు భూ భాకసురుల చేతిలో చిక్కుకొని పోయాయని తెలిపారు.బన్సిలాల్ వ్యాస్ సంకల్పం పేద ప్రజల విద్యా వ్యాప్తికి ఏర్పాటు చేసిన గురుకుల్ విద్యా సంస్థ భవిష్యత్ నేడు అంధకారంలోకి నెట్టి వేయబడ్డాయని,గురుకుల్ ట్రస్ట్ గత వైభవాన్ని పునరుద్ధరణ కొరకు సమాజంలో రాజకీయాలకు అతీతంగా అందరూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు.ప్రభుత్వం ఈ విద్యా సంస్థ మౌలిక సదుపాయాలు కల్పన కొరకు యుద్ధ ప్రతిపాదికన నిధులు మంజూరు చేయాలన్నారు.బన్సిలాల్ వ్యాస్ స్థాపించిన విద్యా సంస్థ ద్వారా విద్యనభ్యసించిన తాను తప్పక ఈ విద్యా సంస్థ మనుగడ కొరకు తప్పక తన వంతు కృషి చేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో రైతు సహకార సంఘం చైర్మన్ రాంరెడ్డి,కళాశాల ప్రిన్సిపాల్ నారాయణ రెడ్డి,పెద్దలు,విశ్రాంత ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ లింగాల కమల్ రాజు ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ మరియు యూరియా కొరత పై ఆందోళన

**జన సముద్రం న్యూస్ మధిర:**



తెలంగాణ ప్రదాత కేసీఆర్ గారిపై మరియు కాళేశ్వరం ప్రాజెక్ట్ పైన కాంగ్రెస్ పార్టీ చేస్తున్న కుట్రలకు నిరసనగా పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గారి పిలుపు మేరకు ఈరోజు లిమధిర నియోజకవర్గ కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ లింగాల కమల్ రాజు ఆధ్వర్యంలో నిరసన తెలుపుతూ భారీ బైక్ ర్యాలీ చేపట్టారు అలాగే గోదాముల్లో నిల్వ ఉన్న యూరియా సకాలంలో రైతులకు చేర్చలేకపోవటం యూరియా కొరత పై ఆందోళన చేపట్టారు.

# వై.ఎస్.ఆర్ వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పించిన కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్

**జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి సెప్టెంబర్ 3**



కూకట్పల్లి ఆల్విన్ కాలనీ 124 డివిజన్ పరిధిలో పేదల పెన్నిధి,అభివృద్ధి ప్రదాత,జన హృదయాల్లో చెరగని ముద్రవేసి దివికెగిసిన ప్రియతమ నేత స్వర్గీయ డాక్టర్ వై.ఎస్.రాజశేఖర రెడ్డి వర్ధంతి సందర్భంగా 124 ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ కార్యాలయంలో డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ వై.ఎస్.ఆర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ స్వర్గీయ రాజేశేఖర్ రెడ్డి గారు బడుగు బలహీన వర్గాల కోసం ఎనలేని కృషి చేశారని, ఫీజు రియంబర్స్మెంట్, జలయజ్ఞం, ఆరోగ్యశ్రీ, రచ్చబండ లాంటి ఎన్నో కార్యక్రమాలు తీసుకొచ్చి ప్రతి పేదవాడి గుండెలో ఆయన బ్రతికే ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్, శివరాజ్ గౌడ్, పాండుగౌడ్, పోశెట్టి గౌడ్, సిహెచ్.భాస్కర్, షౌకత్ అలీ మున్నా, గోపాల్, లింగం, సుధాకర్, దాతి రమేష్, సత్తయ్య, సాయి కిరణ్, డి.శ్యామ్, మజర్, బషీర్, సుధాకర్, వెంకట్, చంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఎరువుల కొరతలో బిజెపి బి ఆర్ ఎస్ కుట్ర.

- అభివృద్ధి పథంలో ముందుకు సాగుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం
- కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి గుడెల్లి నవీన్ కుమార్.

**జనసముద్రం న్యూస్ 03 సెప్టెంబర్ 2025 ఎల్కతుర్తి మండలం.**



ఎల్కతుర్తి మండల కేంద్రంలో కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి గుడెల్లి నవీన్ కుమార్ మీడియాతో మాట్లాడుతూ తెలంగాణలో మరికొద్ది రోజులలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు చేరువవుతూ అభివృద్ధి పథంలో ముందుకు సాగుతున్న తరుణంలో, ప్రతిపక్ష పార్టీలు దానిని అడ్డుకోవడానికి కుట్రలు పన్నుతున్నాయని కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి గూడెల్లి నవీన్ కుమార్ తీవ్రంగా విమర్శించారు.ఎల్కతుర్తి మండల కేంద్రంలో మీడియాతో మాట్లాడిన ఆయన మాట్లాడుతూ, రైతుల సమస్యలను పరిష్కరించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుండగా కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం, రాష్ట్రంలో బలహీనపడిన బీఆర్ఎస్ పార్టీ కలసికట్టుగా రైతులకు కావాల్సిన ఎరువులు కావలసిన సమయానికి అందకుండా ఉద్దేశపూర్వకంగా అడ్డంకులు సృష్టిస్తున్నాయని ఆరోపించారు.రైతుల కష్టాన్ని లెక్కచేయకుండా కేవలం రాజకీయ ప్రయోజనాల కోసం బీజేపీ బీఆర్ఎస్ చేతులు కలిపి కుట్ర చేస్తున్నారు. రైతు కుటుంబాల ఆవేదనను ఎన్నికల బరిలో ఆయుధంగా మార్చుకోవాలని తలపెట్టారు. ఇది ప్రజాస్వామ్య విరోధి చర్య అని గూడెల్లి నవీన్ కుమార్ మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో రైతులకు అండగా నిలిచి, సమయానికి విత్తనాలు, ఎరువులు నీటి వనరులు అందేలా కృషి చేస్తోందని గుర్తు చేశారు. రైతు కష్టాలు చూసి లాభపడాలనే ప్రయత్నం బీజేపీ,బీఆర్ఎస్ చేస్తున్న నేరం.ఈ కుట్రను రైతులు, ప్రజలు తప్పక గమనించి, స్థానిక సంస్థల ఎన్నికల్లో వీరికి తగిన బుద్ధి చెబుతారు అని తెలిపారు.రైతుల సమస్యలతో ఆటలాడే వారిని చరిత్ర ఎప్పుడూ క్షమించదు అని అన్నారు క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ శ్రేణులు రైతుల పక్షాన నిలబడి నిజం బయటపెడతారు అని ఎరువుల కొరతను కుట్రగా మార్చిన ఈ రెండు పార్టీల ముసుగును చించేసి ప్రజల ముందుకు తీసుకెళ్తాం అని పేర్కొన్నారు.

# అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన కాంగ్రెస్ నాయకులు రూరల్ ఎస్సై లక్ష్మీ భార్గవి ..

**జనసముద్రం న్యూస్ మధిర**



మండల పరిధిలోని చిలుకూరు గ్రామంలో నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఏర్పాటు చేసిన వినాయకుని విగ్రహం వద్ద శివ బాల గణేష్ యూత్ ఆధ్వర్యంలో ఈరోజు మహా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు ఈ మహా అన్నదాన కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్ రూరల్ ఎస్సై లక్ష్మీ భార్గవి మాజీ సర్పంచ్ నిడమానూరు సంధ్యా వంశీ చేతుల మీదుగా ప్రారంభించారు.

# తెలంగాణ చరిత్రలో బీసీ రిజర్వేషన్లు ఒక మహత్తర ఘట్టం ..

● సూరం శెట్టి కిషోర్

జనసముద్రంన్యూస్ మధిర

బీసీలకు న్యాయం చేస్తూ, 50% పరిమితిని ఎత్తివేసి 42% రిజర్వేషన్లు కల్పిస్తూ అసెంబ్లీలో ఏకగ్రీవంగా తీర్మానం చేసిన ప్రజా ప్రభుత్వం.. మధిర పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బీసీ రిజర్వేషన్లపై మండల పట్టణ బీసీ సెల్ అధ్యక్షుల ఆధ్వర్యంలో సీట్లు పంచిపెట్టి సంబరాలు చేసుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు.. బీసీలకు ఎన్నికలో 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తోందని మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్ అన్నారు. ఇందులో భాగంగానే అసెంబ్లీ సమావేశాల్లో బిల్లు పాస్ చేయడం చరిత్రాత్మకం అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క నాయకత్వంలో రాష్ట్రంలో కులగణన చేపట్టి 42 శాతం రిజర్వేషన్లు



కల్పించాలని నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. ఈ తీర్మానం బీసీలకు విద్య, ఉపాధి, రాజకీయ, సామాజిక–ఆర్థిక రంగాల్లో కొత్త అవకాశాలకు నాంది పలుకుతోంది అని ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారు, ఉప ముఖ్యమంత్రి శ్రీ భట్టి విక్రమార్క గారికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియ చేసారు కాంగ్రెస్ పార్టీ నాయకులు స్వీట్లు పంచిపెట్టి సంబరాలు చేసుకున్నారు... ఈ కార్యక్రమంలో మధిర పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మిరియాల వెంకటరమణ గుప్తా మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రంగా హనుమంతరావు , మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఐలూరి సత్యనారాయణ రెడ్డి నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు తూమాటి నవీన్ రెడ్డి, మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు దుంప వెంకటేశ్వర రెడ్డి, మండల బీసీసీ అధ్యక్షుడు చిలువేరు బుచ్చిరామయ్య , పట్టణ బీసీ సెల్ అధ్యక్షుడు బిట్రా ఉద్దండయ్య మార్కెట్ కమిటీ డైరెక్టర్లు అద్దంకి రవికుమార్, బాణావత్ వెంకటరమణ నాయక్ ఆత్మ కమిటీ డైరెక్టర్ అల్లాడి గోపాలరావు కాంగ్రెస్ పార్టీ నాయకులు పారుపల్లి విజయ్ కుమార్, మువ్వా వెంకయ్య బాబు , మధిర పట్టణ డివిజన్ కమిటీ అధ్యక్షులు గ్రామ శాఖ అధ్యక్షులు వివిధ హోదాలలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు..

# వాసవి వారోత్సవాల్లో భాగంగా వాసవి ఆలయంలో తాంబోలం సమర్పణ

జనసముద్రం న్యూస్ కరీంనగర్ సెప్టెంబర్ 03



వాసవి వారోత్సవాల భాగంగా కరీంనగర్ అశోక్‌నగర్ వాసవి మాత ఆలయంలో ప్రత్యేక కార్యక్రమం జరిగింది. ఐ ఎన్ పి సూచనల మేరకు కేసి గుప్త పేరిట ఒడి బియ్యం పోయడానికి తాంబోలం (బేసిన్ పాత్ర ను ఆలయ పూజారికి అందజేశారు. ఈ సందర్భంగా భక్తులు ఆలయాన్ని సందర్శించి వాసవి మాతకు ప్రత్యేక పూజలు చేశారు. వాసవి మాత దివ్య ఆశీస్సులు అందరిపై ఉండాలని ప్రార్థనలు చేశారు.

# డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులర్పించిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల అయిలయ్య

జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా:



డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి గారి వర్ధంతి సందర్భంగా హైదరాబాద్ బంజారాహిల్స్ లోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల అయిలయ్య అధికారస్వగృహంలో రాజశేఖర్ రెడ్డి గారి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వైఎస్ రాజశేఖర్ రెడ్డి గారి ఆశయాలు సాధించాలన్నారు. పేద ప్రజలకు మేలు చేయాలనే తపన మాటకు కట్టుబడే మనస్తత్వం ఆప్యాయత కలబోసిన దరహాసం వైఎస్సార్ సొంతమన్నారు.నేడు ఆ మహానేత దివంగత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి నివాళులర్పించడం జరిగిందన్నారు.

# డ్రైనేజీ పనులు ప్రారంభం.... సింగిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి

● కాంగ్రెస్ ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదు చేతల ప్రభుత్వం
● మాట ఇస్తే తప్పకుండా నెరవేరుస్తా
● కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత సింగిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి

మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (సెప్టెంబర్.02) జనసముద్రం న్యూస్ పోచారం:-

కాంగ్రెస్ ప్రభుత్వం అంటే మాటల ప్రభుత్వం



కాదు.చేతల ప్రభుత్వమని కాంగ్రెస్ సీనియర్ నేత సింగిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి అన్నారు.మంగళవారం రోజున సూర్య నగర్ కాలనీలో గత కొన్ని సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న డ్రైనేజీ పనులను పట్టుదలతో ప్రారంభించిన కాంగ్రెస్ సీనియర్ లీడర్ సింగిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి.పోచారం మున్సిపల్ పరిధి అన్నోజిగూడ సూర్య నగర్ కాలనీలో గత ప్రభుత్వం చెయ్యని పనులను కాంగ్రెస్ సీనియర్ నేత రేవంత్ రెడ్డి టీం సింగిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి పట్టుదలతో కాలనీ వారి సమస్యలు విని డ్రైనేజీ పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా సింగిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ గతంలో మాట ఇచ్చాను.ఇప్పుడు పనులు చేపిస్తున్నానని సూర్య నగర్ కాలనీకి ఎలాంటి సమస్య వచ్చిన ముందుండి సమస్యను పరిష్కరిస్తానని కాలనీ వాసులకు హామీ ఇచ్చారు.డ్రైనేజీ పనులు ప్రారంభించినందుకు సింగిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి కి కాలనీ సభ్యులందరూ కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సూర్య నగర్ కాలనీ అధ్యక్షులు శ్రీనివాస్,చందర్,వేణుగోపాల్,రాము,వెంకట్,య ాదగిరి,అశోక్,విశ్వ జాదవ్,పరమేష్,రాకేష్ తదితరులు కాలనీవాసులు పాల్గొన్నారు.

# జాతీయ బీసీ సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర మహిళా కన్వీనర్ గా నియమితులైన దాసరి రజినీ సన్మానించిన భారత్ సురక్ష సమితి నాయకులు

జగిత్యాల సెప్టెంబర్ 02 జన సముద్రం జిల్లా ప్రతినిధి



భారత్ సురక్ష సమితి ఆధ్వర్యంలో నూతనంగా జాతీయ బీసీ సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర మహిళా కన్వీనర్ గా దాసరి రజిని నియమించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు.వారిని శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన రజినీ మాట్లాడుతూ.. తమపై నమ్మకంతో ఎన్నుకున్నందుకు నమ్మకాన్ని వమ్ము చేయకుండా బిసి సంక్షేమ సంఘానికి కృషి చేస్తా అన్నారు.అందరికీ అందుబాటులో ఉండి బీసీ సంక్షేమ సంఘం మహిళల అభివృద్ధి కొరకై అహర్నిశలు కృషి చేస్తామని అన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ కౌన్సిలర్ %రాజూ% రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి అక్కినపల్లి కాశీనాథం,మాజీ కౌన్సిలర్ అరవ లక్ష్మి,చిట్ల గంగాధర్, సింగం గంగాధర్, నరెందుల శ్రీనివాస్,ఎడమల వెంకట్ రెడ్డి, వేముల దేవరజమ్, వేముల పొచమల్లు, కొత్తకొండ బలాన్నా, బండారి మల్లికార్జున్, వీరన్న , బొంధుకురి శ్రీనివాస్,బశెట్టి దుబ్బరజ%శీ% తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం వర్ధిల్లాలి తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి ఇందిరమ్మ ఇల్లు పేదోడి కల కాంగ్రెస్ పార్టీ బరోసా ప్రజలతో మేము

చిగురుమామిడి జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 2,

ఈరోజు కరీంనగర్ జిల్లా చిగురు మామిడి మండల్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బొమ్మనపెల్లి %ఐ% రేకొండ గ్రామాల్లో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పనుల జాతరలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కంది తిరుపతిరెడ్డి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మచమల్ల రమణయ్య %ఐ% గాధేపక సునీల్ ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇల్లు రేషన్ కార్డులు అంగన్వాడీలు స్కూల్ కిచెన్ షెడ్లు అదనపు భవనాలు, సీసీ రోడ్లు గ్రామ మంచినీటి సౌకర్యానికి అవసరమైన మోటార్ బోర్ , గ్రామ పేద ప్రజలకు ఆరోగ్య పరమైన సహాయాలు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు ఎల్ఓసిలు పలు అభివృద్ధి పనులు మరియు ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారుల ఇంటింటికి వెళ్లి సమీక్ష సమావేశాలు నిర్వహించడం జరిగింది..ఇట్టి కార్యక్రమంలో



హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ ఎండి కుత్బుద్దీన్, మండల ఉపాధ్యక్షులు ఠాకూర్ నరేందర్ సింగ్ ,అందే సురేష్ ,యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు బోయిని వేణుగోపాల్,ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు అందే మేకల పరిషరాములు ,మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు ఎండి షాబోద్దీన్, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు కాంతాల మహిపాల్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి పూల లచ్చిరెడ్డి,యువజన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు ఠాకూర్ రాణా ప్రతాప్ సింగ్ , బోయిణీ నరేష్, మహిళ గ్రామ శాఖ రొంటల లావణ్య , గ్రామ శాఖ అధ్యక్షులు ఇనుగాల శ్రీనివాస్ రెడ్డి,వంగ కనకయ్య, వంటకాల సంపత్ రెడ్డి, పీచు మల్లారెడ్డి, సందబోయిన సంపత్ యాదవ్,ఎలగందుల లక్ష్మణ్ , అనిల్, రాజయ్య ,తాజా మాజీ ప్రతినిధులు , శ్రీమూర్తి రమేష్, మండల సీనియర్ నాయకులు, , , కవ్వంపల్లి సంజీవ్, దివాకరరెడ్డి , దేవందర్ రెడ్డి ,పోలు శ్రీనివాస్, కతా తిరుపతి ,కొండల్ రెడ్డి ,పిట్టల వెంకటేశ్వర్లు, కానవెని శ్రీనివాస్, జైపాల్ రెడ్డి, సుధాకర్ రెడ్డి , ప్రభాకర్ ,ఠాగూర్ దిలీప్ సింగ్ ,సంపతి , కిషోర్ ,మండల యువజన నాయకులు వరుకొలు సంతోష్ ,జిల్లెల్ల రమేష్ , బోయిని ప్రశాంత్ ,కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

# ఆర్కే ఫౌండేషన్ అనాధ ఆశ్రమంలో అన్నదానం.

జన సముద్రం న్యూస్ మధిర



పేదల పాలిటి పెన్నిధి.. మరో చరిత్ర సృష్టించిన గొప్ప నటుడు.. అలుపెరుగని బాటసారి.. భారతదేశం గర్వించదగ్గ గొప్ప వ్యక్తి, ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం.. శ్రీ కొణిదెల పవన్ కళ్యాణ్ గారి పుట్టినరోజు సందర్భంగా ఆర్కే ఫౌండేషన్ అనాధ ఆశ్రమంలో మహోన్నతమైన అన్నదానం నిర్వహించారు వారి అభిమానులు..వాల్మీకి పవన్, దిల్ కుమార్ , సుమంత్ బన్ను , షేక్ బాజీ (సిరిపురం), టినేష్ నాని, ఈశ్వర్ ఇషూ.. ఈ సందర్భంగా పుట్టినరోజు వేడుకలు జరుపుకుంటున్న మహోన్నతమైన వ్యక్తి .. శ్రీ కొణిదెల పవన్ కళ్యాణ్ గారికి అభినందనలు తెలియజేస్తూ.. అన్నదానం నిర్వహించిన మధిర అభిమానులకు మరియు జనసేన పార్టీ కార్యకర్తలకు .. ఆర్కే ఫౌండేషన్ అనాధ ఆశ్రమ నిర్వాహకులు దోర్నాల రామకృష్ణ జ్యోతి కృతజ్ఞతలు తెలియజేశారు.

# సిబిఐ అంటే కాంగ్రెస్, బీజేపీ ఇంటెన్షన్

● పచ్చని పంటల మాగాణి పై మంటలు పెడుతున్న సర్కార్
● జయశంకర్ సార్ ఆశయానికి రేవంత్ సర్కార్ అడ్డుకట్ట





జగిత్యాల సెప్టెంబర్ 02 జన సముద్రం జిల్లా ప్రతినిధి

సిబిఐ అంటే కాంగ్రెస్,బీజేపీ లకు ఇంట్రెస్ట్ టాపిక్ గా కాళేశ్వరం అంశం మారిందని మాజీ జిల్లా పరిషత్ తొలి ఛైర్ పర్సన్ దావ వసంత సురేష్ అన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని స్థానిక ఐయంఎ హాల్ సమీపంలో గల ఆచార్య జయశంకర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.అనంతరం తహసీల్ చౌరస్తా వద్ద నల్ల రిబ్బన్ లతో కళ్ళకు గంతలు కట్టుకొని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... కల్లుండి చూడలేని కాబోది ల కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తుందన్నారు. గాడిదకు ఏం తెలుసు గంధపు చెక్కల వాసన అన్నట్లు ప్రపంచం లోనే అతి పెద్ద లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు గా పేరుగాంచిన ప్రాజెక్టు విలువ రాష్ట్రం లో ఉన్న కాంగ్రెస్, బీజేపీ లకు తెలియకపోవడం విచారకరం అన్నారు.మొన్నటి వరకు కమిషన్ ల పేరుతో కాలయాపన చేస్తూ,నివేదిక బహిర్గతం చెయ్యకుండా నచ్చినట్టుగా నివేదిక కుదించుకొని అసత్య ప్రచారాలకు తెరాలేపడం, అసెంబ్లీ లో చర్చిష్టమని చెప్పి ప్రతిపక్షంకీ సమయం ఇవ్వకుండా అడ్డుకోవడం సరికాదన్నారు. వాస్తవాలు ఎప్పటికి దాగవన్నారు.ప్రజల దృష్టిని మరల్చేందుకు,సిబిఐ పేరుతో మరో కొత్త డ్రామాకు శ్రీకారం చుట్టరన్నారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల రూరల్ అర్బన్ మండల అధ్యక్షులు ఆనంద్ రావు, తుమ్మ గంగాధర్,పట్టణ ఉప అధ్యక్షుడు వొళ్ళం మల్లేశం, ప్రధాన కార్యదర్శి ఆనంద్ రావు, మాజీ కౌన్సిలర్ లు దేవేందర్ నాయక్,అవారి శివ కేసరి బాబు, సమీండ్ల శ్రీనివాస్ మాజీ సర్పంచ్ లు బుర్ర ప్రవీణ్ గౌడ్, లక్ష్మణ్ రావు,గంగారం,ఎల్లా రాజన్న బిఆర్ఎస్ నాయకులు వెంకటేశ్వర్ రావు,దయాల మల్ రెడ్డి,కిషోర్,రిజ్వాన్, శ్రీనివాస్ గౌడ్,రవీందర్ రావు అనురాధ,నక్క గంగాధర్ హరీష్ ,ప్రతాప్,సాగర్ రావు, విజయ్, సన్నిత్, గంగారెడ్డి,వేణు మాధవ్, శ్రీనివాస్, మహేష్ గౌడ్, భగవాన్,ముత్యం బాలే చందు, మోహన్,శ్రీపాల్ మహేష్,పోచమల్లు రాజేష్, ఫహద్, అజయ్, ఆసిఫ్, తిరుపతి, గంగాధర్, మోహన్, కరుణాకర్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రాజకీయ కక్షలకు పాల్పడుతున్నాడు

● బిఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షుడు జంగిలి యాదగిరి

వెల్దండ,సెప్టెంబర్,03(జనసముద్రం న్యూస్)



కాంగ్రెస్ ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టుపై చేస్తున్న అనుచిత వ్యాఖ్యలకు బిఆర్ఎస్ యూత్ అధ్యక్షులు జంగిలి యాదగిరి ఖండించారు అలాగే యాదగిరి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టుపై పొంతన లేని మాటలు మాట్లాడుతూ అపహాస్యం చేస్తుందని అన్నారు కాళేశ్వరం ప్రాజెక్టుతో తెలంగాణ సస్యశ్యామలం అవుతుందని కెసిఆర్ టిఆర్ఎస్ ప్రభుత్వం ప్రాజెక్టు నిర్మించారు రెండు పిల్లరు కుంగిపోతే వాటిని రిపేర్ చేయించాల్సింది పోయి ఆ నీటిని ఎలా వాడుకోవాలని అవగాహన లేకుండా ఇన్ని రోజులు నీటితో ప్రాజెక్టులు నింపకుండా సముద్రంలో వృధాగా వదిలేశారు అసమర్థత ప్రభుత్వానికి ఎందుకు ఓటేశామని ప్రజలు రైతన్నలు లబోదిబోమంటున్నారు అని అన్నారు అలాగే మళ్లీ ఎన్నికల్లో ఎప్పుడు వస్తాయో కెసిఆర్ బిఆర్ఎస్ పార్టీ ఎప్పుడు అధికారంలోకి వస్తుందని ప్రజలు ఎదురుచూస్తున్నారు అని యాదగిరి అన్నారు ఈ కార్యక్రమంలో మండల నాయకులు జంగిలి ప్రసాద్,పోలే అశోక్,తగుళ్ల కొండల్ యాదవ్,సిర్పనగండ్ల శేఖర్,మట్ట రఘు గౌడ్, బార్కం గణేష్,బిట్టి సైదులు,పిల్లి శ్రీను, సదేమోని బాలకృష్ణ, మందిరం మల్లేష్,ఈదులపల్లి శ్రీనివాసులు,గోరటి దశరథము,%వీణ% అన్వర్,రాజు,రమేష్, జహీర్ లు పాల్గొన్నారు.

## ఘనంగా దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి వేడుకలు

- **నివాళులర్పించిన ఘట్కేసర్ మున్సిపల్ కాంగ్రెస్ నేతలు**

మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (సెప్టెంబర్.02) జనసముద్రం న్యూస్ ఘట్కేసర్: -





దివంగత మాజీ ముఖ్య మంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి సందర్భంగా ఘట్కేసర్ మున్సిపల్ మరియు అంకుశాపూర్ లో ఏర్పాటు చేసిన వర్ధంతి వేడుకలో పాల్గొని నివాళు లర్పించిన ఘట్కేసర్ మున్సిపల్ మాజీ ఛైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్,బి బ్లాక్ అధ్యక్షులు వేముల మహేష్ గౌడ్,మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముత్యాలు యాదవ్.ఈ సందర్భంగా మాజీ ఛైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ మాట్లాడుతూ డాక్టర్ రాజశేఖర్ రెడ్డి నిరుపేదలకు సేవ చేసిన వైద్యుడిగానే కాదు.కుల,మత,ప్రాంతాలకు అతీతంగా జనం చేత నీరాజనం అందుకున్న నాయకుడిగా ఉమ్మడి రాష్ట్రంలో అన్ని ప్రాంతాల ప్రజల మదిలో చెరగని ముద్ర వేసుకున్న పవర్ఫుల్ మాస్ లీడర్ వైయస్సార్ అని,రాజన్న పేరులోనే కాదు.మ్యానరిజంలోనూ రాజసం ఉట్టిపడు ఉందని,ఆయన చిరు నవ్వులో ఆప్యాయత,ఆత్మీయత ఊగిసలాడుతుందన్నారు. తెలుగోడి తెగువకు నిలువుటద్దంలా తెల్లటి పంచెకట్టు, నిండైన ఆహార్యం,అన్నివేళలా ఆకట్టుకునే చిరుదరహాసం. మడమతిప్పని గుణం. ఎవరికైనా ఎదురెళ్లే మొండి ధైర్యం.సాయం కోరి వచ్చిన వారికి అండగా నిలిచే తత్వం.అభాగ్యులను అక్కున చేర్చుకుని అభిమానించే స్వరం.ఇవి రాజన్న పేరు గుర్తుకొస్తే,కళ్లముందు కదలాడే రూపం వెనుకున్న జ్ఞాపకాలు.పాద యాత్ర పేరుతో జనంలోకి వెళ్లి,అదే జనంలోంచి వచ్చిన మాస్ లీడర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి నేడు అని ఆయన జ్ఞాపకాలను గుర్తు చేశారు.వైఎస్ఆర్ వర్ధంతి సందర్భంగా ఆ జననేతకు ఘన నివాళు లర్పించిన కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ చిలుగురి మచ్చేందర్ రెడ్డి,సీనియర్ నాయకులు మాధవ రెడ్డి,కొంతం అంజిరెడ్డి, ప్రధాన కార్యదర్శి రాధాకృష్ణ ముదిరాజ్,మాజీ కౌన్సిలర్ కడుపొల్ల మల్లేష్,డీసీసీ కార్యదర్శి ఆంజనేయులు యాదవ్, మాజీ సర్పంచ్ వెంకటేష్ ముదిరాజ్,మాజీ బ్యాంక్ డైరెక్టర్ బొక్క ప్రభాకర్ రెడ్డి,మాజీ వార్డు సభ్యులు బర్ల దేవేందర్ ముదిరాజ్,డొంకని శంకర్ గౌడ్, కృష్ణ గౌడ్, మీసాలా సుధాకర్, వెంకటనారాయణ, రహీం, మాజీ ఆలయం ధర్మకర్త మెరుగు నరేష్,ఎస్సీ సెల్ అధ్యక్షులు శ్రీనివాస్,ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి మేకల సునీల్, నాయకులు సుధాకర్ రెడ్డి, ఖయ్యూం, రమేష్, వేమన రెడ్డి, జంగయ్య, కడుపొల్ల రాజు, సత్తి రెడ్డి, సదీప్, నర్సింగ్ రావు,శ్యాం రావు, సాయి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## మానేరు రివర్ ఫ్రంట్ భూసేకరణ వేగవంతం చేయాలి

- **జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

జనసముద్రం న్యూస్ కరీంనగర్, సెప్టెంబర్ 03



మానేరు రివర్ ఫ్రంట్ నిర్మాణంలో భాగంగా నదికి ఇరువైపులా ఉన్న ప్రైవేటు వ్యక్తుల నుండి భూ సేకరణ ప్రక్రియ వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. ప్రైవేట్ భూముల సర్వే నెంబర్లు, భూ సేకరణ విస్తీర్ణం తదితర అంశాలపై ఇరిగేషన్ రెవిన్యూ, అధికారులతో చర్చించారు. సేకరణ ప్రక్రియ ఏ దశలో ఉందో అడిగి తెలుసుకున్నారు. స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ,రెవిన్యూ డివిజనల్ అధికారి, ఇరిగేషన్ అధికారులు సమన్వయంతో ఈ సేకరణ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రపుల్ దేశాయ్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కిరణ్ ప్రకాష్,ఆర్డీవో మహేశ్వర్, ఇరిగేషన్ డీ.ఈలు వేణుగోపాల్, సంతోష్ పాల్గొన్నారు.

## పెండింగ్ వేతనాలు విడుదల చేయాలి

- **కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు గుంపల్లి అశోక్**

జన సముద్రం న్యూస్ 2 సెప్టెంబర్ బిజినపల్లి మండలం




గ్రామపంచాయతీ కార్మికులకు గత రెండు నెలలుగా పెండింగ్లో ఉన్న వేతనాలను వెంటనే విడుదల చేయాలని కెవిపిఏ జిల్లా ఉపాధ్యక్షులు గుంపల్లి అశోక్ డిమాండ్ చేశారు మంగళవారం సిఐటియు ఆధ్వర్యంలో ఎంపీడీవో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులకు గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలు వేస్తామని చెబుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రెండు నెలల వేతనాలు పెండింగ్లో పెట్టడం దుర్మార్గమని అన్నారు అర్హులైన కారోబార్లను సహాయ కార్యదర్శులుగా నియమించాలని మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని ఈఎస్ఐ పీఎఫ్ సౌకర్యం కల్పించాలని హెల్త్ ఇన్సూరెన్స్ చేయించాలని ప్రమాదంలో మరణించిన వారికి 20 లక్షల ఎక్స్గ్రేషియా చెల్లించాలని తెలంగాణ ప్రభుత్వం ద్వారా గుర్తింపు కార్డులు అందజేయాలని మరణిస్తే దహన సంస్కారాల కు 20వేల రూపాయలు అందించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిఐటియూ నాయకులు రాములు చంద్రశేఖర్ గ్రామపంచాయతీ కార్మికులు జస్వంత్ రామకృష్ణ రమేష్ లక్ష్మమ్మ ఎల్లమ్మ కురుమయ్య తదితరులు పాల్గొన్నారు

## అమీర్ కరాటే అకాడమీ విద్యార్థులకు బంగారు పథకాలు

- **సౌత్ ఇండియా ఛాంపియన్షిప్ లో కనబరిచిన ప్రతిభ**
- **1 గోల్డ్ 2 సిల్వర్ 5 కాంస్య పథకాలు**

మహబూబాబాద్, జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ (సెప్టెంబర్ 2)






మహబూబాబాద్ జిల్లాకు చెందిన కరాటే ఇండియా ఆర్గనైజేషన్ డిస్టిక్ సెక్రటరీ అమీర్ పాషా విద్యార్థులు బెంగళూరులో జరిగిన సౌత్ ఇండియా జోనల్ కరాటే ఛాంపియన్ షిప్ ఆగస్ట్ (30, 31) 2025 లో జరిగిన కరాటే ఛాంపియన్షిప్ పోటీలలో మొదటి స్థానం గెలుపొందిన మోహమ్మద్ సానియా వయసు 8 స. (కూమిటే -25 కేజీలు) విభాగంలో ప్రతిభ కనబరిచి బంగారు పతకం(2 వ) మిడిదొడ్డి సంతోష్ కుమార్ 12 స.(కూమిటే బి40 కేజీలు) వెండి పతకం (3వ) కొనేటి థమన్ 11స. (కూమిటే -40 కేజీలు) వెండి పథకం (4వ) బండి హర్షిత్ రాజ్ 13 స. కటా విభాగంలో కాంస్య పతకం (5వ) బనోత్ వర్షిత్ 8 స. కటా విభాగంలో కాంస్య పతకం (6వ) అబ్బర బోయిన రోహిత్ 6స . కటా విభాగంలో కాంస్య పతకం (7) గోలుసుల దేవ్వంశ్ సాయి10 స .(కూమిటే -25 కేజీలు) కాంస్య పథకం (8వ) సమ్మెట ఆరుష్ 8స . (కూమిటే ౦35 కేజీలు) కాంస్య పతకం గెలుపొందడం జరిగింది. ఈ సందర్భంగా మహబూబాబాద్ జిల్లా క్రీడా అధికారి (డిస్టిక్ యూత్ స్పోర్ట్స్ ఆఫీసర్) ఓలేటి జ్యోతి విజేతలకు హృదయ పూర్వక శు భాకాంక్షలు తెలుపుతూ, భవిష్యత్తులో మరిన్ని జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. అనంతరం కరాటే ఇండియా ఆర్గనైజేషన్ డిస్టిక్ సెక్రటరీ అమీర్ పాషా మాట్లాడుతూ నా విద్యార్థులు క్రీడలు ఆడి 8 మంది 8 పథకాలు సాధించి మహబూబాబాద్ జిల్లాకు పేరు ప్రఖ్యాతలు తీసుకు రావడంలో వారి కృషి అభినందనీయం అని తెలుపుతూ, భవిష్యత్తులో నా విద్యార్థులను నేషనల్ స్థాయి క్రీడలలో ఎక్కువ మంది విజయాలు సాధించే దిశగా వారికి దృఢమైన శిక్షణ అందించి వారి ఎదుగుదలకు కృషి చేస్తానని అన్నారు. అనంతరం పథకాలు సాధించిన విద్యార్థుల తల్లిదండ్రులు వారి విజయాల పట్ల కోచ్ వారికి అందిస్తున్న ప్రత్యేకమైన శిక్షణ పట్ల హర్షం వ్యక్తం చేశారు.

## గణపయ్యకు నాగం శశిధర్ రెడ్డి ప్రత్యేక పూజలు

- **బిజినేపల్లిలో మహిళలకు చీరలను పం పిణీ చేస్తున్న బీఆర్ఎస్ జిల్లా నాయకుడు డాక్టర్ నాగం శశిధర్ రెడ్డి**

జన సముద్రం న్యూస్ 2 సెప్టెంబర్ బిజినపల్లి



బిజినేపల్లి : మండల కేంద్రంలోని ఆనందగిరి కాలనీలోని గణపతి విగ్రహా నికి మంగళవారం బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు. డాక్టర్ నాగం శశిధర్ రెడ్డి ప్రత్యేక పూజలు చేసి మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వినాయక చవితి ఉత్సవాలను యువకులు ప్రశాంత వాతావరణంతో భక్తిభావంతో చేపట్టాలని సూచించారు. ఆదిదేవుడిగా మొదటి పూజలు అందుకునే విఘ్నేశ్వరుడిని పూజిస్తే అన్ని విఘ్నాలు తొలగి మంచి జరుగుతుందని అన్నారు. అన్నదానంతో పాటు మహిళలకు ఉచితంగా చీరలను అందజేసిన దాత గంగనమోని క్నుమయ్యను అభినందించారు.

## రాష్ట్ర ప్రభుత్వం జాబ్ క్యాలెండర్ ను అమలు చేసి నోటిఫికెషన్స్ వేయాలి

- **డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నాగపూర్ మధు**
- **మండల కేంద్రంలో డివైఎఫ్ఐ సభ్యత్వం నమోదు**

జన సముద్రం న్యూస్ 2 సెప్టెంబర్ బిజినపల్లి మండలం



రాష్ట్ర ప్రభుత్వం జాబ్ క్యాలెండర్ ను అమలు చేసి ఉద్యోగాలకై నోటిఫికెషన్స్ వేయాలని, అన్ని ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నాగపూర్ మధు డిమాండ్ చేశారు. మంగళవారం రోజున డివైఎఫ్ఐ సభ్యత్వం నమోదు కార్యక్రమం మండల కేంద్రంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు మొదటి ఏడాదిలోనే రెండు లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తామని హామీ ఇచ్చింది. కానీ ఇప్పటివరకు కేవలం గత ప్రభుత్వ నోటిఫికేషన్లతో కలిపి 55 వేల ఉద్యోగాలను మాత్రమే భర్తీ చేసింది. ఇంకా 1,45,000 ఉద్యోగాలను భర్తీ చేయాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం పైన ఉందన్నారు. అదేవిధంగా జాబ్ క్యాలెండర్ను నామమాత్రంగా ప్రకటించి అమలు చేయడం లేదన్నారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించకుండా కాలయాపన చేస్తూ నిరుద్యోగులను మోసం చేస్తుందన్నారు. స్పష్టమైన జాబ్ క్యాలెండర్ ని ప్రకటించి అమలు చేయాలని, తక్షణమే ఉద్యోగాల భర్తీకై నోటిఫికేషన్స్ వేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల హామీల్లో భాగంగా ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించేంతవరకు నిరుద్యోగ యువతకు ప్రతి ఒక్కరికి ?4000/ నిరుద్యోగ భృతిని ఇస్తామని చెప్పి నేటికీ బడ్జెట్లో నిధులు కేటాయించకుండా అసలు నిరుద్యోగ భృతి అనే పేరు ప్రస్తావించకుండా నిరుద్యోగులను నిర్లక్ష్యం చేస్తుందన్నారు. అనేక ఆశలతో కాంగ్రెస్ పార్టీ ని అధికారంలోకి తీసుకొచ్చిన నిరుద్యోగులను నేడు రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ యువతను పూర్తిగా నిర్లక్ష్యం చేస్తూ ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని మోసం చేస్తుందని అన్నారు వెంటనే జాబ్ క్యాలెండర్ అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి చంద్రశేఖర్ నాయకులు మల్లేష్ రమేష్ మల్లేష్ ముస్తఫా తదితరులు పాల్గొన్నారు

## తెలుగుదేశం కార్యకర్తకు ఆర్థిక సాయం అందజేసిన కట్ర స్వామి దొర

జనసముద్రంన్యూస్. అశ్వరావుపేట నియోజకవర్గం



పెరాయగూడెం గ్రామంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వం పొంది వున్నా నార్లపాటి నాగేశ్వరరావు ( గ్యాంగ్ ) స్వర్గస్తులైనారు.వారి దహన సంస్కారాల నిమిత్తం అశ్వారావుపేట నియోజకవర్గం ఇంచార్జ్ కట్రం స్వామి దొర చేతుల మీదుగా 10 వేల రూపాయలు సహాయం చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి అశ్వరావుపేట మండల పార్టీ అధ్యక్షులు నార్లపాటి శ్రీనివాసరావు , బొడ్డపాటి ఉదయభాస్కర్, జుజ్జువరపు వెంకటేశ్వరరావు , అశోక్ కుమార్, మహేంద్ర, నార్లపాటి రాంబాబు, నార్లపాటి ఉదయ్ కుమార్, నార్లపాటి రవి, నార్లపాటి సూర్య భాయ్ తదితరులు పాల్గొన్నారు

## అంగరంగ వైభవంగా స్వాగతిద్దాం..!

- **బీజేపీ జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి.**

జనసముద్రం న్యూస్ కరీంనగర్ సెప్టెంబర్ 03



కరీంనగర్ జిల్లా పర్యటనకు తొలిసారిగా విచ్చేస్తున్న తెలంగాణా బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.రాంచందర్ ను కార్యకర్తలంతా కలిసి అంరంగ వైభవంగా స్వాగతిద్దామని కరీంనగర్ జిల్లా బీజేపీ అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి పిలుపునిచ్చారు.రాష్ట్ర అధ్యక్షుని స్వాగత ఏర్పాట్ల సందర్భంగా మండల అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరా చారి ఆధ్వర్యంలో మండల ముఖ్య నాయకులతో మంగళవారం కొత్తపల్లిలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షులుగా ఎన్నికైన అనంతరం తొలిసారిగా వస్తున్న సందర్భంగా కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని ప్రతీ గ్రామానికి సంబందించిన బూత్ అధ్యక్షులు, కార్యదర్శి, సోషల్ మీడియా ఇంచార్జి లతో ప్రత్యేక సమావేశం నిర్వహిస్తున్న క్రమంలో తప్పకుండా హాజరుకావాలని పేర్కొన్నారు. బి.ఆర్.ఎస్ పాలనలో పదేళ్లు, కాంగ్రెస్ పాలనలో దాదాపు రెండేళ్ళుగా అవస్థలు పడుతున్న ప్రజానీకానికి బీజేపీ భరోసా ఉంటుందనే విధంగా కార్యకర్తలు గ్రామాల్లో కృషి చేయాలని తెలిపారు. త్వరలో నిర్వహించబోయే స్థానిక ఎన్నికల్లో గ్రామాల్లో బీజేపీ జెండా ను ఎగురవేసే విధంగా కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని సూచించారు. రాష్ట్ర అధ్యక్షుల పర్యటనలో ప్రజలను భాగస్వామ్యం చేయాలని కోరారు.కేంద్ర మంత్రి బండి సంజయ్ నేతృత్వంలో రేణికుంట టోల్ గెట్ దగ్గర అల్గునూర్ కూడలి వద్ద ఘనంగా స్వాగతించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయని ఆయన తెలిపారు. వాహనాలకు అంటించే స్టిక్కర్ లను విడుదల చేసారు. టోల్ గేట్ దగ్గర ఏర్పాట్ల వసతులను పరిశీలించారు.

## గణేష్ విగ్రహాల నిమర్జనం ఏర్పాట్లు పరిశీలించిన జిల్లా కలెక్టర్

యాదాద్రి భువనగిరి జిల్లా (సెప్టెంబర్.02) జనసముద్రం న్యూస్



భువనగిరి పట్టణ శివారులోని పెద్ద చెరువు వద్ద గణేశ్ విగ్రహాల నిమజ్జనం ఏర్పాట్లు పరిశీలించిన జిల్లా కలెక్టర్ హనుమంతరావు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పెద్ద చెరువు వద్ద విగ్రహాల నిమజ్జనానికి ఎలాంటి ఆటంకం కలగకుండా ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు.నిమజ్జనానికి విగ్రహాలను తీసుకొచ్చే సమయంలో కూడా ప్రజలు ఎలాంటి పొరపాట్లు చేయకుండా జాగ్రత్తగా తీసుకురావాలని సూచించారు.నిమజ్జనం అనంతరం బతుకమ్మ పండుగని దృష్టిలో పెట్టుకుని,చెరువు వద్ద ఏర్పాట్లు చేయడం జరుగుతుందని,గతంలో ఎలాంటి ఏర్పాట్లు లేక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారని తెలిసి,ఈ సారి ప్రశాంత వాతావరణంలో జరిగేలా చూస్తున్నామని తెలిపారు.

# దద్దరిల్లిన మానుకోట కలెక్టరేట్

- ఎస్.ఎఫ్.ఐ నినాదాలతో మార్మోగిన మానుకోట పట్టణం
- పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ మరియు ఫీజు నెంబర్స్మెంట్ విడుదల చేయాలని ఎస్.ఎఫ్.ఐ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ను ముట్టడి
- వందలాది మంది విద్యార్థులతో మహబూబాబాద్ కలెక్టరేట్ వరకు భారీ ర్యాలీ
- పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ విడుదల చేయకపోతే ప్రభుత్వానికి బుద్ధి చెప్తాం :ఎస్.ఎఫ్.ఐ

**మహాబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన**



**సముద్రం న్యూస్ సెప్టెంబర్ 2**

మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా ఉన్న విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి ఎస్ఎఫ్ఐ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు గంధసిరి జ్యోతి బసు, పట్ల మధు స్కాలర్షిప్ల విడుదల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఊరుకునేది లేదు :ఎస్.ఎఫ్.ఐ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్లో ఉన్న 8500 కోట్ల స్కాలర్షిప్ మరియు ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు గంధసిరి జ్యోతి బస్సు పట్ల మధు డిమాండ్ చేశారు ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ మహబూబాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కొరివి గేట్ నుండి కలెక్టరేట్ వరకు భారీ ర్యాలీ నిర్వహించి, కలెక్టరేట్ ని ముట్టడించారు.. అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 20 నెలలు కావస్తున్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్ మెంట్ మీద ఊసలేదని మండిపడ్డారు.. తెలంగాణ రాష్ట్రంలో పేద విద్యార్థులకు స్కాలర్షిప్ దిక్కు అని వాపోయారు.. విద్యార్థులకు స్కాలర్షిప్ మరియు ఫీజు రియంబర్స్ మెంట్ విడుదల కాకపోవడం వల్ల, పేద విద్యార్థులకు చదువు అందని ద్రాక్షగా మారిందని విమర్శించారు మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా ఉన్న విద్యారంగ సమస్యలు పరిష్కరించడంలో జిల్లా యంత్రాంగం మరియు ఎమ్మెల్యేలు విఫలమయ్యారని అన్నారు.. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలకు నూతన భవనం నిర్మించాలని ఎస్ఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు లేనియెడల రాబోయే రోజుల్లో వేలాది మంది విద్యార్థులతో సెక్రెటేరియట్ ముట్టడిస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు సింహాద్రి, జిల్లా నాయకులు ఎండి అమీర్ ,ఉదయ్, వీరేందర్, శృతి, అజీజ్ ,వంశీ, సమీర్, యాకన్న మహేష్ తదితరులు పాల్గొన్నారు

# గణనాధునికి ఘనంగా ప్రత్యేక పూజలు

**జనసముద్రం న్యూస్, చిన్న శంకరంపేట మండలం, సెప్టెంబర్ 2, మెదక్ జిల్లా**



చిన్న శంకరంపేట మండలం గజగట్లపల్లి గ్రామంలో గడ్డా యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయకుడి మండపం వద్ద అర్చకులు దౌల్తాబాద్ రామ్ శర్మ పంతులు చేతుల మీదుగా ఐరేని సత్యగౌడ్ కుటుంబం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆ గణనాదుడి కృపతో రాష్ట్రంలోని ప్రజలందరూ ఎల్లపుడు సుఖ సంతషాలతో ఉండాలని ఆ భగవంతుడిని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో శంకర్, నర్సింలు, యూత్ సభ్యులు, పాల్గోన్నారు.

# పల్లె దవాఖాన ని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

**యాదాద్రి భువనగిరి జిల్లా**

**(సెప్టెంబర్.02) జనసముద్రం న్యూస్**



బొమ్మల రామారం మండలం మైలారం గ్రామంలో పల్లె దవాఖాన ని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ హనుమంతరావు.ఆసుపత్రి కి రోజు సిబ్బంది సమయానికి రావాలని చెప్పారు.రోజు ఓపి ఎంత మంది వస్తుంటారు అని అడిగారు.గ్రామంలో జ్వరాలు ఎక్కువగా ఉన్నాయా,మరి ఎక్కువగా ఇబ్బంది పడితే భువనగిరి జిల్లా ఆసుపత్రికి పంపించాలి అన్నారు.ఈ ఆసుపత్రి పరిధిలో ఈ నెల ఈ డి డి లు ఎన్ని ఉన్నాయో తెలుసుకున్నారు.అన్ని కూడా ప్రభుత్వ ఆసుపత్రుల్లో డెలివరీ అయ్యేల చూడాలి అన్నారు.

# ఖానాపూర్ మండల కేంద్రంలోని పలు గ్రామాలని సందర్శించిన ఎమ్మెల్యే

**ఖానాపూర్ నియోజకవర్గం జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 03**



ఖానాపూర్:-భారీ వర్షాల కారణంగా నీట మునిగిన పంటలను మరియు వరద ప్రభావిత ప్రాంతాలను పరిశీలించిన ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్....! ఖానాపూర్ మండల కేంద్రంలోని బావాపూర్,గోసంపల్లి,గోడల పంపు,దిల్వార్పూర్ గ్రామాల్లో వరద ప్రభావిత ప్రాంతాలను మరియు భారీ వర్షాల కారణంగా నీట మునిగిన పంటలను పరిశీలించడం జరిగింది,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారీ వర్షాల కారణంగా పంటను నష్టపోయిన రైతులకు ప్రభుత్వం నుండి ఆర్థిక సహాయం అందజేస్తామని రైతులు ఎవరు కూడా ఆందోళన చెందవద్దని అధికారులతో కలిసి పంట నష్టపోయిన రైతుల వివరాలను సేకరించామని అలాగే వరద ప్రభావిత ప్రాంతాలను గ్రామస్తులతో కలసి అధికారులతో పాటు పరిశీలిస్తూ పంట పొలాల్లోకి వరద నీరు రాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. అధికారులు ప్రజల మధ్యలో అందుబాటులో ఉండాలని ఆదేశాలను జారీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు నాయకులు గ్రామస్తులు,అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పవన్ కళ్యాణ్ సేవా సమితి ఆధ్వర్యంలో రక్త దాన శిబిరాన్ని ఏర్పాటు డేగల రాము

**జనసముద్రం న్యూస్. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా.**



అశ్వరావుపేట పవన్ కళ్యాణ్ జన్మదినం సందర్భంగా పవన్ కళ్యాణ్ సేవా సమితి ఆధ్వర్యంలో పాత ఎంపీడీవో ఆఫీస్ వద్ద కేక్ కట్ చేసి మితాయిలు పంచిపెట్టారు. అనంతరం రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సుమారు 55 మంది వరకు రక్తదానంలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. రక్తదానం చేసిన ప్రతి ఒక్కరికి పండ్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో , పవన్ కళ్యాణ్ సేవా సమితి అధ్యక్షులు ,తెలంగాణ జనసేన పార్టీ అసెంబ్లీ నియోజకవర్గం ఇంచార్జ్ డేగల రామచంద్ర రావు, మండల అధ్యక్షుడు ఇస్లావత్ వినోద్, పట్టిన అధ్యక్షు దామెర అయ్యప్ప, ప్రధాన కార్యదర్శి మల్లం రామకృష్ణ,డాక్టర్ విజయకుమార్, ల్యాబ్ టెక్నీషియన్ భద్రాచలం శ్రీనివాస్ ప్రేమ్, శ్రీను, ఆనంద్, స్వామి,సాయి ,కుమార్ స్వామి మరియు పవన్ కళ్యాణ్ సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు

# రాష్ట్రంలో ఉన్న వర్కింగ్ జర్నలిస్టులందరికీ ఇంటి స్థలాలు ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలనిఈనెల 10వ తేదీ నుండి రాష్ట్ర వ్యాప్తంగా సమ్మె

**జనసముద్రం న్యూస్ ఆగస్టు 3**



హుజూర్నగర్ నియోజకవర్గం సూర్యాపేట జిల్లా రిపోర్టర్ అలవాల రవికుమార్ వర్కింగ్ జర్నలిస్టులందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి ఈనెల 10వ తేదీన సూర్యాపేట జిల్లాలో నిరవధిక సమ్మె ప్రారంభం రాష్ట్రవ్యాప్తంగా కొనసాగిస్తాం యూనియన్లకు అతీతంగా జర్నలిస్టులు పాల్గొనాలి టీఎస్ జేఏ వ్యవస్థాపక అధ్యక్షుడు- - కందుకూరి యాదగిరి రాష్ట్రంలో ఉన్న వర్కింగ్ జర్నలిస్టులు అందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని కోరుతూ ఈనెల 10వ తేదీ నుండి రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గ కేంద్రాలలో నిర్వహించబోయే జర్నలిస్టుల నిరవధిక సమ్మెను యూనియన్లకు అతీతంగా ప్రతి జర్నలిస్టు పాల్గొని జయప్రదం చేయాల్సిందిగా తెలంగాణ స్టేట్ జర్నలిస్టు అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కందు కూరి యాదగిరి మంగళవారం ఒక ప్రత్యేక ప్రకటన ద్వారా పిలుపునిచ్చారు.గత ప్రభుత్వాల హయాంలో ఏ విధంగానైనా ఇంటి స్థలాలు లేదా ఆయా ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన పథకాల ద్వారా ఇండ్లు పొందిన జర్నలిస్టులను మినహాయించి ఎన్నో సంవత్సరాలుగా జర్నలిజం లో కొనసాగుతూ ఇంటి స్థలం లేదా ఇల్లు పొందుకొనని వారు తమ అసోసియేషన్ తరపున చేపట్టబోయే నిరవధిక సమ్మెలో పాల్గొనవచ్చునని యాదగిరి పిలుపునిచ్చారు.అదేవిధంగా జర్నలిస్టులందరికీ తమలాగే న్యాయం జరగాలని కోరుకుంటూ గతంలో స్థలం ఇల్లు పొందుకున్న జర్నలిస్టులు సైతం ఈ సమ్మెలో పాల్గొనాలని ప్రత్యేకంగా ఆహ్వానించారు.జర్నలిస్టుల సంక్షేమం కోసమే తమ అసోసియేషన్ ఏర్పాటు చేయబడిందని,స్వలాభం కోసం స్వార్థం కోసం జర్నలిస్టులను ఉపయోగించుకోవడానికి కాదు అని యాదగిరి స్పష్టం చేశారు.వారసత్వ నివాస గృహాలు తప్పిస్తే ఎలాంటి వేతనాలు లేకుండా ప్రభుత్వానికి ప్రజలకు ఎన్నో సంవత్సరాలుగా ఉచితంగా సేవ చేస్తున్న జర్నలిజం వృత్తి ప్రకారంగా ఇంటి స్థలం లేదా ఇల్లు పొందుకోనని వారు ఇప్పటికీ వేల సంఖ్యలో ఉంటారని గుర్తు చేశారు. అంతేకాకుండా జర్నలిస్టులు ఎదుర్కొంటున్న ఇంకా వర్కింగ్ జర్నలిస్టులందరికీ ఎలాంటి ఆంక్షలు లేకుండా అక్రిడేషన్ కార్డులు ఇవ్వాలి, జర్నలిస్టుల పిల్లలకు పాఠశాలల్లోనూ కళాశాలలోనూ ఉచిత విద్య అందించాలి,పలు సమస్యల గురించి ఐక్యమత్యంతో ఉండి ఉద్యమించి తమ హక్కులు సాధించుకునేందుకు జర్నలిస్టులు కదలి రావాలని కోరారు

# వైయస్స్ రాజశేఖర్ రెడ్డి చిత్రాపటానికి నివాళ్లు అర్పించారు

**జన సముద్రం న్యూస్ 2 సెప్టెంబర్ బిజినపల్లి**



బిజినపల్లి మండల కేంద్రములో అంబేద్కర్ చౌరస్తా వద్ద వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా బిజినపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మిద్దె రాములు ఆధ్వర్యంలో 30 మంది మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, మరియు కార్యకర్తలు నాయకులు వైఎస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి నివాళులర్పించారు బిజినాపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు

# సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించండి

**మహాబూబబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ సెప్టెంబర్ 2**



మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం కాచిన పల్లి గ్రామపంచాయతీ పరిధిలో కిష్టాపురం గ్రామంలో హెల్త్ క్యాంప్ లో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకుడు పర్షిక రాజు మా గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న ఆశ వర్కర్లతో మాట్లాడి కాచినపల్లి గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న ప్రతి గ్రామంలో హెల్త్ క్యాంపు పెట్టాలని వాళ్లకు సూచించటం జరిగింది వర్షాకాలంలో వచ్చే సిజన్ వ్యాధులు గురించి తెలుసుకొని ఏ ఏ గ్రామాలలో మెడికల్ సర్వీస్ ఇస్తున్నారని అడిగి ప్రజలకు తగు జాగ్రత్తలు చెప్తున్నారా లేదా అని ఆశ వర్కర్లని అడగడం జరిగింది ప్రజలకు వేడి చేసిన నీళ్లు తాగాలని మీరు చెప్పాలి సీజన్ వ్యాధులు వస్తున్నాయి గనుక జాగ్రత్తగా ఉండాలని మీరు ప్రజలకు చెప్పాలని వారికి అవగాహన కల్పించాలని వారితో మాట్లాడటం జరిగింది నేను కూడా ఆశా వర్కర్లతో బీపీ చెకప్ చేసుకున్నాను టాబ్లెట్లు కూడా ఇచ్చారు ఈ కార్యక్రమంలో ప్రజలు ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు

# పెండింగ్ వేతనాలు విడుదల చేయాలి

- కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు గుంపల్లి అశోక్

**జన సముద్రం న్యూస్ 2 సెప్టెంబర్ బిజినపల్లి మండలం**




గ్రామపంచాయతీ కార్మికులకు గత రెండు నెలలుగా పెండింగ్లో ఉన్న వేతనాలను వెంటనే విడుదల చేయాలని కెవిపిఎ జిల్లా ఉపాధ్యక్షులు గుంపల్లి అశోక్ డిమాండ్ చేశారు మంగళవారం సిఐటియు ఆధ్వర్యంలో ఎంపీడీవో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులకు గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలు వేస్తామని చెబుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రెండు నెలల వేతనాలు పెండింగ్లో పెట్టడం దుర్మార్గమని అన్నారు అర్హులైన కారోబార్లను సహాయ కార్యదర్శులుగా నియమించాలని మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని ఈఎస్ఐ పీఎఫ్ సౌకర్యం కల్పించాలని హెల్త్ ఇన్సూరెన్స్ చేయించాలని ప్రమాదంలో మరణించిన వారికి 20 లక్షల ఎక్స్గ్రేషియా చెల్లించాలని తెలంగాణ ప్రభుత్వం ద్వారా గుర్తింపు కార్డులు అందజేయాలని మరణిస్తే దహన సంస్కారాల కు 20వేల రూపాయలు అందించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిఐటియూ నాయకులు రాములు చంద్రశేఖర్ గ్రామపంచాయతీ కార్మికులు జస్వంత్ రామకృష్ణ రమేష్ లక్ష్మమ్మ ఎల్లమ్మ కురుమయ్య తదితరులు పాల్గొన్నారు

# డిండిలో ఘనంగా వైఎస్సార్ వర్ధంతి వేడుకలు

**జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 02: డిండి :-**



నల్లగొండ జిల్లా గుండ్లపల్లి డిండి మండల కేంద్రంలోని జాతీయ రహదారిలో గల రాజీవ్ గాంధీ చౌరస్తాలో పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం దివంగత మహానేత,మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ డా.వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.వైయస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి,ఆయన చేసిన అపారమైన సేవలను స్మరించుకుంటూ ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ డిండి మండల పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ బద్దెల శ్రీనివాస్ యాదవ్,యూత్ కాంగ్రెస్ డిండి మండల అధ్యక్షుడు గడ్డమీది సాయి, మేకల కాశన్న,పోల వెంకటేష్, పోలం లక్ష్మణ్,నూకం వెంకటేష్,,ఎస్.కె. రహీం, బాధమోని శ్రీనివాస్ గౌడ్, తుమ్మల లక్ష్మా రెడ్డి,ఎంఎ. ఖలీం,మూడవత్ భీముడు, అవుట మల్లేష్,ఎదుర్ల రామకృష్ణ,ఎండీ.ఖయ్యూమ్, సాయిబాబ,ఎస్కె.ఉమర్, షబ్బీర్,శివ,బాలయ్య,శ్రీను, ప్రవీణ్ రెడ్డి,రాములు, హరిచంద్,అసిఫ్,ప్రశాంత్ రెడ్డి, ఎండీ.గౌస్,మల్లేష్ తదితరులు పాల్గొన్నారు

# ఎల్కతుర్తి చౌరస్తాలో బి.ఆర్.ఎస్ ధర్నా రాస్తా రోకో.

- కాంగ్రెస్ పాలన వద్దు కేసిఆర్ పాలన ముద్దు.
- బి.ఆర్.ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు.
- హుస్నాబాద్ మాజీ శాసనసభ్యులు ఒడితల సతీష్ కుమార్ సూచన మేరకు.
- బి.ఆర్.ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పిట్టల మహేందర్ ఆధ్వర్యంలో.





**జనసముద్రం న్యూస్ 03 సెప్టెంబర్ ఎల్కతుర్తి మండలం.**
ఎల్కతుర్తి మండల కేంద్రంలోని బస్టాండ్ కూడలి వద్ద బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పిట్టల మహేందర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టుపై చేస్తున్న అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా మండల కేంద్రంలోని ప్రధాన రహదారిపై రాస్తారోకో నిర్వహించడం జరిగింది.
ఈ సందర్భంగా పిట్టల మహేందర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టుపై పొంతన లేని మాటలు మాట్లాడుతూ అపహస్యం చేస్తుందని అన్నారు కాళేశ్వరం ప్రాజెక్టుతో తెలంగాణ సస్యశ్యామలం అవుతుందని కేసీఆర్ బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రాజెక్టు నిర్మించారు రెండు పిల్లర్లు కుంగిపోతే వాటిని రిపేర్ చేయించాల్సింది పోయి ఆ నీటిని ఎలా వాడుకోవాలనే అవగాహన లేకుండా ఇన్ని రోజులు నీటితో ప్రాజెక్టులు నింపకుండా సముద్రంలో వృధాగా వదిలేశారు అసమర్థత ప్రభుత్వానికి ఎందుకు ఓటు వేసాము అని ప్రజలు రైతన్నలు లభో దిభో అంటున్నారు మళ్లీ ఎన్నికలు ఎప్పుడు వస్తాయా మా కేసీఆర్ బిఆర్ఎస్ పార్టీ ఎప్పుడు అధికారంలోకి వస్తారా అని ప్రజలు ఎదురుచూస్తున్నారు అని అన్నారు ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టు పైన అవగాహన రహిత మాటలు మాట్లాడకూడదని కాళేశ్వరం ప్రాజెక్టు లోని కృంగిన పిల్లర్లను రిపేర్ చేయించలని డిమాండ్ చేశారు. సింగిల్ విండో చైర్మన్ శ్రీపతి రవీందర్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ ప్రజల కోసం కెసిఆర్ ఆమరణ నిరాహార దీక్ష చేపట్టి సబండ వర్గాల ప్రజలను ఏకం చేసి ప్రాణాలు సైతం లెక్క చేయకుండా ఉద్యమాన్ని ఉధృతం చేసి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి రెండు పర్యాయాలు ముఖ్యమంత్రిగా తెలంగాణ ప్రజలకు కావలసిన విధంగా తెలంగాణ అభివృద్ధి పథంలో నడిపించారు. రైతన్నలు బాగుండాలని రైతులకు నీరు అందక పంట పొలాలు ఎండుతున్నాయని బాధతో కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించి లక్ష ఎకరాలకు నిరంధించి రెండు పంటలు సాగు చేసుకునే విధంగా రైతుల కళ్ళల్లో ఆనంద భాష్పాలు విరజిమ్మే విధంగా నీరు అందించి అన్నదాతగా నిలిచారు కెసిఆర్ రైతుల కోసం రైతుబంధు రైతు బీమా పంట రుణమాఫీ పథకాలు తీసుకొచ్చారు యూరియా బస్తాలకు కొదవ లేకుండా రైతన్నలకు అందించారు ఈ అసమర్థత కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను చిన్నచూపు చూస్తూ కాళేశ్వరం ప్రాజెక్టును కూల్చేందుకు ప్రయత్నాలు చేస్తుందని ధ్వజమెత్తారు రెండు పిల్లర్లు కృంగినంత మాత్రాన ప్రాజెక్టు పనికిరాదని పిచ్చి మాటలు మాట్లాడుతున్నారు ఇల్లు దెబ్బతింటే మనం మేస్త్రితో బాగు చేయించుకుంటాం అలాగే కాంట్రాక్టర్ ను పిలిపించి కృంగిన పిల్లర్లను రిపేర్ చేయిస్తే సరిపోయేది కొంచెం కూడా అవగాహన లేని ఈ ముఖ్యమంత్రి కాంగ్రెస్ ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టును నిర్వీర్యం చేసేందుకు ప్రయత్నం చేస్తుంది ఇప్పటికైనా ప్రాజెక్టును రిపేర్ చేయించి నీటిని వినియోగించాల్సిందిగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో సింగిల్ విండో వైస్ చైర్మన్ మునిగడప శేషగిరి మాజీ ఎంపీపీ మేకల స్వప్న మాజీ వైస్ ఎంపీపీ తంగేడ నగేష్ మాజీ మండల అధ్యక్షులు యేల్తూరి స్వామి మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ తంగెడ మహేందర్ బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోల్లే మహేందర్ మండల యూత్ అధ్యక్షులు కొమ్మిడి మహిపాల్ రెడ్డి సోషల్ మీడియా ఎల్కతుర్తి మండల అధ్యక్షులు గుండేటి సతీష్ నేత ఎస్సి సెల్ మండల అధ్యక్షులు సాతూరి శంకర్ మైనారిటీ సెల్ మండల అధ్యక్షులు మదార్, మండల ప్రధాన కార్యదర్శి జూపాక జడ్సన్, వోడితల యువసేన అధ్యక్షులు చిట్టి గౌడ్, సీనియర్ నాయకులు దుగ్యాని సమ్మయ్య, మదన్ మోహన్ రావు, రాజేశ్వరరావు, చెవుల కొమురయ్య, వేముల శ్రీనివాస్, బోయినపల్లి దేవేందర్రావు, బాబురావు, ప్రసాద్, మాధవరావు, రవి యాదవ్, శివాజీ, రాజేందర్, రవీందర్ రెడ్డి, బాబురావు, సాతూరి చంద్రమౌళి, సతీష్, స్వామి రావు, రాజు, మండల యూత్ ఉపాధ్యక్షులు ఈర కమలాకర్, యూత్ నాయకులు విక్రమ్ గౌడ్, బొంకూరి కార్తీక్, సుర సాంబరాజు, కృష్ణ సాయి, అనిల్, నవీన్, అంచనగిరి స్వామి, శివ కృష్ణ, రాజ్ కుమార్, సంజయ్, సాయి, ప్రశాంత్, నరేందర్, సన్నీ రాజు, క్రాంతి, వర్షిత్, మనీ, రోహిత్, అభి, తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

**కల్వకుర్తి జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 2**
కల్వకుర్తి మండల పరిధిలోని తాండ్ర గ్రామంకి చెందిన లస్కర్ శ్రీను యాక్సిడెంట్ మృతి చెందాడు ఈ విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ లస్కర్ శీను కుటుంబానికి 5000/-రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ మాట్లాడుతూ బాధిత కుటుంబానికి బిఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు మాజీ ఎంపీపీ కొండూరు గోవర్ధన్ కాటన్ మిల్



అధ్యక్షుడు సూర్య ప్రకాష్ మాజీ సర్పంచ్ ఈశ్వరయ్య మాజీ ఉపసర్పంచ్ మైహిబూబ్ వెంకట్ రెడ్డి నిరంజన్ రామస్వామి పరుశరాములు లక్ష్మణ్ జంగయ్య జంగయ్య యాకూబ్ పాషా కాజా ఆంజనేయులు తదితరులున్నారు



# పవన్ కళ్యాణ్ కు జన్మదిన శుభాకాంక్షలు

**జనసముద్రం న్యూస్ కరీంనగర్ జిల్లా హుజురాబాద్ సెప్టెంబర్2**
జనసేన అధినేత, ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా శుభాకాంక్షలు వెల్లువెత్తుతు న్నాయి. రాజకీయ, సినీ ప్రముఖులు ఆయనకు సోషల్ మీడియా వేదికగా పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. .
శ్రీ కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదినం సందర్భంగా ఉమ్మడి కరీంనగర్ జిల్లా నాయకులు మరియు హుజురాబాద్ నియోజకవర్గం నాయకులు పల్లె మహేష్ గౌడ్ ఆధ్వర్యంలో పెద్ద పాపయ్య పల్లె గ్రామ హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. పూజలు అనంతరం మహేష్ గౌడ్ మాట్లాడుతూ అడుగడుగునా సామాన్యుడి పక్షం.. అణువణువునా సామాజిక స్పృహ.. మాటల్లో పదును.. చేతల్లో చేవ.. జన సైన్యానికి ధైర్యం..
మాటకి కట్టుబడే తత్వం.. రాజకీయాల్లో విలువలకు పట్టం.. స్పందించే హృదయం.. అన్నీ కలిస్తే పవనిజం అని నమ్మే అభిమానుల, కార్యకర్తల, ప్రజల దీవెనలతో మీరు నిండు నూరేళ్లు బాగుండాలి అని కోరారు..ఈ కార్యక్రమం లో నాయకులు అనిల్, అజయ్ ,శ్రీను తదితరులు పాల్గొన్నారు

# గణేశ్ నిమజ్జన ప్రాంతాల పరిశీలన



**జనసముద్రం న్యూస్ కరీంనగర్ సెప్టెంబర్2**
గణేష్ నిమజ్జనం సజావుగా జరిగేందుకు ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు జిల్లా కలెక్టర్ పమేల సత్పతి,పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం,అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే,మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ మరియు సంబంధిత అధికారులతో సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మానకొండూర్ చెరువు,చింతకుంట కెనాల్,కొత్తపల్లి చెరువు ప్రాంతాలను పరిశీలించారు.గతంలో కంటే క్రేన్ల సంఖ్య పెంచాలని నిర్ణయం తీసుకున్నారు.స్థానికుల సూచనల మేరకు పలు నిర్ణయాలు తీసుకున్నారు...

# విద్యార్థిని విద్యార్థులకు స్కూల్ బ్యాగుల పంపిణీ.
# పూర్వ విద్యార్థి సామాజిక సేవకుడు దాట్ల ఐలయ్య.



**జనసముద్రం న్యూస్ 03 సెప్టెంబర్ ఎల్కతుర్తి మండలం.**
ఎల్కతుర్తి మండల పరిధిలోని భావుపేట ప్రాథమిక పాఠశాల,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ఇదే గ్రామానికి చెందిన పూర్వ విద్యార్థి సామాజిక సేవకుడు దాట్ల ఐలయ్య తనవంతు బాధ్యతగా తన సొంత ఖర్చులతో పదివేల రూపాయలు వెచ్చించి పాఠశాలలో ఉన్న విద్యార్థిని విద్యార్థులందరికీ మంగళవారం రోజున పాఠశాల ఆవరణలో విద్యార్థులకు అందజేశారు.
ప్రధానోపాధ్యాయులు ఎల్ మనోహర్ నాయక్, బీమోజుశివదాట్లఐలయ్యచేతులమీదుగాసంయుక్తంగా విద్యార్థులకు బ్యాగులను పంపిణీ చేశారు
ఈ సందర్భంగా దాట్ల ఐలయ్య మాట్లాడుతూ,
విద్యార్థులు మంచిగా చదువుకుంటూ ఉన్నత స్థాయిలో కష్టపడి ఇష్టంగా చదవాలని ప్రతి ఒక్కరూ ఉన్నతస్థాయిలోనిలవాలనివిద్యార్థులకుసూచించారు. అంతేకాకుండా పాఠశాల అభివృద్ధి కోసం తమ వంతుగా ఎల్లవేళలా సహాయ సహకారాలు ఉంటాయని అన్నారు.మంచి మనసుతో మానవత్వం చాటుకున్న మానవతా మూర్తి దాట్ల ఐలయ్యకు అభినందనలు తెలుపుతూ ప్రధానోపాధ్యాయులు ఎల్ మనోహర్ నాయక్ మాట్లాడుతూ ఐలయ్య సేవ భావంకలిగి ఉండడం అభినందనీయమని అన్నారు. విద్యార్థులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మర్రి సురేందర్,దాట్ల కుమారుస్వామి,బత్తిని వెంకన్న గౌడ్ బండి రాజుగౌడ్,కిషోర్గౌడ్ఉపాధ్యాయులు శ్రీధర్,మోహన్ రావు, రవికుమార్,ముకుంద రెడ్డి,శారద సత్యప్రభ, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి.
# మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అంబాల శ్రీకాంత్ ఆధ్వర్యంలో.



**జనసముద్రం న్యూస్ 03సెప్టెంబర్ ఎల్కతుర్తి మండలం**
ఎల్కతుర్తి మండల కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కూడలి వద్ద మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అంబాల శ్రీకాంత్ (బాక్కి) ఆధ్వర్యంలో నిర్వహించగా పార్టీ సీనియర్ నాయకులు,కార్యకర్తలు, ప్రజానీకం హాజరై ఆయనకు నివాళులు అర్పించారు.
ఈ సందర్భంగా అంబాల శ్రీకాంత్ మాట్లాడుతూ, డాక్టర్ వై యస్ రాజశేఖర్ రెడ్డి నిజమైన ప్రజానాయకుడని కొనియాడినారు తన పాలనలోసాధించిన పథకాలతో ప్రతి రైతు ప్రతి పేద కుటుంబం గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని అన్నారు.ముఖ్యంగా ఉచిత విద్యుత్, రైతు బీమా,108, 104 అత్యవసర సేవలు, పావలా వడ్డీ రుణాలు, అరోగ్యశ్రీ, పేదలకు ఇళ్ళు, జలయజ్ఞం వంటి పథకాలను గుర్తు చేశారు. ఆయన తీసుకొచ్చిన సంక్షేమం వల్లే పేదలు,రైతులు, కార్మిక వర్గాలు నమ్మకంగా జీవించగలిగారని పేర్కొన్నారు.అలాగే డాక్టర్ వైయస్ కల నిజమైన కర్షకపాలన అని, తెలంగాణలోనూ ఆయన వారసత్వాన్ని కొనసాగించాల్సిన బాధ్యత కాంగ్రెస్ శ్రేణులపై ఉందని తెలిపారు,యువజన కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్ కార్యకర్తలు ఆయన అడుగుజాడల్లో నడుస్తామని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల పార్టీ అధ్యక్షుడు సుగిన సంతాజి సింగిల్ విండో డైరెక్టర్ ముప్పు మహేందర్, మాజీ సర్పంచ్ గోడిశాల యాదగిరి,బొల్లె పోగు రమేష్ బాబు,గోడిశాల రాజయ్య,పాక రమేష్,రంజిత్ రెడ్డి,బచ్చు బాబు రావు, మండ సుమన్, దాట్ల శ్రీకాంత్,వెంకట్, ప్రదీప్, నితిన్, బత్తిని శ్రీనివాస్, రవీందర్,సుధీర్, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

**జనసముద్రం న్యూస్ చింతలపూడి ప్రతినిధి సెప్టెంబర్ 02**
ప్రగడవరం గ్రామంలో జనసేన పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు కోసన. చంద్రబాబు ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు శ్రీ కొణిదెల పవన్ కళ్యాణ్ పుట్టినరోజు ఘనంగా నిర్వహించారు.
ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా, తెలుగుదేశం పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు. తాళ్లూరి. చిన్నబాబు, ఎక్స్ ఎంపీటీసీ కనుమత రెడ్డి.రాజశేఖర్ రెడ్డి. పాల్గొని కేక్ ను కట్ చేశారు..
అనంతరం. గ్రామపంచాయతీలో ఉన్న ప్రజలకు



ఆశ్రమం హాస్పటల్ వారిచే ఫ్రీ మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేశారు..
ఈ కార్యక్రమంలో జనసేన, నాయకులు. మండల



సభ్యులు, మేనేని. వెంకటప్పయ్య ,గరగంటి. సీతారామయ్య, మరియు కూటమినాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..

# సీఎంగా చంద్రబాబు కు 30 సం, పూర్తి, పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా రక్తదానం చేసిన మంత్రి మండిపల్లి.





**రాయచోటి జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 3**
మంగళవారం మధ్యాహ్నం పట్టణంలోని దీప బ్లడ్ బ్యాంక్ నందు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా మరియు సీఎం చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసి 30 సంవత్సరాలు గడిచిన సందర్భంగా రక్తదానం చేసిన రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ....
ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పార్టీ కార్యకర్తలు నాయకులు ప్రతి ఒక్కరూ రక్తదానం చేసి నిండు ప్రాణాలను కాపాడాలని కోరారు.. ఒక విజయనరి నాయకుడు రాష్ట్రానికి ఎంత ముఖ్యమంత్రిగా 30 సంవత్సరాలు పూర్తి చేసుకోవడం అవుతాయి సులువు ఏం కాదని ఇప్పటికీ ఆయన కుర్రాడిలా పనిచేస్తున్నాడని తెలియజేశాడు జనసేన ని కొణిదెల పవన్ కళ్యాణ్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని తెలిపారు ఆయన నిండు నూరేళ్లు ఆరోగ్యంగా ఉండి ప్రజలకు ఇంకా మేలు చేయాలని తెలిపారు.
ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, పట్టణ నాయకులు బోనమల ఖాదర్ వలి, టిడిపి నాయకురాలు సుజాత మరియు అతవుల్లా, శివారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఒంటిమిట్టలో పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు




**ఒంటిమిట్ట ,జనసముద్రం న్యూస్, సెప్టెంబర్ 2:**
రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినాయకుడు, పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు ఒంటిమిట్టలో మంగళవారం ఘనంగా జరిగాయి. జనసేన నాయకుడు అతికారి కృష్ణ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం బ్రహ్మాండంగా నిర్వహించబడింది. జనసేన కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని పవన్ కళ్యాణ్ పై తమ ప్రేమాభిమానాలను వ్యక్తం చేశారు.
ఈ సందర్భంగా మాట్లాడిన అతికారి కృష్ణ మాట్లాడుతూ – "పవన్ కళ్యాణ్ రాజకీయ ప్రస్థానం ప్రజల కోసమే. ఆయన ఆశయ సాధనకు ప్రతి జనసైనికుడు తన వంతు పాత్ర పోషించాలి. రాష్ట్రంలో మంచి పాలన, అభివృద్ధి, సాధారణ ప్రజల సంక్షేమం కోసం ఆయన చేస్తున్న కృషిని అందరం ఆదర్శంగా తీసుకోవాలి" అని అన్నారు.
కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక నాయకులు కొమరా వెంకట నరసయ్య, కాంట్రాక్టర్ ఎస్.వి. రమణ, మామిళ్ల ఈశ్వరయ్య, డాక్టర్ కృష్ణ, మోదుగుల నరసింహులు, పామూరు సుబ్రహ్మణ్యం , పత్తి సుబ్బరాయుడు తదితరులు పవన్ కళ్యాణ్ నాయకత్వాన్ని కొనియాడారు. పవన్ కళ్యాణ్ వంటి నేతలే రాజకీయాల్లో నిజమైన మార్పు తేవగలరని వారు అభిప్రాయపడ్డారు. పవన్ కళ్యాణ్ ఒక తుఫాన్ లాంటి వ్యక్తి అని కొమరా వెంకట నరసయ్య వ్యాఖ్యానించారు. ఆయన ప్రజల హృదయాల్లో చిరస్మరణీయ స్థానాన్ని సంపాదించారని, నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. ప్రజలు పవన్ కళ్యాణ్ను కేవలం రాజకీయ నేతగానే కాకుండా ప్రజల సమస్యలతో మమేకమయ్యే యోధుడిగా భావిస్తున్నారని అన్నారు. వేడుకల్లో జనసేన కార్యకర్తలు, స్థానిక యువత భారీ సంఖ్యలో పాల్గొన్నారు. నినాదాలు, పాటలతో వేదిక సందడిగా మారింది. పవన్ కళ్యాణ్కు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ కార్యకర్తలు కేక్ కట్ చేశారు.

# ఘనంగా ఉప ముఖ్యమంత్రి వర్యుల జన్మదిన వేడుకలు

**జనసముద్రం న్యూస్ చింతలపూడి ప్రతినిధి సెప్టెంబర్ 02**
చింతలపూడి పట్టణం జనసేన పార్టీ కార్యాలయం వద్ద జనసేన మండల పార్టీ అధ్యక్షులు చీదరాల మధుబాబు ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు కొణిదెల పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలలో పాల్గొని అభిమానుల మధ్య భారీ కేక్ కట్ చేసి పవన్ కళ్యాణ్ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసిన శాసనసభ్యులు సొంగా రోషన్ కుమార్
ఈ కార్యక్రమంలో చింతలపూడి జనసేన మండల పార్టీ అధ్యక్షులు చీదరాల మధుబాబు అభిమానులు



పట్టణ కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు,

## రాష్ట్ర పాలపకరి చైర్మన్ నాగేశ్వర్ నాయుడును అడవి అభివృద్ధి డైరెక్టర్ ఎన్నికైన రెడ్డయ్య యాదవ్ ను సన్మానించిన మంత్రి మండిపల్లి..

**రాయచోటి జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 2**

మంగళవారం మధ్యాహ్నం పట్టణంలోని మంత్రి క్యాంప్ కార్యాలయం నందు రాష్ట్ర పాలఏకరి చైర్మన్గా ఎన్నికైన సంబేపల్లి నాగేశ్వర్ నాయుడు, ఏపీ ఫారెస్ట్ డైరెక్టర్ యరగొర్ల రెడ్డయ్య యాదవ్ లను రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి దుశాలవాళతో ఘనంగా సన్మానించారు..

మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ నాయకులకు కార్యకర్తలకు ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలను మీ సమస్యలుగా భావించి పార్టీకి చేదోడు వాదోడుగా ఉండాలని వారిరువురికి తెలియజేశాడు .



ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నియోజకవర్గంలో ఉండే రెవిన్యూ సమస్యలను త్వరగా పరిష్కరించాలి





**చిన్నమండెం జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 2**

చిన్నమండెం బొ రెడ్డి గారి పల్లె నందు మధ్యాహ్నం రాష్ట్ర రవాణా యువజన క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తన క్యాంప్ కార్యాలయంలో ప్రజా దర్బార్ నిర్వహించారు. ఈ సందర్భంగా అక్కడికి వచ్చిన ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి విద్యుత్ మరియు రెవెన్యూ అధికారులకు ప్రజలకు సకాలంలో నాణ్యమైన విద్యుత్తును అందించి, రెవిన్యూ సమస్యలను తొందరగా పరిష్కరించాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు.. ఈ కార్యక్రమంలో భాగంగా కొంతమంది అధికారులు, నేతలు మరియు ప్రజలు మంత్రికి పుష్పగుచ్ఛంతో సత్కరించి సన్మానించారు..

## రాజన్న నిన్ను మరవలేము




**జనసముద్రంన్యూస్:బిక్కవోలు సెప్టెంబర్:0 2**

తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గం బిక్కవోలు మండలం బలభద్రపురం గ్రామంలో కెనాల్ రోడ్ వద్దగల స్వర్గీయ డాక్టర్ వైస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం వద్ద బలభద్రపురం గ్రామశాఖ అధ్యక్షులు కొవ్వూరి రామారెడ్డి(కోట రాము)ఆధ్వర్యంలో వైస్సార్సీపి

నాయకులు,కార్యకర్తలు రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.. ఈ సందర్భంగా పలువురు నేతలు మాట్లాడుతూ ఆనాటి దివంగత ముఖ్యమంత్రి, ప్రియతమా నాయకులు అయిన డాక్టర్ వైస్ రాజశేఖర్ రెడ్డి గురించి ఆయన పరిపాలన విధానం గురించి ఆయన ప్రవేశపెట్టిన పథకాలు గురించి కొనియాడారు. ఈ కార్యక్రమంలో వైస్సార్సీపీ గ్రామ శాఖ అధ్యక్షులు కొవ్వూరి రామారెడ్డి(కోటరాము),మాజీ అధ్యక్షులు నల్లమిల్లి వెంకటరెడ్డి,ఎంపిటిసి-1 సబ్బేళ్ళ సుజాతావీరరాఘవరెడ్డి,మాజీ సాప్ డైరెక్టర్ గుబ్బల ఆలేఖ్య లాజరు, సొసైటీ మాజీ అధ్యక్షులు సబ్బేళ్ళ సత్యనారాయణ రెడ్డి,నల్లమిల్లి వెంకటరెడ్డి(బుల్లిరాజు గారి వెంకటరెడ్డి), సత్తి శ్రీనివాసరెడ్డి,జమిందార్,శ్రీను, కర్రి సీతారామారెడ్డి, కర్రి అచ్చిరెడ్డి(4వార్డు మెంబెర్),కర్రి దుర్గారెడ్డి(శ్రీనుగారిమేనల్లుడు),ద్వారంపూడి బుల్లిస్వామి రెడ్డి,గుడిమెట్ల విశ్వనాధ రెడ్డి, గోలుగురూ దుర్గారెడ్డి, ద్వారంపూడి దుర్గారెడ్డి,వీరబాబు,సత్యానందం, గౌరి,మరియు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు..

## వైయస్సార్ సంక్షేమ పథకాలు పేదల పాలిట వరాలు



**ఒంటిమిట్ట, జన సముద్రం న్యూస్, సెప్టెంబర్ 2:**

దివంగత సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు పేదల పాలిట పలాలుగా ఉపయోగపడ్డాయని వైసిపి రాష్ట్ర కార్యదర్శి ఇరగంరెడ్డి సుబ్బారెడ్డి వెల్లడించారు ఒంటిమిట్ట చెరువు కట్ట వద్ద దివంగత సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా వైఎస్ఆర్ విగ్రహానికి వైసీపీ నేతలు, కార్యకర్తలు అభిమానులు, పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు అనంతరం ఇరగంరెడ్డి మాట్లాడుతూ అభివృద్ధి సంక్షేమ పథకాల్లో వైయస్సార్ మార్క్ చెరగని ముద్ర వేశారన్నారు ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు టక్కోలు శివారెడ్డి ఆకేపాటి వేణుగోపాల్ రెడ్డి నందకిషోర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## పవన్ కళ్యాణ్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి

**జనసముద్రంన్యూస్, వెల్దుర్తి మండలం, సెప్టెంబర్ 2:**




ఏపీ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు కొణిదెల పవన్ కళ్యాణ్ కి పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గ ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి వెల్దుర్తి లోని క్యాంప్ కార్యాలయం నుండి మంగళవారం ఆయన జన్మదినం సందర్భంగా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సినీ, రాజకీయ, సేవా రంగాల్లో తనదైన ముద్ర వేసుకొని కొట్లాది అభిమానుల హృదయాల్లో సుస్థిర స్థానం ఏర్పరచుకున్న పవన్ కళ్యాణ్ దీర్ఘాయురారోగ్యాలతో, మరెన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, ఆ భగవంతుని ప్రార్థిస్తున్నట్లు ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానంద రెడ్డి తెలిపారు.

## గ్రేడ్ -1 పంచాయితీ సెక్రటరీగా ఉద్యోగ విరమణ చేసిన సందర్భముగా సెక్రెటరీ దంపతులను సత్కరించి, శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే నల్లమిల్లి దంపతులు.



**జనసముద్రంన్యూస్:బిక్కవోలు సెప్టెంబర్:02**

తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజికవర్గం బిక్కవోలు మండలం బలభద్రపురం గ్రామంలో శ్రీ దేవి భూదేవి సమేత ప్రసన్న శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలోని కళ్యాణ మండపంలో గ్రేడ్ - 1 పంచాయితీ సెక్రటరీగా ఉద్యోగ విరమణ చేసిన సందర్భముగా కర్రి సంజీవరెడ్డి దంపతులను అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మహాలక్ష్మి దంపతులు, మరియు అధికారులు, బిక్కవోలు మండల కూటమి నాయకులు సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిక్కవోలు మండలం ఎన్డీఏ నాయకులు, అధికారులు, బలభద్రపురం గ్రామ ఎన్డీఏ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఒంటిమిట్ట శ్రీకోదండరామాలయ అభివృద్ధిని విజన్ -2047లో చేర్చాలని లోకేష్‌ను కోరిన తులసి దిలీప్‌కుమార్

**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్,సెప్టెంబర్ 2:**

కడప విమానాశ్రయంలో ఆంధ్రప్రదేశ్ ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ ని ఒంటిమిట్ట మండల తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు తులసి దిలీప్‌కుమార్ మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన ముఖ్యంగా ఒంటిమిట్ట శ్రీకోదండరామ స్వామి ఆలయ అభివృద్ధి అంశాన్ని మంత్రివర్యుల దృష్టికి తీసుకువెళ్లారు. చారిత్రక, ఆధ్యాత్మిక, సాంస్కృతిక ప్రాధాన్యం కలిగిన ఆలయాన్ని రాష్ట్ర అభివృద్ధి ప్రణాళిక ఆంధ్రప్రదేశ్ విజన్%-%2047లో చేర్చి, శాశ్వత అభివృద్ధి చర్యలు చేపట్టాలని తులసి దిలీప్‌కుమార్ మంత్రి లోకేష్ ని కోరారు.

తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం పాలనలో ఉన్న సమయంలో ఒంటిమిట్ట మండలంలో ముఖ్యంగా



ఆలయానికి వెళ్లే రహదారులు, పుణ్యక్షేత్రంలో ఏర్పాటైన సదుపాయాలు పర్యాటకులను ఆకర్షించేలా ఉన్నాయని పేర్కొన్నారు.

ప్రత్యేకంగా ఒంటిమిట్ట చెరువుకు శాశ్వతంగా నీరు అందేలా చర్యలు తీసుకోవాలని ఆయన లోకేష్ గారిని కోరారు. చెరువుకు మహర్దశ కల్పించబడితే ఒంటిమిట్ట మండల వ్యవసాయం, తాగునీటి అవసరాలు తీర్చడమే కాకుండా, పర్యాటకానికి కూడా అనుకూలమవుతుందని అభిప్రాయపడ్డారు. చెరువు అభివృద్ధి ద్వారా వేలాది మంది రైతులకు ప్రాణాధారమైన నీరు అందుతుందని, దీని కోసం ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళిక రూపొందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

పర్యాటక కేంద్రంగా ఒంటిమిట్ట

రామాలయం చుట్టుపక్కల మౌలిక వసతులు, పర్యాటక సౌకర్యాలు అభివృద్ధి చేస్తే ఒంటిమిట్ట క్షేత్రం జాతీయ స్థాయి పుణ్యక్షేత్రంగా నిలుస్తుందని దిలీప్‌కుమార్ నమ్మకం వ్యక్తం చేశారు.

ఆలయానికి సమీపంలోని చారిత్రక స్థలాలు, ప్రకృతి అందాలు కూడా పర్యాటకులను ఆకర్షించగలవని ఈ సందర్భంగా సూచించారు.

## సంక్షేమ పథకాల దాత ఆరోగ్యశ్రీ తో పేద ప్రజల ఆరోగ్య ప్రదాత, డాక్టర్ వైయస్సార్ రాయచోటి లో ఘనంగా దివంగత మహానేత వైఎస్ఆర్ 16 వ వర్ధంతి వేడుకలు...

**రాయచోటి జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 2**

సంక్షేమ పథకాల దాత ఆరోగ్యశ్రీతో పేద ప్రజల ఆరోగ్య ప్రదాత దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి అని వైఎస్ఆర్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి అన్నారు. వైఎస్ఆర్ 16 వ వర్ధంతి కార్యక్రమాలు పట్టణంలో ఘనంగా నిర్వహించారు. రాయచోటి పట్టణంలోని ఎస్ ఆర్ కళ్యాణ మండపం రింగ్ రోడ్డు సర్కిల్ లోని వైఎస్ఆర్ విగ్రహానికి జెడ్ పి మాజీ చైర్మన్ సుగవాసి బాల సుబ్రహ్మణ్యం, మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ బాష ,వైఎస్ఆర్ సిపి నాయకులు,కార్యకర్తలతో కలసి శ్రీకాంత్ రెడ్డి ఘనంగా నివాళులు అర్పించారు.

అలాగే బస్ స్టాండ్ సర్కిల్ లోనూ వైఎస్ఆర్ విగ్రహానికి,పట్టణంలోనివైఎస్ఆర్‌సిపికార్యాలయంలో వైఎస్ఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రీకాంత్ రెడ్డి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ తో పేదల ఆరోగ్యానికి భరోసా కల్పించిన ఆపద్బాంధవుడు వైఎస్ఆర్ అని అన్నారు. జలయజ్ఞంతో కరవు సీమలో జలసిరులు కురిపించిన దార్శనికుడని, ఫీజు రీయంబర్స్ మెంట్ తో పేద విద్యార్థులకు ఉన్నత విద్యను అందించిన మహనీయుడన్నారు. ఉచిత విద్యుత్‌తో రైతన్న సాగుకు అండగా నిలిచారన్నారు. మైనారిటీలకు 4 శాతం రిజర్వేషన్లు, నక్సలిజాన్ని రూపుమాపి,రాష్ట్రంలోశాంతిభద్రతలనుగాడిలోపెట్టిన మహానేత అని అన్నారు. రాయచోటి పట్టణానికి శాశ్వత త్రాగునీటి సమస్య తీర్చారన్నారు. రాయచోటి తో మహానేతకు విడదీయరాని అనుబంధం ఉండదన్నారు. వైఎస్ఆర్ కు భారత రత్న ఇవ్వాలని ఆయన ప్రభుత్వానికి విన్నవించారు. రాష్ట్రంలో అభివృద్ధి అనేది వైఎస్ఆర్ పాలనకు ముందు,



తరువాత అనేదిగా ఉందన్నారు.

భారతదేశం గర్వించదగ్గ నేత వైఎస్ఆర్: జెడ్ పి మాజీ చైర్మన్ సుగవాసి బాలసుబ్రహ్మణ్యం

భారతదేశం గర్వించదగ్గ నేత వైఎస్ఆర్ అని జెడ్ పి మాజీ చైర్మన్ సుగవాసి బాలసుబ్రహ్మణ్యం అన్నారు. వైఎస్ఆర్ ఆశయాల సాధన కోసమే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భవించిందన్నారు. పేదల కోసం వైఎస్ఆర్ సిపి అధినేత వైఎస్ జగన్ ఎల్లవేళలా పోరాడుతున్నారన్నారు.

జోహార్ వైఎస్ఆర్ నినాదాలతో మార్మోగిన రాయచోటి...

జోహార్ వైఎస్ఆర్ నినాదాలతో రాయచోటి పట్టణం మార్మోగింది.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ఫయాజర్ రెహమాన్,జెడ్ పి టి సి వెంకటేశ్వర రెడ్డి, వైఎస్ఆర్ సిపి జిల్లా ఉపాధ్యక్షుడు పల్లపు రమేష్, వైఎస్ఆర్ సిపి పట్టణ కన్వీనర్ నవాజ్, మాజీ డీసీసీబీ డైరెక్టర్ సేర్ వెంకట్రామి రెడ్డి,నియోజక వర్గ బిసి సెల్ కన్వీనర్ నాగరాజు యాదవ్, కౌన్సిలర్లు



అల్తాఫ్,సుగవాసి ఈశ్వర్ ప్రసాద్, సుగవాసి శ్యామ్, రౌనక్, గౌస్ ఖాన్,చంద్రశేఖర్, రియాజ్, నియోజక వర్గ మేధావుల ఫోరం అధ్యక్షుడు జానం రవీంద్ర యాదవ్, బిసి సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి విజయ భాస్కర్, రియాజుర్ రెహమాన్, టెలికాం సభ్యుడు అబుజర్, జి ఎం డి ఇర్షాద్, జి ఎం డి ఇమ్రాన్,మాజీ కౌన్సిలర్ ఆనంద రెడ్డి,ఖలీల్, పట్టణ యూత్ అధ్యక్షుడు కొత్తపల్లె ఇంతియాజ్, వాల్మీకి సంఘ జిల్లా అధ్యక్షుడు గువ్వల బుజ్జిబాబు, రాజగోపాల్‌రెడ్డి,ట్రేడ్‌యూనియన్అశోక్,నాగిరెడ్డి,మాజీ ఎంపీటీసీ విశ్వనాధ నాయుడు,బాబులు, అష్రఫ్,కో ఆప్షన్ సభ్యులు అయ్యావారు రెడ్డి,హజరత్ ఖాదర్ వలీ, నవాజ్ క్రిష్, యూసుఫ్ ఖాన్, వివి ప్రతాప్ రెడ్డి, సంబేపల్లె జె సి ఎస్ కన్వీనర్ వడ్డీ వెంకట రమణా రెడ్డి, అన్నారెడ్డి, అమరనాధ రెడ్డి,మోటకట్ల జేసిబి ప్రతాప్ రెడ్డి,లయన్ అశోక్ రెడ్డి,మురళీమోహన్‌రెడ్డి,చెరువుక్రిందపల్లె అమరనాధ రెడ్డి, శాతవాహన సంఘ జిల్లా అధ్యక్షుడు నాగేంద్ర, సాధక్,అంజాద్,శంకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.,

## చిలమత్తూరు మండల కేంద్రంలో వైభవంగా డిప్యూటీ సీఎం జన్మదిన వేడుకలు







- జనసేన కార్యకర్తల చేత 54 కేజీల బారీ కేక్ కటింగ్
- మహిళలకు చీరల పంపిణీ
- అన్నదానంతో సేవా కార్యక్రమాలు నిర్వహణ

**జనసముద్రం న్యూస్ చిలమత్తూరు సెప్టెంబర్ 03**

ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలులి చిలమత్తూరు జనసేన పార్టీ ఆధ్వర్యంలో రంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది. ఈ వేడుకల్లో ముఖ్య అతిథిగా హిందూపురం జనసేన ఇన్‌ఛార్జ్ ఆకుల ఉమేష్, స్థానికజనసేన,టీడీపీబిజెపి నాయకులు పాల్గొన్నారు. మండలంలోని గ్రామాల నలుమూలల నుండి వందలాది జనసేన కార్యకర్తలు,పవన్ కళ్యాణ్ అభిమానులు,మెగా అభిమానులు భారీ సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా ఆకుల ఉమేష్ మాట్లాడుతూ"డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పంచాయతీ రాజ్ శాఖ బాధ్యతలు స్వీకరించిన"తరువాత గ్రామీణాభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇచ్చారని అన్నారు. పల్లెలకు శుద్ధి నీరు,రహదారులు,శానిటేషన్,పల్లె వెలుగులు వంటి మౌలికసదుపాయాలను బలోపేతం చేశారని అన్నారు. పంచాయతీలకు నిధులు సమయానికి అందేలా చర్యలు తీసుకుని, పారదర్శక పాలనకు మార్గం సుగమం చేశారన్నారు. ఆయన కృషితో గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కొత్త దిశలో సాగుతోంది అని అన్నారు.

టీడీపీ నాయకులు మాట్లాడుతూ డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ చేపట్టిన సంస్కరణలు అభివృద్ధికి దోహదంచేస్తున్నాయని,గ్రామీణమౌలిక సదుపాయాల మెరుగుదల, పారదర్శక పాలనలో ఆయన కృషి ప్రశంసనీయం అన్నారు. ప్రజల మద్దతుతో ఆయన మార్పు తీసుకువస్తున్నారని అభిప్రాయపడ్డారు. సిఎంతో అనుసందానం చేసుకొని ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి లో కీలకంగా మారాలని వాఖ్యానించారు.

అనంతరంస్థానిక జనసేన నాయకులు చిన్నాప్రవీణ్, ఎల్ఐసి రమణ మాట్లాడుతూ,పవన్ కళ్యాణ్ రాజకీయాలలోకి ప్రవేశించిన నాటి నుండి ప్రజల కోసం నిస్వార్థ పోరాటం చేస్తున్నారన్నారు,యువతలో చైతన్యం కలిగించడం,రైతులు, మహిళలు,నిరుపేదల కోసంఅనేకకార్యక్రమాలనుముందుకు తీసుకువెళ్లడం ఆయన నాయకత్వ లక్షణాలు. ప్రజల సమస్యలను నేరుగా విని స్పందించడం,సమాజ మార్పు కోసం శ్రమించడం ఆయన ప్రత్యేకత అన్నారు. జనసేన అధ్యక్షుడిగా చూపిస్తున్న ఆదర్శ నాయకత్వం ద్వార ఆయన డిప్యూటి సిఎం అయ్యారని భవిష్యత్తు రాజకీయాలకుమార్గదర్శకంఅయ్యారని పేర్కొన్నారు. ఆయన అడుగుబాటలలో ప్రజలకు సహాయం చేయడం,అభివృద్ధికార్యక్రమాలలలోపాలుపంచుకోవడం జనసేన సైనికులుగా మేము చేయవల్సిన కర్తవ్యం అని అన్నారు.

54 కేజీల భారీ కేక్ కటింగ్

ఆంధ్రప్రదేశ్ డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ ఈ పుట్టిన రోజుతో 54 ఏళ్లలోకి అడిగుపెడుతున్న వేళ అది ప్రతిభింబించేలా స్థానిక జనసేన నాయకత్వం ఆద్వర్యంలో 54 కేజీల బారీ కేక్ ను కట్ చేసి కార్యకర్తలకు,అభిమానులకు,ప్రజలకు పంచిపెట్టారు.

మహిళలకు చీరల పంపిణీబిఅన్నదానం

జనసేనా ఆద్వర్యంలో జనసేన అదినేత,డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ జన్మదినం ఒక సేవా కార్యక్రమంగా నిర్వహించాలని స్థానిక జనసేన కమిటి నిర్ణయం మేరకు సుమారు 500 మంది మహిళలకు ముఖ్యంగా పంచాయతీ రాజ్ వ్యవస్థలో పనిచేసే పారిశుధ్య కార్మికులకు చీరలు పంపిణీ కార్యక్రమం చేపట్టారు. అనంతరం మధ్యహ్న సమయంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సేవా కార్యక్రమాలకు ప్రజలను ఆకట్టుకొనెల. మా నాయకుడి జన్మదిన సందర్భంగా ఆయన స్ఫూర్తిని చాటుతూ జన్మదినం ని నిర్వహించడం ఆదర్శనీయం అంటూ కొనియాడారు.

ఈ కార్యక్రమం లో జనసేన. టీడీపి. బీజేపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కొంకుదురు ప్రాధమిక ఆరోగ్యకేంద్రం వారి చే మెడికల్ కాంప్




**జనసముద్రంన్యూస్:బిక్కవోలుసెప్టెంబర్:02**

తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజికవర్గం బిక్కవోలు మండలం కొంకుదురు గ్రామ ప్రాధమిక ఆరోగ్యకేంద్రం వారిచే కొమరిపాలెం గ్రామంలో వాతావరణ మార్పులు మరియు అధిక వర్షం వల్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి 2వ మెడికల్ క్యాంప్ నిర్వహించడం జరిగింది. ఈ క్యాంప్ లో 84 మందికి వివిధ రకాలైన రక్త పరీక్షలు(హెచ్.బి,బిపి, అర్.బి.ఎస్.మరియు డెంగ్యూ) నిర్వహించి వారికి మందులు సరఫరా చేయడం జరిగింది.వారికి ఆరోగ్య విద్యా గురించి తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో డాక్టర్ జి.విజయలక్ష్మి, సూపర్వైజర్స్,ఏ.ఎన్.ఎమ్, ఆశా వర్కర్స్ పాల్గొన్నారు.

# డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన రొండి ఆంజినేయులు





**జనసముద్రంన్యూస్, వెల్దుర్తి మండలం, సెప్టెంబర్ 2:**

రియల్ హీరో, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కి పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం వెల్దుర్తి మండల టిడిపి యూనిట్ ఇన్చార్జ్ రొండి ఆంజినేయులు తన హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నటనతో ప్రేక్షకుల హృదయాలను గెలుచుకొని పవర్ స్టార్ గా నిలిచావు. రాజకీయాల్లో ప్రజల అభిమానాన్ని చూరగొని డిప్యూటీ సీఎం గా నవ్యాంధ్ర పునర్నిర్మాణం లో భాగమయ్యావు. ఆయురారోగ్యాలతో పవన్ కళ్యాణ్ వందేళ్లు వర్ధిల్లాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు ఆంజినేయులు తెలిపారు.

# లక్కిరెడ్డి పల్లెలో ఆశా డే కార్యక్రమం



**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 2**

లక్కిరెడ్డి పల్లెలో డాక్టర్ కె. వినోద్ కుమార్ ఆధ్వర్యంలో ఆశా డే జరిగినది. ఈ కార్యక్రమాన్ని గురించి లక్కిరెడ్డిపల్లి సబ్ యూనిట్ అధికారి జి. జయరామయ్య మాట్లాడుతూగ్రామాల్లో విస్తృతంగా పర్యటించి ప్రతి శుక్రవారం ఫ్రై డే డ్రై డే చేయాలని తడి చెత్త పొడి చెత్త డంపింగ్ యార్డ్లను గుర్తించి ఎప్పటికప్పుడు వాటిని క్లియర్ చేయాలని ఆశా కార్యకర్తలు ఆరోగ్య కార్యకర్తలు యం. ల్. హెచ్ పి. లు లార్వా సర్వేలను ప్రతి కుటుంబాన్ని సందర్శించినప్పుడు సిమెంట్ తొట్టెలు. ప్లాస్టిక్ డ్రమ్ములు. పాత టైర్లు ట్యూబులను.పాత రోళ్లు వాడి పారేసిన టెంకాయ బొచ్చలు పాత కూలర్లు ఫ్రిడ్జు తొలగించి శుభ్రం చేయించాలని తెలిపారు ఆశా కార్యకర్తలు ఆరోగ్య కార్యకర్తలు గ్రామాలు పర్యటించేటప్పుడు వర్షాకాలం వచ్చే వ్యాధులు డెంగ్యూ చికెన్ గునియా మలేరియా ఫైలేరియా స్క్రబ్ టైపు ఫీవర్ విస్తృతంగా ప్రచారం చేయాలని అబైట్ మందును పిచికారి చేయించాలని ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బి. రేఖా నాయక్ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ సూపర్వైజర్ ఉమామహేశ్వరి క్రిస్టఫర్ యం ల్ హెచ్ పి లు ఆరోగ్య కార్యకర్తలు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# మా ఆకలి కేకలు మీకు కనపడవా ది ఆటో కార్మికులు నిరసన

**అమలాపురం జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 2:**



కూటమి ప్రభుత్వం ప్రవేశ పెట్టిన స్త్రీ శక్తి పథకం వల్ల తమ ఉపాధిని కోల్పోయామని అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆటో కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు.ఆటో కార్మికులకు అన్యాయం జరగకుండా ప్రభుత్వం ఏటా 15000 ఇస్తుందని మాటలలో చెప్పడమే తప్ప చేతల్లో లేదని మా కార్మికుల కుటుంబాలు పడుతున్న బాధను తీర్చాలంటే మాకు 25000 కచ్చితంగా ఇవ్వాలని గత సంవత్సరం బకాయికి ఈ సంవత్సర బకాయిని కూడా కలిపి 50000 చెల్లించాలని మరియు 50 సంవత్సరాలు నిండిన మా ఆటో డ్రైవర్లకు పెన్షన్ వసతి కలుగచేయాలని కోరారు. రేపటి నుంచి నల్ల బ్యాడ్జిలతో ఆటో కి నల్ల జండాతో మా నిరసన ప్రభుత్వానికి తెలియచేస్తామని తదుపరి కార్యాచరణ రేపు జరగబోవు రామచంద్రాపురం డివిజన్ ఆటో కార్మికులతో కూడా చర్చించి త్వరలో 48 గంటలు నిరహార దీక్ష చేపడతామని ఆటో డ్రైవర్ల జీవనోపాధికి ప్రభుత్వం తగు భద్రత కల్పించేవరకు దఫా దఫాలుగా నిరసన కార్యక్రమాన్ని ఉధృతం చేస్తామని .కోనసీమ జిల్లా జనరల్ సెక్రటరీ ఊటాల వెంకటేష్ తెలియచేశారు.ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు వాసంశెట్టి సత్తిరాజు మరియు మండల డివిజన్ జిల్లా ఆటో కార్మిక సంఘాల నాయకులు,సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పవన్ కళ్యాణ్ కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసిన గంధం మల్లయ్య





**జనసముద్రంన్యూస్, వెల్దుర్తి మండలం, సెప్టెంబర్ 2:**

ఏపీ ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధ్యక్షులు కొణిదెల పవన్ కళ్యాణ్ కి పుట్టినరోజు సందర్భంగా వెల్దుర్తి మండల జనసేన పార్టీ అధ్యక్షులు గంధం మల్లయ్య పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మల్లయ్య మాట్లాడుతూ తనదైన నటనతో ప్రేక్షకుల హృదయాలను గెలుచుకొని సినిమా ఇండస్ట్రీలో పవర్ స్టార్ గా నిలిచావు. రాజకీయాల్లో ప్రజల అభిమానాన్ని చూరగొని డిప్యూటీ సీఎం గా పదవిని అధిరోహించావు. మీరు ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని, ఆయురారోగ్యాలతో ఉండాలని, ఆ భగవంతుని ఆశీస్సులు ఎల్లప్పుడూ మీ పై ఉండాలని ఆకాంక్షించారు.

# నిమ్మనపల్లి లో ఘనంగా వైస్ రాజశేఖర్ రెడ్డి గారి 16 వ వర్దంతి

**జనసముద్రం న్యూస్, మదనపల్లి (నిమ్మనపల్లి) సెప్టెంబర్ 2:**



మండలంలో వైస్సార్సీపీ ఆధ్వర్యంలో మాజీ ముఖ్య మంత్రి, డాక్టర్ వైస్ రాజశేఖర్ రెడ్డి గారి చిత్ర పటానికి పూలమావేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమం లో వైస్సార్సీపీ నాయకులు శ్రీనివాసులు రెడ్డి, రెడ్డి శేఖర్ రెడ్డి, కొండాయగారిపల్లి శశిధర్ రెడ్డి, నవీన్ రెడ్డి, సామాకుంటావారిపల్లి జయ రెడ్డి, ఎరువుల అంగడి రమేష్ రెడ్డి, గంగపురం రమణారెడ్డి మరియు నాయకులు పాల్గొన్నారు.

# మర్రిపాలెం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో "అవిష్కాంధ్ర" ప్రతిజ్ఞ



**కొయ్యూరు,జనసముద్రం న్యూస్.తేది సెప్టెంబర్ 2**

కమిషనరేట్ ఆఫ్ కాలేజియేట్ ఎడ్యుకేషన్, వారి ఆదేశాల మేరకు కళాశాల ప్రిన్సిపాల్డాక్టర్కె.సుధఅధ్వర్యంలో"'అవిష్కాంధ్రప్రతిజ్ఞకార్యక్రమం' 'నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ స్వావలంబన, సుస్థిరత, సమగ్రతతో కూడిన ఆంధ్రప్రదేశ్ నిర్మాణానికి కృషి చేస్తూ, భారతదేశ అభివృద్ధి మరియు ప్రపంచ నాయకత్వానికి తోడ్పడాలని ఈ ప్రతిజ్ఞతో మేము రేపటి ఆవిష్కర్తలుగా, నాయకులుగా, మార్పు సృష్టికర్తలుగా ఎదగాలని అధ్యాపకులు, మరియు విద్యార్థినుల చేత కళాశాల ప్రిన్సిపాల్ ప్రతిజ్ఞ చేయించారు.

# గంగిరెడ్డిపాలెం మరియు రాజుపాలెం రంగా బొమ్మ సెంటర్లో అంబరాలాంటినా జనసేనని పుట్టినరోజు సంబరాలు




**(జనసముద్రం)( రాజుపాలెం సెప్టెంబం02**

జనసేన అధినేత మరియు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా ఈరోజు పగడాల కనెక్షన్ , ప్రొప్రైటర్ పగడాల శ్రీనివాసరావు మరియు మేనేజింగ్ డైరెక్టర్ పగడాల హరీష్ వారి ఆధ్వర్యంలో మెగా ఉచిత వైద్య మరియు రక్తదాన శిబిరం నిర్వహించడం జరిగింది.దీనికి విశిష్ట అతిథిగా కన్నా రజనీ జనసేన రాష్ట్ర అధికార ప్రతినిధి మరియు లీగల్ సెల్అడ్వైజర్ పాల్గొనడం జరిగినది,ఆమె మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ సమాజం పట్ల ఎంతో ప్రేమ మరియు సేవా దృక్పథం ఉన్న మనిషి అని ఆయన అడుగుజాడల్లో మేము నిరంతరం నడుస్తూ ఉంటామని ,ఇలాంటి పుట్టినరోజులుమరెన్నోజరుపుకోవాలని మనస్పూర్తిగా కోరుకుంటున్నామని ఆమె అన్నారు.ఇందులో భాగంగా రాజుపాలెం మండల అధ్యక్షులు తోటా నరసయ్య మరియు మా బెల్లంకొండ మండల అధ్యక్షురాలు రమాదేవి మరియు గంగిరెడ్డిపాలెం యువ నాయకులు నాగార్జున తేజ పెంద్యాల నరేష్ ఫణిధరపు శ్రీనివాస్ ఫణిధరపు కోటేశ్వరరావు ఫణిధరపు వీరాంజనేయులు పులిబండ్ల శివ కోటి పెమ్మా అఖిలేష్ వసంతపు శంకర్ గుడిమెట్ల రంగారావు ఆసుల రమేష్ తదితరులు పాల్గొన్నారు. పగడాల కన్స్ట్రక్షన్ ప్రోప్రైటర్ శ్రీనివాస్ రావు మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ లాంటి గొప్ప వ్యక్తిని ,స్వార్థం లేని మనిషి మనకి డిప్యూటీ సీఎం గా ఉండటం మన అదృష్టమని ఆయనకు సమాజం పట్ల ఉన్న ప్రేమ మరియు సేవా దృక్పథం మాకు ఎంతో స్ఫూర్తిదాయకమని ఆయనని ఆదర్శంగా తీసుకుంటూమేముఇలాంటికార్యక్రమాలుమునుము నురోజుల్లోఎన్నో చేస్తామని అన్నారు. గంగిరెడ్డిపాలెం మరియు రాజుపాలెం రంగ బొమ్మ సెంటర్ పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా నిర్వహించిన ఉచిత మెగా మరియు రక్తదాన శిబిరాన్ని ఎంత ఘనవిజయంగా చేసినా గ్రామ ప్రజలు మరియు సయ్యద్ సవిపుల్ల బైస్ వెంకటరావు యసం వేణు మండల సెక్రెటరీ నామాల బ్రహ్మానాయుడు కర్నాటి గోపి కార్యకర్తలకి మరియు అభిమానులకు ఎంతో కృతజ్ఞతలు తెలిపారు. అలాగే పగడాల కన్స్ట్రక్షన్ మేనేజింగ్ డైరెక్టర్ పగడాల హరీష్ మాట్లాడుతూ గంగిరెడ్డిపాలెం మరియు రాజుపాలెం రంగా బొమ్మ సెంటర్లో ఈ ఉచిత మెగా వైద్య మరియు రక్తదాన శిబిరం నిర్వహించడం మాకు ఎంతో అదృష్టమని చాలా గొప్పగా ఉందని మాలాంటి యువతకు మరియు అందరికీ పవన్ కళ్యాణ్ ఎంతో స్ఫూర్తిదాయకమని అన్నారు.

# లక్కిరెడ్డిపల్లెలో ఘనంగా పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు

**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ సెప్టెంబం02**





ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిప్యూటీ ముఖ్య మంత్రికొణిదల పవన్ కళ్యాణ్ జన్మదినం సందర్భంగా అన్నమయ్య జిల్లా రాయచోటి నియోజకవర్గం లక్కిరెడ్డిపల్లి మండలం మూడు రోడ్ల కూడలి నందు మండల జనసేన ఇన్చార్జ్ నిమ్మనపల్లి పవన్ కుమార్ ఆధ్వర్యంలో కూటమి కార్యకర్తలు, నాయకుల తో ఆనంద ఉత్సాహాల మధ్య, భారీగా బాణాసంచా పేలుస్తూ స్వీట్లు తినిపించుకుంటూ భారీ కేక్ కటింగ్ చేయడం జరిగింది. మండల ఇన్చార్జి నిమ్మనపల్లి పవన్ కుమార్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడంలో గాని, ప్రభుత్వం ఏర్పడిన అనంతరం అభివృద్ధి కార్యక్రమాలు చేయడంలో గాని జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ తన వంతు కృషి చేస్తున్నాడని తెలియజేశాడు ప్రభుత్వ సొమ్ము నే కాకుండా తన సొంత డబ్బును సైతం లెక్కచేయకుండా పేద ప్రజలకు పంచుతున్నాడు ఆయన నెల జీతం కూడా పిఠాపురం తల్లిదండ్రులు లేని పిల్లలకు ఇస్తున్నాడు ఎక్కడో మారుమూల అటవీ ప్రాంతాల్లో సైతం రోడ్లు వేయిస్తున్నాడు, ఆయనకిచ్చిన మంత్రి శాఖలను సమర్ధవంతంగా నిర్వహిస్తున్నాడు అని కొనియాడాడు ఆయన ఆధ్వర్యంలో జనసేనలో పనిచేయడం నాకు కానీ ఇతర నాయకులు కానీ చాలా గర్వంగా ఉంటుందని తెలియజేశాడు పుట్టినరోజు వేడుకలలో పాల్గొన్నటువంటి కూటమి నాయకులకు జనసేన కార్యకర్తలకు నాయకులకు పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తున్నానని తెలిపాడు ఈ కార్యక్రమంలో లక్కిరెడ్డిపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ డాక్టర్ షఫీ నాయక్ , రాష్ట్ర ఫారెస్ట్ డెవలప్మెంట్ డైరెక్టర్ పెద్ద రెడ్డయ్య యాదవ్ తెలుగు యువత మండల అధ్యక్షుడు కొలిమి పకీరయ్య, జనసేన నాయకులు పప్పి రెడ్డి మహేశ్వర్ రెడ్డి, జనసేన రాజంపేట పార్లమెంట్ సీనియర్ నాయకులు రామ శ్రీనివాస్ గ, టిడిపి రాజంపేట పార్లమెంటు బిసి సెల్ స్టేట్ జనరల్ సెక్రెటరీ మల్లూరు సునీత, రాయచోటి జనసేన వీర మహిళ పద్మావతి, సుండుపల్లి జనసేన వీర మహిళ రెడ్డి రాణి, జనసేన యువ నాయకులు సురేష్, లక్కిరెడ్డిపల్లి ప్రచార టిడిపి ప్రచార కార్యదర్శి ఏ టు జెడ్ విశ్వం, టిడిపి యువ నాయకులు రౌతు శంకర్, కట్టమీద ఆంజనేయులు, జానకి డు ఆంజనేయులు, జానకిడు బాలు, సుబ్రహ్మణ్యం సాయి, చిరంజీవి మరియు పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్, జనసేన కార్యకర్తలు, కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# ఆరోగ్యశ్రీ, 108 సృష్టికర్త వైయస్ రాజశేఖర్ రెడ్డి ఘనంగా వైయస్సార్ 16వ వర్ధంతి వేడుకలు

**లక్కిరెడ్డిపల్లె జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 02**

ఆరోగ్యశ్రీ 108 సృష్టికర్త,పేద ప్రజల గుండెల్లో చెరగని ముద్ర దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అని అన్నమయ్య జిల్లా ఎంపీపీల సంఘం అధ్యక్షులు మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి అన్నారు. వైయస్సార్ 16వ వర్ధంతి సందర్భంగా మంగళవారం స్థానిక మూడు రోడ్ల కూడలి లోని వైయస్సార్ విగ్రహానికి గజ మాలలు వేసి నివాళులు అర్పించి , జోహార్ వైయస్ఆర్ , వైయస్సార్ అమర్ రహే అంటూ నినాదాలు చేస్తూ వైయస్సార్ ను స్మరించుకున్నారూ.ఈ సందర్భంగా సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ వైఎస్ఆర్ ప్రవేశపెట్టిన ఆరోగ్యశ్రీ, 108, 104, ఇళ్ల పంపిణీ, ఉచిత విద్యుత్, రైతు రుణ మాఫీ, ఫీజు రీయింబర్స్మెంట్ వంటి పథకాలు లక్షలాది ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాయని అన్నారు.నీటి ప్రాజెక్టుల పరంగా వైఎస్ఆర్ చేసిన కృషి అమోఘమని అన్నారు.

అర్హులందరికీ పక్కా గృహాలను అందించి పూరి గుడిసె లేకుండా చేసిన ఘనత మహానేత వైయస్సార్ కే దక్కుతుందన్నారు.

ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు సమరసింహారెడ్డి,సుబ్బరాయుడు, సర్పంచులు వెంకటనారాయణరెడ్డి, సిద్ధక నాగిరెడ్డి, గడ్డం కళ్యాణి ప్రభాకర్ రెడ్డి, కాలాడి జనార్దన్ రెడ్డి, రమణయ్య , చేంద్రాయుడు, ఉపసర్పంచ్ లు సంజీవరెడ్డి, రాజబాబు, చిన్నప్పా, ఎంపీటీసీ సభ్యులు దస్తగిరి లక్ష్మీనారాయణ, జగన్మోహన్ రెడ్డి, శంకర్ నాయుడు, మాజీ సుబ్బరాజు,సర్పంచ్ దుర్గయ్య,మైనార్టీ నాయకులు చాన్ బాషా, జాకీర్, బాబ్ జాన్ , సాహెబ్, ఇషాద్, తన్వి రహమద్ , ఇస్మాయిల్, మాజీ ఎంపీటీసీ రామ్మోహన్ శెట్టి, వైఎస్ఆర్సిపి నాయకులు దప్పేపల్లి రవిరెడ్డి, సహదేవరెడ్డి, తోపిరెడ్డి గోపాల్ రెడ్డి , బి ఎర్రగుడి మల్ రెడ్డి, సెల్వరాజ్, నారద, దిలీప్ రాజు, రాఘవ రెడ్డి,ప్రసాద్ రెడ్డి,బాలకృష్ణ రెడ్డి, వెంకట్రాంరెడ్డి ,చిన్న వెంకటరమణ, ఢిల్లీ విశ్వనాథరెడ్డి, నాగశేషా రెడ్డి, మహేష్కుమార్,గంగరాజ,వెంకటరమణ,రామకృష్ణ య్య, మధుసూదన్ రెడ్డి, హరినాధ రెడ్డి, శంకర్ రెడ్డి, ప్రతాప్, లక్ష్మీ రెడ్డి, పచ్చిపాల రంగారెడ్డి,





వెంకటరమణ, నరసింహులు, ప్రసాద్ రెడ్డి, సుదర్శన్ రాజు, గంగయ్య, ఓబులేసు,సుబ్బయ్య, సాయి, హరినాధ,రఘునాథ, నాగరాజ,రమణయ్య, విజయ్, శివనారాయ, ఒబయ్యా, ఓబులేసు, ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

# వాసవ్య మహిళా మండలి ఆధ్వర్యంలో గర్భధారణ సమయంలో సంరక్షణ & ప్రసవానంతర సంరక్షణ పై అవగాహన కార్యక్రమం తాజంగి,లంబసింగి పి. ఎచ్. సి. చింతపల్లి

**జనసముద్రంన్యూస్,తేది సెప్టెంబర్ 2**

చింతపల్లి : లంబసింగి, తాజంగి పి.హెచ్.సి లలో వాసవ్య మహిళా మండలి ఆధ్వర్యంలో గర్భధారణ సమయంలో సంరక్షణ & ప్రసవానంతర సంరక్షణ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీమతి సునీత గారు పాల్గొని గర్భధారణ సమయంలో సంరక్షణ & ప్రసవానంతర సంరక్షణ ప్రాముఖ్యతపై విలువైన సూచనలు చేశారు మరియు ప్రతి గర్భిణీ స్త్రీ నాలుగు సార్లు గర్భధారణ సమయంలో సంరక్షణ తనిఖీలు చేయించుకోవాలి, ప్రసవానంతర ఆరు వారాల వరకు ఆరోగ్య పర్యవేక్షణ తప్పనిసరి"అని చూచించరు.

ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా లంబసింగి డా. బి.దీనేష్ కుమార్ మరియు తాజంగి లిడా. జి భవాని గారు పాల్గొని గర్భధారణ సమయంలో సంరక్షణ & ప్రసవానంతర సంరక్షణ సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలు, సరైన పోషకాహారం, ఇమ్యూనైజేషన్, మరియు తల్లి-శిశు ఆరోగ్య రక్షణపై వివరించారు.

ఈ కార్యక్రమంలో వాసవ్య మహిళ మండలి ప్రాజెక్ట్ కో, ఆర్డినేటర్ సుబ్బారావు వి వి ఏం టీమ్, రెండుపి. ఎచ్.సి.ల,ఏ.ఎన్. ఎమ్.లు ఆశ వర్కర్లు పాల్గొన్నారు.



# వైఎస్ఆర్ 16వ వర్ధంతివేడుక కొయ్యురు మండలం నల్గొండ పంచాయతీలో



జనసముద్రం న్యూస్,తేది సెప్టెంబర్ 2

అల్లూరి జిల్లా కొయ్యూరు మండలం: నల్లగొండ పంచాయితీ గ్రామంలో ఈరోజు దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతినిఘనంగా వైసీపీ నాయకులు,కార్యకర్తలు నిర్వహించారు. దివంగత మహా నేత వైఎస్ రాజశేఖరరెడ్డి చేపట్టిన అనేక సంక్షేమ పథకాలు గురించి వివరించారు. ఆయన మరణించినా నేటికీ ప్రజల గుండెల్లో స్థిరస్థాయిగా బ్రతికే ఉన్నారని పలువురు వక్తలు కొనియాడారు. కొయ్యూరు మండల పార్టీ అధ్యక్షుడు బిడిజన అప్పారావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎంపిపి రమేష్ బాబు, జెడ్పీటీసీ వారా నూకరాజు, యువజన విభాగం రాష్ట్ర జాయింట్ సెక్రటరీ అచ్యుత్, వైస్ ఎంపిపిలు అప్పన వెంకటరమణ, అంబటి నూకలమ్మ, మాజీ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ జైతి రాజులమ్మసర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు ముసిలినాయుడు,జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ నీలాపు సూరిబాబు, సుమర్ల సూరిబాబు,పొట్టిక పోతురాజు,మండల ఉపాధ్యక్షులు నర్సి కృష్ణ, సోషల్ మీడియా అలాగే మండల ఎగ్జిక్యూటివ్ మెంబర్ గాడి అచ్చిరాజు, శరభన్నపాలెం సర్పంచ్ సత్యనారాయణ, దివ్యాంగుల జిల్లా సెక్రటరీ వెంకటేష్, పెట్ల గాంధీ,రాంమూర్తి,వారా నూకరాజు (పండు), మూలపేట పీసా ఉపాధ్యక్షులు దేపూరి రాజుబాబు,తిరుపతి,కన్నయ్య, బిత్తరి కళ్యాణం,బుక్క చంటిబాబు, వైయస్సార్ సిపి సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు,తదితరులు అందరు పాల్గని ఈ కార్యక్రమం విజయవంతం చేసారు.

# ఘనంగా వైయస్సార్ 16వ వర్ధంతి

జనసముద్రం న్యూస్, మదనపల్లి, సెప్టెంబర్ 2:

మండలంలోని తట్టివారి పల్లి నందుగల వైయస్సార్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు జోహార్ వైయస్ఆర్ అంటూ నినాదాలు చేశారు. ముఖ్యమంత్రిగా వైయస్సార్ అందించిన సంక్షేమ పథకాలు ఉమ్మడి రాష్ట్రంలో ప్రతి ఇంటికి అందాయని ఆయన ప్రతి గుండెలో చిరస్థాయిగా నిలిచిపోయాడని అన్నారు.

ఈ కార్యక్రమంలో మదనపల్లి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త
నిసార్ అహ్మద్ , మదనపల్లి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ దేశాయ్ తిప్పారెడ్డి , మాజీ ఎమ్మెల్సీ బి నరేష్ కుమార్ రెడ్డి , మాజీ ఏపీఎండీసీ చైర్మన్ షమీం అస్లాం , మదనపల్లి మున్సిపల్ చైర్మన్ మనూజ కిరణ్ రెడ్డి , వైసిపి నాయకురాలు మనిషా రెడ్డి , వైస్ చైర్మన్ జింక చలపతి , మదనపల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ శ్రీ తట్టి శ్రీనివాసులు రెడ్డి , మదనపల్లి నియోజకవర్గ జడ్పీటీసీలు
ఎంపిటీసీలు,మదనపల్లి మున్సిపల్ కౌన్సిలర్లు, సర్పంచులు, మరియు తట్టి వారి పల్లి మాజీ సర్పంచ్ సిద్ధల వేమారెడ్డి , వైసిపి నాయకులు తట్టి నాగరాజు రెడ్డి , అంగిశెట్టిపల్లి సర్పంచ్ శరత్ రెడ్డి ,తట్టి హరికృష్ణ రెడ్డి గారు, సిద్ధల విశ్వనాథ రెడ్డి , తట్టి మోహన్ రెడ్డి , తట్టి ఉత్తమ రెడ్డి , పుంగనూరు కృష్ణారెడ్డి , పుంగనూరు రెడ్డి శేఖర్ రెడ్డి , కొత్తపల్లి మహేష్ బాబు, కౌన్సిలర్ ఈశ్వర్ నాయక్ , మల్లికార్జున్ రెడ్డి , కొత్తండ్ల హబీబ్ , నూర్ మహమ్మద్ , మదనపల్లి మార్కెట్ కమిటీ మాజీ



డైరెక్టర్. మాధవ రెడ్డి , పవన్ తేజ , సాంబశివారెడ్డి , ఆవుల సోమశేఖర్ రెడ్డి ,
నియోజకవర్గ వైసిపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చినారు.
ఈ కార్యక్రమంలో తట్టి వారి పల్లి గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

# జీలుగుమిల్లి కేంద్రంలో జనసేన పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

జన సముద్రం న్యూస్ పోలవరం ప్రతినిధి

ఏలూరు జిల్లా జిలుగుమిల్లి మండల కేంద్రంలో ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ప్రత్యేకంగా పాల్గొని కేక్ కట్ చేసి అభిమానులతో కలిసి ఆనందం పంచుకున్నారు.
అనంతరం ఎమ్మెల్యే ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి, అక్కడి రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ %-% "ప్రజల ఆశీస్సులు, పవన్ కళ్యాణ్ మార్గదర్శకం మనందరికీ శక్తి, స్ఫూర్తిని ఇస్తాయి. ప్రజాసేవే మా లక్ష్యం" అని పేర్కొన్నారు.
ఈ వేడుకలో జనసేన నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు విస్తృతంగా పాల్గొని పుట్టినరోజు వేడుకలను



విజయవంతం చేశారు.
ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా కార్యదర్శి గడ్డ మనగు రవికుమార్, మండల అధ్యక్షులు పసుపులేటి



రాము, టిడిపి మండల అధ్యక్షులు సుంకవెల్లి సాయి, జనసేన సీనియర్ నాయకులు చిర్రి శ్రీనివాస్, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# అయ్యప్పస్వామి" ఆలయ నిర్మాణానికి టీడీపీ రాష్ట్ర కార్యదర్శి,జిసీసీ మాజీ చైర్మన్ ప్రసాద్ భరోసా



కొయ్యూరుజనసముద్రం న్యూస్.తేది సెప్టెంబర్ 2

కొయ్యురుఅల్లూరి జిల్లా లో "మల్లెపూల చదును" అటవీ ప్రాంతంలో చేపట్టనున్న అయ్యప్ప స్వామి ఆలయ నిర్మాణానికి తనవంతు సహాయ సహకారాలు అందచేస్తానని టీడీపీ నాయకులు, జీసీసీమాజీచైర్మన్ ఎంవివి ప్రసాద్ భరోసా ఇచ్చారు. మండల కేంద్రం కొయ్యూరులో ప్రసిద్ధిగాంచిన శ్రీ భ్రమరాంబికా సమేత మల్లికార్జున స్వామి ఆలయ సమీపంలో గల ప్రాచీనమైన మల్లెపూల చదును ప్రాంతంలో అయ్యప్ప స్వామి ఆలయ నిర్మాణానికి మల్లికార్జున స్వామి ఆలయ అర్చకులు నాగసాయి శర్మ ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి సేవా సంఘం సభ్యులు సంకల్పించారు. దీనితో ఆలయ నిర్మాణానికి సలహా సూచనలతో పాటు పెద్దల సహాయ సహకారాలు కోరుతూ విషయాన్ని టిడిపి రాష్ట్ర కార్యదర్శి,జిసిసి మాజీ చైర్మన్, మల్లికార్జున స్వామి ఆలయ ధర్మకర్త ఎంవివి ప్రసాద్, స్థానిక సర్పంచ్ మాకాడ బాలరాజుల దృష్టికి తీసుకువెళ్తూ ఆలయ నిర్మాణ వివరాలను వారికి వివరించేందుకు సభ్యులంతా మర్యాదపూర్వకంగా వారిని కలిశారు. ఈ సందర్భంగా సేవా సంఘం సభ్యులు ఆలయ నిర్మాణ ప్రణాళికలను వివరిస్తూ ఎంతో ప్రాచుర్యం గల అటవీ ప్రాంతంలో ఉన్న మల్లెపూల చదును ప్రాంతం కేరళ శబరిమల గిరుల వాతావరణాన్ని పోలి ఉండడంతో ఈ ప్రాంతంలో అయ్యప్ప స్వామి ఆలయం నిర్మించాలని సంకల్పించినట్లు తెలిపారు. ఆలయ గర్భగుడి, మండపం, గోపురం, అన్న ప్రసాద భవనం వంటి వివిధ సౌకర్యాలతో
నిర్మించబోయే ఆలయానికి సుమారు రెండున్నర కోట్లమేర అవసరమని అంచనా వేసినట్లు తెలిపారు. అలాగే నిర్మించబోయే ఆలయానికి చేరుకునేందుకు వీలుగా సుమారు మూడు కిలోమీటర్ల మేర అటవీ ప్రాంతం గుండా రహదారి నిర్మాణం విద్యుత్ సరఫరా తదితర సౌకర్యాలు త్రాగునీరు వంటి ప్రధాన అంశాలపై వారితో చర్చించారు. ఆలయ నిర్మాణవిషయమై స్పందించిన ప్రసాద్ మాట్లాడుతూ ఈ ప్రాంతంలో అయ్యప్ప స్వామి ఆలయ నిర్మాణ యోచన అభినందనీయమన్నారు.
ఈ విషయమై తన వంతు పూర్తి సహాయ సహకారాలు అందించడంతోపాటు రహదారి నిర్మాణం విద్యుత్ సదుపాయం తదితర విషయాల ఆవశ్యకతను ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకెళ్లి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వామి సేవా సంఘం సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

# నెహ్రు నగర్ నందు తడి చెత్త పొడి చెత్త,ఐ వి ఆర్ కాల్ పై అవగాహన కార్యక్రమం

లక్కిరెడ్డిపల్లె జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 2

లక్కిరెడ్డిపల్లి మండలం మద్దిరేవుల గ్రామం నెహ్రూ నగర్ నందు రాత్రి 7 గంటల సమయంలో సచివాలయం సిబ్బంది ఆధ్వర్యంలో ప్రజలకు తడి చెత్త పొడి చెత్త పై ఐవిఆర్ కాల్ పైన అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ రజిని రెడ్డి, పంచాయతీ కార్యదర్శి సిరి బాబు మాట్లాడుతూ మీ ఇళ్లలో నుంచి వచ్చేటటువంటి చెత్తలో రెండు రకాలు ఉంటాయని కుళ్లిపోయిన పండ్లు పండ్ల తొక్కలు కాగితాలు, కూలిపోయిన గడ్డి ఇలాంటివన్నీ తడి చెత్త కిందికి వస్తాయని ప్లాస్టిక్ కవర్లు ప్లాస్టిక్ పేపర్లు, ప్లాస్టిక్ బిందెలు పెద్ద పెద్ద చెక్కలు భూమిలో కరగనటువంటివి పొడి చెత్తకి ఉంటాయని తెలియజేశారు ఇలాంటి రెండింటిని ఇలాంటి రెండు రకాల చెత్తలను పల్లెకే వచ్చేసి మీ ఇంటి దగ్గరికి చెత్తను సేకరిస్తున్నారా లేదా అని ప్రజలను అడిగి తెలుసుకున్నారు వారానికి కనీసం





రెండుసార్లైనా రావాలని తెలియజేశారు అక్కడఉన్న ప్రజలు కూడా మా ఇంటి వద్దకే వచ్చి సేకరిస్తున్నారు అని తెలియజేశారు ఉపాధి హామీ, వెలుగు డ్వాక్రా సంఘాల మహిళలకు కార్యకర్తలకు ఐ.వి.ఆర్ కాలనేటటువంటిది మీ సెల్ ఫోన్ కు నిక్షిప్తం చేసిన ఒక సమాచారం ప్రతి నెల 7వ తేదీ నుంచి 12వ తేదీ లోపల వస్తాదని తెలియజేశారు చెత్త గురించి అడిగితే సేకరిస్తున్నట్లయితే ఒకటి నొక్కండి సేకరించకుండా ఉన్నట్లయితే రెండు నొక్కండి అని తెలియజేశారు మన మా పర్యవేక్షణలో వారానికి రెండు నుంచి మూడుసార్లు చెత్తను సేకరిస్తున్నారు కాబట్టి మీరు తప్పకుండా ఒకటి నొక్కలని సూచించారు ప్రభుత్వం చేపట్టినటువంటి ప్రతి కార్యక్రమం పైన కూడా మీకు ఇలా ఫోన్ కు కాల్స్ వస్తాయి అని తెలియజేశారు ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీలు రజనీష్ రెడ్డి వేణు పంచాయతీ కార్యదర్శి సిరిబాబు డిజిటల్ అసిస్టెంట్ జిలాన్ భాష సర్వేయర్ సందీప్ ఏఎన్ఎం విజయ మహిళా పోలీస్ నందిని అంగన్వాడి టీచర్ గంటా లక్ష్మీదేవి కట్టమీద ఆంజనేయులు గంట సుదర్శన్, చిన్నప్ప జానకిశివయ్య,,హరినాథ్,బాలు నాగార్జున సుబ్బక్క అరుణమ్మ, శివమ్మ ఊరి ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిన డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 16 వ వర్ధంతి.



జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా
సెప్టెంబర్ 2 ద్వారకాతిరుమల ప్రతినిధి.

దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి 16 వ వర్ధంతి సందర్భంగా ద్వారకాతిరుమల లో మంగళవారం నాడు ఉగాది మండపం సెంటర్ వద్ద వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన రాష్ట్ర మాజీ హోం మంత్రి మరియు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ క్రమశిక్షణ కమిటీ మెంబర్ తానేటి వనిత ఆమె మాట్లాడుతూ రైతు సంక్షేమానికి మార్గదర్శిగా, ఆరోగ్యశ్రీ, జల యజ్ఞం వంటి పథకాల ద్వారా ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిన జనం గుండెల్లో శాశ్వతంగా ముద్ర వేసుకున్న మహానుభావుడు డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో పాల్గొన్న వైసిపి రాష్ట్ర యువజన విభాగ సంయుక్త కార్యదర్శి పెద్దిరెడ్డి జ్యోతి శ్రీనివాస్ ,ఎంపిటిసి రుద్ర సూర్యకళ, వెంకట శివాజీ ,మండల యూత్ అధ్యక్షుడు పెద్దిరెడ్డి నాగేశ్వరరావు ,పార్టీ ప్రెసిడెంట్ అచ్యుతఏసుబాబు ,సీనియర్ నాయకులు ఉక్కుర్తి వెంకటరావు ,చిలుకూరు చంద్రశేఖర రావు ,చెన్నూరు
రామకృష్ణ,దూలపల్లిప్రసాద్ ,చిలుకూరి నాగసుబ్రమణ్యం, మానుకొండ సుబ్బారావు, అంబటి చిన్న,మానుకొండ కన్నయ్య మరియు ఒక మండల గ్రామ నాయకులు ,ఎంపీటీసీలు సర్పంచులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ గృహకల్పనలో ఆగిన బిల్లులను విడుదల చేయాలని విద్యాశాఖ మంత్రిని కలిసిన నొక్కు సింహాచలం.



కొయ్యూరు జనసముద్రం న్యూస్.తేది సెప్టెంబర్ 2:

అల్లూరి జిల్లా, కొయ్యూరు మండలానికి చెందిన తెలుగుదేశం పార్టీ (టీడీపీ) సీనియర్ నాయకులు నొక్కు సింహాచలం, 2014-19 సంవత్సరాలలో ఆగిపోయిన ఎన్టీఆర్ గృహకల్పన పథకానికి సంబంధించి పెండింగ్‌లో ఉన్న బిల్లులను విడుదల చేయాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా నారా లోకేష్ సానుకూలంగా స్పందించినట్లు నొక్కు సింహాచలం తెలియజేశారు. మండలంలో ఎంతో మంది బిల్లులు విడుదల కాక ఇప్పటికి చాలామంది గృహాలు పూర్తిగా నిర్మించుకోలేదని తెలియజేసారు. కనుక ప్రభుత్వం సత్వరమే స్పందించి బిల్లులు విడుదల చేయాలని,గృహ లబ్దిదారులకు ఆదుకోవాలని తెలియజేసారు.

# తిమ్మాపురం లో స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ



జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా సెప్టెంబర్ 2 ద్వారకాతిరుమల ప్రతినిధి.

ద్వారకాతిరుమల మండలంలో అన్ని గ్రామాలలో స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ కార్యక్రమం కూటమి నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు .ఇందులో భాగంగా ద్వారకా తిరుమల మండలం తిమ్మాపురం గ్రామంలో కుటమి ప్రభుత్వం ఏర్పాటుచేసిన ఎటువంటి రాజకీయ నాయకులు రంగులు ఫోటోలు లేని పూర్తి పారదర్శక, ప్రభుత్వ చిహ్నంతో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ, కార్యక్రమం ఘనంగా నిర్వహించారు , ఈ కార్యక్రమంలో గ్రామ ఎంపీటీసీ సభ్యులు కోయిలమూడి వెంకట సరిత రామ్మోహన్ రావు , మండల రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షులు తిమ్మాపురం గ్రామం రేషన్ డీలర్ , వాసిరెడ్డి నరసింహారావు , గ్రామ పార్టీ అధ్యక్షులు ఘంట శ్రీనివాసరావు ,సచివాలయ డిజిటల్ అసిస్టెంట్ ,నాయకులు, ఏపూరికిషోర్ ,గరిమెళ్ళ నరసింహరావు ,ఘంట బుల్లియా ,తదితరులు పాల్గొన్నారు.

# సారధ్యం కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

## భారతీయ జనతా పార్టీ ఏలూరు జిల్లా ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షులు చిటికిన రమేష్.



జనసముద్రం న్యూస్ కొయ్యలగూడెం మండల రిపోర్టర్ ఈ.మనోహర్, సెప్టెంబర్ 02,

నే డు ఏలూరు జిల్లా కేంద్రం లో భారతీయ జనతా పార్టీ ఏలూరు జిల్లా ఆధ్వర్యం లో నిర్వహించ తలపెట్టిన సారధ్యం కార్యక్రమానికి జిల్లాలోని ప్రతి నాయకులు కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని రమేష్ కోరారు నేడు ఉదయం 8:30 గంటలనుండి ఏలూరు పాత బస్టాండ్ వద్దనుండి సారధ్యం యాత్ర ప్రారంభం అవుతుందని మినీ బైపాస్ వరకు ర్యాలీ జరుగుతుందని అనంతరం మినీ బైపాస్ రోడ్డులోని ఏర్పాటు చేసిన సభావేదిక వద్దకు అందరూ చేరుకోవాలి అని అన్నారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా రాష్ట్ర అధ్యక్షులు పి వి ఎన్ మాధవ్ తో పాటుగా రాష్ట్ర ఉపాధ్యక్షులు గారపాటి సీతారామాంజనేయ చౌదరి బొల్లిన నిర్మల కిషోర్ శరణాల మాలతి రాణి లతో పాటుగా రాష్ట్ర జిల్లా నాయకత్వం పార్టీ పెద్దలు హాజరవుతున్నారు అని తెలిపారు.

# ద్వారకాతిరుమల లో స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ.



జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా సెప్టెంబర్ 2 ద్వారకాతిరుమల ప్రతినిధి.

ద్వారకాతిరుమల లో ప్రతిష్టాత్మకంగా ఏర్పాటుచేసిన, మంగళవారం నాడు స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ కార్యక్రమం జరిగింది. కూటమి నాయకులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఎటువంటి రాజకీయ నాయకులు రంగులు ఫోటోలు లేని పూర్తి పారదర్శక ప్రభుత్వ చిహ్నంతో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు మోగతడకల శ్రీనివాసరావు , మండల తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి మట్టపర్తి రూపేష్ కుమార్ , గ్రామ పంచాయతీ సర్పంచ్ కుంటం స్వర్ణలత,గ్రామటిడిపి పార్టీ అధ్యక్షులు పాకనాటి శేషు బాబు , గ్రామ బిజెపి పార్టీ అధ్యక్షులు మెట్టపల్లి మాణిక్యాలరావు , గ్రామ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి అందుగుల రాములు ,పార్టీ యువ నాయకులు మొగతడకల ఓం ప్రకాష్ , స్థానిక కుటమి నాయకులు, పాల్గొన్నారు.

# విఘ్నాలను తొలగించే వినాయకుడి ఆశీస్సులు ప్రజలందరికీ చేకూరాలి,

## ఒంటిమిట్ట కోదండరామ స్వాములవారి గుడి దగ్గర గణనాథుని దర్శించుకున్న రాజంపేట అసెంబ్లీ నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ చమర్తి.





ఒంటిమిట్ట జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 2

ఒంటిమిట్ట మండలం శ్రీ కోదండరామ స్వాములవారి దేవాలయం దగ్గర ఒంటిమిట్ట ప్రజలు ఏర్పాటుచేసిన విఘ్నేశ్వర స్వామిని మంగళవారందర్శించుకుని ప్రత్యేక పూజలు అభిషేకాలు చేయించిన రాజంపేట నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు గారు. అంతేకాకుండా ఆయన మాట్లాడుతూ ఒంటిమిట్ట ప్రజలకు విఘ్నాలను తొలగించి ఆ వినాయకుడి ఆశీస్సులు ప్రజలందరికీ చేకూరాలని అలాగే వర్షాలు సమృద్ధిగా కురిసి పాడిపంటలు బాగా పండాలని ఆయన ఆకాంక్షించారు. అంతేకాకుండా అక్కడ ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో తెలుగు తమ్ముళ్లతో కలిసి ఆయన పాల్గొనడం జరిగినది.
ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఒంటిమిట్ట వినాయక మండపం కమిటీ సభ్యులు, తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు జడ్పిటిసి ముద్దుకృష్ణారెడ్డి ఎస్వీ రమణ నల్ల గొండు వెంకటసుబ్బారెడ్డి పత్తి సుబ్బరాయుడు డాక్టర్ కృష్ణ శ్రీహరి కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram

## యర్రగుంట వాసి సమాజ సేవకుడు జయన్నకు ఆహ్వానం



**కుందుర్పి, సెప్టెంబర్ 02 జనసముద్రం న్యూస్:**
కుందుర్పి మండల పరిధిలోని యర్రగుంట గ్రామ వాసైన గుంతకల్లు గవర్నమెంట్ డిగ్రీ కళాశాల లో ,బిఓసి బోర్డ్ ఆఫ్ స్టడీస్ మీటింగ్ కు జయన్న కు ఆహ్వానం పలికినారు.
గుంతకల్లు పట్టణంలో గవర్నమెంట్ డిగ్రీ కళాశాల లో జరుగుతున్న బోర్డు ఆఫ్ స్టడీస్ మీటింగ్ కు యువశక్తి కంప్యూటర్ శిక్షణ సంస్థ డైరెక్టర్ టి.జయన్న ను మ్యాథ్స్ డిపార్ట్మెంట్ హెడ్ హుస్సేనయ్య ఆహ్వానించారు.అందులో భాగంగా ఇండస్ట్రీయల్ తరుపున జయన్న ఆన్లైన్ లో గూగుల్ మీట్ లో హాజరయ్యారు.
ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, హుస్సేనయ్య, శివప్రసాద్,తిమ్మప్ప, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అత్తింటి వేదింపులు భరించలేక నవవధువు ఆత్మహత్య



**జనసముద్రం న్యూస్, చిన్నశంకరంపేట మండలం, సెప్టెంబర్ 2, మెదక్ జిల్లా**
మండల కేంద్రానికి చెందిన రాధిక(19) నెల రోజుల క్రితం చిన్నశంకరంపేటపట్టణానికి చెందిన కుమార్ తో కులచరం ప్రకారం వివాహం జరిగింది. పెళ్లయిన వారం రోజుల నుండి కుమార్ రాధిక ను మానసికంగా, శరీరకంగా వేధించడం మొదలుపెట్టాడు. విషయం తెలుసుకున్న కుల పెద్దలు సర్ది చెప్పగా కుమార్ లో ఎలాంటి మార్పు రాలేదు. భర్త వేధింపులు ఎక్కువ కాగా తట్టుకోలేక జీవితంపై విరక్తి చెంది మంగళవారం రోజు మధ్యాహ్నం 12.30గంటలకు ఇంట్లో ఎవరు లేని సమయంలో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. మృతిరాలి అమ్మమ్మ లక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ నారాయణ గౌడ్ తెలిపారు.

## వివిధ గణపతి మండపాలను దర్శించుకున్న పోత్నక్ ప్రమోద్ కుమార్





**జనసముద్రం న్యూస్,యాదాద్రి భువనగిరి జిల్లా:**
భువనగిరి పట్టణంలోని వివిధ వినాయక మండపాలలో ఫ్రెండ్స్‌యూత్ బహార్ పేట్ సూర్య యూత్ అసోసియేషన్, లంబోదర యూత్ హౌసింగ్ బోర్డ్ వివిధ కాలనీలో ఏర్పాటుచేసిన గణనాథులను పీసీసీ ప్రధాన కార్యదర్శి పోత్నాక్‌ప్రమోద్ కుమార్ దర్శనం విచ్చేసిన ఆహ్వానించి శాల్వాతో సన్మానించిన వేణు నాకోటి రమేష్ కమిటి సభ్యులు.వెంట నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ విగ్రహాల నిమజ్జన ఏర్పాట్లు పరిశీలన



**చొప్పదండి(జనసముద్రం న్యూస్) సెప్టెంబర్ 2:**
చొప్పదండిలోని ఎస్ఆర్ఎస్పి కెనాల్ నవోదయ సమీపంలో గల కెనాల్ ర్యాంప్ వద్ద ఉన్న గణేష్ విగ్రహాల నిమజ్జన కేంద్రాన్ని ఎస్సై నరేష్ రెడ్డి స్థానిక అధికారులు మున్సిపల్ కమిషనర్, డిఈ ఇరిగేషన్, డిప్యూటీ తహశీల్దార్,ఆరోగ్యఅధికారి,అగ్నిమాపకకేంద్రంసిబ్బందితో కలిసి సందర్శించి, నిమజ్జన కేంద్రాన్ని పరిశీలించి నిమజ్జన ఏర్పాట్ల గురించి చర్చించారు. తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

## వినాయక నిమగ్న సందర్భంగా గోదావరి నీ పరిశీలించిన తాసిల్దార్ ఎమ్మార్వో ఎస్సై





**జనసముద్రం ప్రతినిధి జన్నారం మండలం సెప్టెంబర్ 2**
మంగళవారం రోజున జన్నారం మండలంలోని వివిధ గ్రామపంచాయతీలలో వినాయక నిమగ్నం జరిగే సందర్భంగా గోదావరి నీ వాగులను పరిశీలించిన జన్నారం మండల తాసిల్దార్ రాజ మనోహర్ రెడ్డి ఎంపీడీవో ఉమర్ షరీఫ్ పోలీస్ ఎస్ఐ గొల్లపల్లి అనూష . మరో మూడు రోజులలో జరిగే వినాయక నిమగ్నం సందర్భంగా అన్ని గ్రామాలలో ఉన్న వినాయకులు గోదావరి నదికి వాగులలో నిమగ్నం అవుతాయని భావించిన వారు ముందుగానే పరిశీలించారు వినాయక నిమగ్నం రోజు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని గోదావరి నది వద్ద వాగుల వద్ద నిమగ్నం రోజు గజ ఈతగాళ్లను అప్రమత్తంగా ఉంచాలని కోరారు గ్రామాలలో ఉన్న వినాయకుల నిమగ్నం రోజు చిన్నపిల్లలను గోదావరి నది వద్దకు వాగుల వద్దకు తీసుకుపోవద్దని పెద్దలే జాగ్రత్తగా వినక నిమగ్నంలో పాల్గొనాలని డీ జే లు పెట్టరాదని మద్యం సేవించకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఏదైనా అవాంఛనీయ సంఘటనలు జరుగుతే కఠిన చర్యలు తప్పవని ఆయా గ్రామాలలో ఉన్న పంచాయతీ సెక్రేట్రీలు గ్రామాలలో పర్యవేక్షించి ముందస్తు చర్యలు తీసుకోవాలని వారు అన్నారు

## రాజశేఖర్ రెడ్డి వర్ధంతి తన పాలనలో ప్రతి కుటుంబానికి భరోసా ఇచ్చిన దార్శనికుడు వైయస్ రాజశేఖర్ రెడ్డి



**చేవెళ్ల నియోజకవర్గం షాబాద్ మండలం జనసముద్రం న్యూస్ (సెప్టెంబర్ 02)**
ఈరోజు వైయస్ రాజశేఖర్ రెడ్డి గారి వర్ధంతి సందర్భంగా షాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రాజశేఖర్ రెడ్డి గారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి గారు.
ఈ కార్యక్రమంలో గుడిమల్కాపూర్ మార్కెట్ వైస్ చైర్మన్ కావలి చంద్రశేఖర్, మాజీ ఎంపిటిసి గుండాల అశోక్, మాజీ సర్పంచ్లు జనార్దన్ రెడ్డి,ఖాజా మియా పటేల్, మహేందర్ గౌడ్, నర్సింలు, రవీందర్ నాయక్ నాయకులు ప్రభాకర్ రెడ్డి, సంజీవరెడ్డి, కిషోర్,గౌరీ, రఫిక్,రాహుల్, మాధవరెడ్డి, యాదయ్య, రాఘవేందర్, శ్రీనివాస్ రెడ్డి, సూర్య, శేఖర్, శ్రీనివాస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆర్ అండ్ బి శాఖ మంత్రి వర్యులు శ్రీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్



**జనసముద్రం న్యూస్ సెప్టెంబర్. 2. నల్గొండ జిల్లా. దేవరకొండ**
దేవరకొండ నియోజక వర్గంలోని పలు బీటీ రోడ్లు అంతర్గత రోడ్లు మరియు ఇతర అభివృద్ధి పనులను మంజూరు చేయుట కొరకై నేడు హైదరాబాద్ లోని మినిస్టర్స్ క్వార్టర్స్ లో గౌరవ ఆర్ అండ్ బి శాఖ మరియు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి వర్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ వారితో పాటు దేవరకొండ మాజీ జడ్పీటీసీ మారుపాకల అరుణ సురేష్ గౌడ్, యువ నాయకులు ముచ్చర్ల శ్రీకాంత్ యాదవ్ పాల్గొన్నారు.

## బీఈడీ కళాశాలలో బోధన బోధ నేతర సిబ్బందిని సబ్ కమిటీలు చేర్చాలి

- రోడ్ల మరమ్మతులకు త్వరలో నిధులు చేకూర్చాలి
- సీఎం రేవంత్ రెడ్డి ని కలిసి వినతి పత్రం అందజేసిన ఖానాపూర్ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్

**ఖానాపూర్ నియోజక వర్గం**
**జన సముద్రం న్యూస్ సెప్టెంబర్ 02**
ఇటీవలకురిసిన భారీ వర్షాలకు నియోజకవర్గంలోని పలు రోడ్లు కోతకు గురయ్యాయని వాటితో పాటు పలువురు రైతుల పంటలు నీట మునిగాయని పంటలు నష్టపోయిన రైతులకు నష్టపరిహారం త్వరలో చెల్లించేలా ప్రత్యేక చొరవ చూపాలని ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ సీఎం రేవంత్ రెడ్డిని కోరడం జరిగింది.
హైదరాబాదులో సీఎం క్యాంప్ కార్యాలయంలో మంత్రి సీతక్క ,భద్రాచలం ఎమ్మెల్యేతో కలిసి సీఎం రేవంత్ రెడ్డిని కలిశారు.



ఉట్నూర్ భద్రాచలంలోని బిఈడి కళాశాలలో బోధన బోధనేతర సిబ్బందిని సబ్ కమిటీలో చేర్చే విధంగా చర్యలు తీసుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి ని కోరారనీ ఎమ్మెల్యే పేర్కొన్నారు. బీఈడీ కళాశాల బోధన బోధనేతర సిబ్బందినీ సబ్ కమిటీలో చేర్చడంతో పాటు ఇటీవల కురిసిన భారీ వర్షాలకు రైతులసాగు చేస్తున్న పంటలు నీటిమట్టమయ్యాయని వెంటనేరైతులను ఆదుకునేలా చర్యలు తీసుకోవాలని కోరారు. నియోజకవర్గానికి ప్రత్యేక ఇందిరమ్మ ఇండ్లనుమంజూరు చేయాలని కోరారు.
నియోజకవర్గంలో పలుచోట్ల రోడ్లు కోతకు గురయ్యాయని దాంతో ప్రజలు వేరే గ్రామాలకు వెళ్లలేక ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు, త్వరగా రైతులకు నష్టపరిహారం మరియు రోడ్డు మరమ్మత్తులకు నిధులు కేటాయించాలని వినతిపత్రం సమర్పించారు. ఎమ్మెల్యేలతో సీఎం మాట్లాడుతూ త్వరలోనే మీ సమస్యలు పరిష్కారం అయ్యేలా రైతులకు నష్టపరిహారం తో పాటు రోడ్ల మరమ్మత్తులకు కావలసిన నిధులు కేటాయిస్తారని హామీ ఇచ్చినట్టు ఎమ్మెల్యే తెలిపారు. రేవంత్ రెడ్డి ఇలా సానుకూలంగా స్పందించడం హర్షనీయం అని శాసనసభ్యులు అన్నారు.

## ప్రజా సమస్యలపై తనవంతుగా కృషి చేస్తున్న యువ నాయకుడు పెరుమాండ్ల సురేష్

**వెల్దండ,సెప్టెంబర్,02(జనసముద్రం న్యూస్)**
తలకొండపల్లి మండల కేంద్రంలోని 1వ వార్డు మరియు పలు కాలనీలలో వీధి దీపాలు వెలగడం లేవు లైట్ల కొరతతో ఇబ్బంది పడుతున్న కాలనీవాసులు అంటూ గ్రామపంచాయతీ సిబ్బంది పట్టించుకోవడంలేదనే ప్రజల విజ్ఞప్తి మేరకు తలకొండపల్లి యువ నాయకుడు పెరుమాండ్ల సురేష్ చొరవ తీసుకొని ఆ యొక్క సమస్య పైన దృష్టిసారించిసంబంధిత అధికారి గ్రామపంచాయతీ సెక్రటరీ తో ఫోన్లో మాట్లాడి వర్షాకాలం దృష్ట చీకట్లోపాములు,తేలు,దోమలువంటిప్రమాదకరమైన విష సర్పాలు రావడంతో ప్రజలు భయాలోనందనకు గురి కావడం జరుగుతుంది కావున కాలనీల ప్రజలను చీకట్ల నుండి ముక్తి చేసి కాలనీలలో వెలుగులు నింపేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తూ ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడాలని సామాజిక మాధ్యమం ద్వారా విషయాన్నీ సెక్రటరీకి తెలియజేసి వీలైనంత త్వరగా సమస్యను క్లియర్ చెయ్యాలని కోరడంతో... సానుకూలంగా వెంబడే స్పందించిన పంచాయతీ సెక్రెటరీ కావలసిన వీధిలైట్లను కొనుగోలు చేసి గ్రామపంచాయతీ సిబ్బంది సిద్ధం చేయడం జరిగింది కానీ వర్షాకాలం రిత్యా వర్షాలు పడడంతో స్తంభాలు ఎక్కి లైట్లు వేయడానికి వీలు కాలేదు అని తెలియాజేసిన పంచాయతీ సెక్రెటరీ స్పందన మేరకు సంబంధిత ఎలక్ట్రిషన్ వాసుతో మాట్లాడి పండుగల దృష్ట ప్రజల ఇబ్బంది మేరకు వీధిలైట్లను వేయాలనితలకొండపల్లియువనాయకుడుపెరుమాండ్ల సురేష్ ఎలక్ట్రిషన్ వాసుని కోరడంతో తక్షణమే స్పందించి వర్షాన్ని సైతం లెక్కచేయకుండా వీధిలైట్లను వెయ్యడం జరిగింది ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో కూడా స్పందించి కాలనీలలో వెలుగులు నింపుటకై కృషిచేసిన గ్రామ పంచాయతీ సెక్రెటరీ వారి సిబ్బందికి మరియు ఎలక్ట్రిషన్ వాసుకి ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలియజేసిన యువ నాయకుడుపెరుమాండ్ల సురేష్ గారిని తలకొండపల్లి



మండల ప్రజలు తమ ఇబ్బందులను గుర్తించి మౌలిక సదుపాయాల కల్పనకు తనవంతుగా కృషి చేస్తున్నతలకొండపల్లియువ నాయకుడు పెరుమాండ్ల సురేష్ కి ప్రత్యేకంగా అభినందిస్తూ ధన్యవాదాలు తెలియజేశారు.

## కిసాన్ నగర్ వినాయక వద్ద అన్నదానం పాల్గొన్న జిల్లా కలెక్టర్

## కిసాన్ నగర్ వినాయక మండపం దగ్గర ఘనంగా సన్మానం...

**యాదాద్రి భువనగిరి జిల్లా జనసముద్రం ప్రతినిధి:**
భువనగిరి పట్టణంలోని కిసాన్ యూత్ వినాయక మండపం దగ్గర యాదాద్రి జిల్లా గ్రంథాలయ చైర్మన్ అవేజ్ చిస్తి ఆధ్వర్యంలో అన్న అన్నప్రసాదం నిర్వహించారు.ఈ కార్యక్రమం లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ హనుమంతరావు. డిసిపి అక్షాంష్ యాదవ్ జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కుల మతాలకు అతీతంగా . హిందూ ముస్లిం భాయి భాయి అనే విధంగా గత 15 సంవత్సరాల నుంచి గ్రంథాలయ చైర్మన్ అవేస్ చిస్తి ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించడం ఆనందదాయకం అన్నారు. 15 సంవత్సరాల నుంచి మట్టి వినాయకుని పెట్టి పర్యావరణకాపాడేవిధంగా చేస్తున్నారని అదేవిధంగా అందరూ కూడా మట్టి వినాయకుడిని పెట్టి



పర్యావరణాన్ని కాపాడాలని అన్నారు. భువనగిరి మున్సిపాలిటీ లో 350 విగ్రహాలు పెట్టారని ప్రతినిత్యంఅన్నదానకార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. అన్నదాన కార్యక్రమం వినాయకునికి ప్రత్యేక ఇష్టమని అన్నారు . ఐదో తారీకు వినాయకుని



నిమర్జనాలకు జిల్లా వ్యాప్తంగా అన్ని రకాల బందోబస్తు చేశామని తెలిపారు దీనికి ప్రజలందరూ సహకరించాలని కోరారు కలెక్టర్.ఈ కార్యక్రమం లొ మందుల సామెల్ కుమారుడు మందుల సూర్య మున్సిపల్ కమిషనర్. పట్టణ సీఐ రాజేష్. చందా మహేందర్. గంగ తదితరులు పాల్గొన్నారు.

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్ గవర్నర్ ఆమోదించాలి టిఎన్టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీతల రోష పతి



**హుజూర్నగర్, సెప్టెంబర్ 2:**
బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ఆమోదించడం చారిత్రాత్మక నిర్ణయమని, దీనిని గవర్నర్ వెంటనే ఆమోదించాల్సినఅవసరంఉందని టి.ఎన్.టి.యు.సి రాష్ట్రప్రధానకార్యదర్శిశీతలరోషపతిఅభిప్రాయపడ్డారు.
హుజూర్నగర్‌లో సిమెంట్ పరిశ్రమల కార్మికుల సమావేశంలో పాల్గొన్న రో షపతి మాట్లాడుతూ, ఈ రిజర్వేషన్ ఎన్నో పోరాటాల ఫలితమని, రాబోయే స్థానిక ఎన్నికల కంటే ముందే అమలు కావాలని కోరారు.
అలాగే కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలపై దృష్టి సారించిన ఆయన – అంగన్వాడీ, ఆశ, మధ్యాహ్న భోజనం, గ్రామపంచాయతీ, మున్సిపల్, మెప్మా ఉద్యోగులుమరియుసిమెంట్ పరిశ్రమల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం నెలకు ?26,000 వేతనం చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.
పరిశ్రమల కార్మికులకు ఉద్యోగ భద్రత, ప్రతి ఒక్కరికీ ఈ ఎస్ఐ సౌకర్యం కల్పించాలని అర్హులైన కార్మికులకు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయాలని, 60 ఏళ్లు దాటిన వృద్ధ కార్మికులకు నెలకు ?10,000 వృద్ధాప్య పింఛన్ అందించాలని శీతల రోషపతి కోరారు.
ఈ సమావేశంలో నాగరాజు, గోపి, హజారు, వెంకన్న, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అసత్య ఆరోపణలకు నిరసనగా బిఆర్ఎస్ ఆధ్వర్యంలో ధర్నా

**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (సెప్టెంబర్.02)**
జనసముద్రం న్యూస్ ఘట్కేసర్ మున్సిపాలిటీలోని అంబేద్కర్ చౌరస్తాలో వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు మేడ్చల్ నియోజకవర్గ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి ఆదేశానుసారం కాళేశ్వరం ప్రాజెక్టు పై కాంగ్రెస్ సర్కార్ చేస్తున్న కుట్రలకు కక్ష సాధింపు చర్యలకు నిరసనగా ఘట్కేసర్ మున్సిపాలిటీ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బండారి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో ఘట్కేసర్,పోచారం, ఘట్కేసర్ మండలం బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపట్టారు.ఈ సందర్భంగా ఘట్కేసర్ మున్సిపాలిటీ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బండారి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ వ్యవసాయం చేసుకునే ప్రతి రైతుకు ప్రతి ఎకరాకు నీళ్లు అందించిన ఘనత ఒక కేసీఆర్ తోని సాధ్యమైంది. అలాంటి కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ ప్రభుత్వం సిబిఐ విచారణ ఆదేశించడందురదృష్టకరమని, తెలంగాణకు నీటి ప్రధాత ఎవరంటే కేసీఆర్ అని,ప్రతి ఒక్కరి నోట ఉండే మాట కేసీఆర్



అని,అలాంటి వ్యక్తిపై కక్షగట్టి కాంగ్రెస్ పార్టీ చేస్తున్నా అరాచకలను ప్రజలు ఎవరు నమ్మరని తగిన సమయంలో కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెప్తారని ఆయన అన్నారు.చివరికి కెసిఆర్ కుటుంబంలో కలహాలు సృష్టించడానికి నీచ బుద్ధిని కాంగ్రెస్ చేస్తుందని అన్నారు.రేవంత్ రెడ్డి డౌన్ డౌన్ అంటూ నిరసనలు తెలిపిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు.ఈ కార్యక్రమంలో ఘట్కేసర్ మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ పలుగుల మాధవ రెడ్డి,పోచారం మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ రెడ్యా నాయక్,సహకార బ్యాంకు మాజీ చైర్మన్లు సారా



శ్రీనివాస్ గౌడ్,డొంకిని బిక్షపతి గౌడ్,సహకార బ్యాంకు డైరెక్టర్ రేసు లక్ష్మారెడ్డి,ఘట్కేసర్ మండల్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రమేష్,మాజీ ఎంపిటిసి మేకల నర్సింగరావు,మాజీ కౌన్సిలర్లు షేక్ జహంగీర్,చందుపట్ల వెంకటరెడ్డి,బేతాళ నర్సింగ్ రావు,బండారి ఆంజనేయులు గౌడ్,జగన్మోహన్ రెడ్డి,కొమ్మిడిఅనురాధ రాఘవరెడ్డి,మాజీ సర్పంచులు శివ,కొంతం వెంకట్ రెడ్డి,మాజీ ప్రజాప్రతినిధులు, మహిళ నాయకులు,క్రియాశీలక నాయకులు, కార్యకర్తలు,ఉద్యమకారులు,అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి ఉపముఖ్యమంత్రి పాల్గొంటున్న సభను జయప్రదం చేయండి.

## దుమ్ముగూడెం మండల కాంగ్రెస్ పార్టీ పిలుపు.

**జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 2**
**బ్యూరో చీఫ్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా**

సెప్టెంబర్3వ తేదీ చంద్రుగొండ మండలం బెండాలపాడు గ్రామంలో నిర్వహిస్తున్న బహిరంగ సభలో ముఖ్య మంత్రి , శ్రీ రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క పాల్గొంటున్న బహిరంగ సభను జయప్రదం చేయు నిమిత్తం భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లంవెంకట్రావు గారి ఆదేశంతో దుమ్ముగూడెం మండల కాంగ్రెస్ పార్టీ సమావేశం వహించారు.

ఈ సమావేశంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు లంక. శ్రీనివాసరావు ప్రసంగిస్తూ అత్యంత



ప్రతిష్టాత్మకంగా జరుగుతున్న ఈ సభకు ఎమ్మెల్యే గారి ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు భారీగా తరలి వెళ్లాలని పిలుపునిచ్చారు. గౌరవ ముఖ్యమంత్రి ఉపముఖ్యమంత్రి జిల్లాకు చెందిన మంత్రులు శాసనసభ్యు లు పాల్గొంటున్న ఈ బహిరంగ సభకు మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, జడ్పీటీసీలు కాంగ్రెస్ సీనియర్ నాయకులు, యువజన కాంగ్రెస్ యుమహిళా ఎన్ ఎస్ యు ఐ, ఐ ఎన్ టి యు సి, మొదలగు అనుబంధ సంఘాల నుండి పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ శ్రేణులు తరలిరావాలని దుమ్ముగూడెం మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోరారు. ఈసమావేశంలో కాంగ్రెస్ పార్టీ లీడర్స్ పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# దివంగత మహానేతకు ఘన నివాళి

**చొప్పదండి(జనసముద్రం న్యూస్):**

రాష్ట్రానికి రెండుసార్లు ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వహించిన దివంగత మహానేత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ వైఎస్ రాజశేఖర్ రెడ్డి గారి 16 వ వర్ధంతి సందర్భంగా చొప్పదండి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు పార్టీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షులు నిజానపురం చందు ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వైఎస్ రాజశేఖర్ రెడ్డి గారు రాష్ట్రాభివృద్ధికి ఎన్నో సంస్కరణలు తీసుకువచ్చారని పేదలకు ఉచితంగా వైద్యం అందాలన్న ఉద్దేశ్యంతో ఆరోగ్య శ్రీ పథకం, 108 అంబులెన్స్ సేవలను ప్రారంభించడమే కాకుండా విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ పథకం ద్వారా ఎందరో జీవితాల్లో వెలుగులు నింపి చరిత్ర సృష్టించారన్నారు. కాంగ్రెస్ పార్టీని రాష్ట్రంతో పాటు కేంద్రంలో కూడా అధికారంలోకి రావడానికి ఆయన చేసిన కృషితో కాంగ్రెస్ కార్యకర్తల గుండెల్లో దేవుడిగా నిలిచిపోయారన్నారు. ఈ కార్యక్రమంలో చొప్పదండి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్, ఆత్మ చైర్మెన్ గుర్రం రాజేందర్ రెడ్డి,కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పేరుమాండ్ల గంగయ్య గౌడ్,మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ కొట్టే అశోక్ నాయకులు ముద్దం తిరుపతి, గుర్రం రమేష్ గౌడ్,కడారి శంకర్, తాల్లపెల్లి శ్రీనివాస్ గౌడ్, మునీగాల సుధాకర్ గౌడ్, నెరుమట్ల మల్లేశం, కళ్లెం రవీందర్, మారు తిరుపతి రెడ్డి, అనుమాండ్ల సత్యం, నూనె చందు, గుంటి స్వరూప, కోలపూరి శ్రీకాంత్,




నల్లాల అఖిల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్స్ ఇర్ల స్వామి, పత్తిపాక నరేష్, చుప్ప శ్రీనివాస్, గోస్కుల కొమురెల్లి, గ్రామశాఖ అధ్యక్షులు సత్తు శ్రీనివాస్, గడమల్ల గంగారం, కనుమల్ల రాజశేఖర్, ఆకుల సురేష్, బొడిగే తిరుపతి, పాలూరి ప్రసాద్, జహంగీర్, బుస భీమయ్య, యమ తిరుపతి, గడుగు నరేష్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాజీవ్ గాంధీ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వినాయక నిమజ్జన కార్యక్రమం

## వేలం పాటలో రూ.1,60,000/- లడ్డూను దక్కించుకున్న బండారి రవితేజ గౌడ్

**యాదాద్రి భువనగిరి జిల్లా (సెప్టెంబర్.02)**

జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండల పరిధిలోని రాఘవపురం రాజీవ్ గాంధీ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన 33 వ వార్షికోత్సవం గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఘనంగా పూజలు నిర్వహించి,వినాయక నిమజ్జన కార్యక్రమంలో భాగంగా లడ్డు వేలం పాటలో (1,60000/- లకు) ఒక లక్ష 60 వేల రూపాయలకు బండారి రవితేజ గౌడ్ తండ్రి శంకర్ గౌడ్ లడ్డుని దక్కించుకున్నారు. ఈ వినాయక నిమజ్జన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు గోలి పింగల్ రెడ్డి,పీర్జాదిగూడ మాజీ కార్పొరేటర్ కొలతూరు



మహేష్,గ్రామ పెద్దలు బండారి ఆగమయ్య గౌడ్,సుర్వి బసవరాజు గౌడ్,బండారి శంకర్ గౌడ్,గుంటిమీది అశోక్ అండాలు,ఈనాడు విలేఖరి రావుల నవీన్,రహీంఖాన్ గూడ మాజీ సర్పంచ్ మంచాల రవి,సుర్వి జంగయ్య గౌడ్,బండారి భాస్కర్



గౌడ్ మరియు రాజీవ్ గాంధీ యూత్ సభ్యులు బండారి ఆనంద్ గౌడ్,బండారి రాఘవేందర్ గౌడ్,జీకేలింగస్వామి,బుయ్యసత్యనారాయణ,దొంతిరెడ్డి అభిలాష్ రెడ్డి,విక్రమ్,బుయ్య బిక్షపతి,జీకే సురేష్, సిద్ధార్థ,అంబటి అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# కిసాన్ నగర్ వినాయక వద్ద అన్నదానం పాల్గొన్న జిల్లా కలెక్టర్

## కిసాన్ నగర్ వినాయక మండపం దగ్గర ఘనంగా సన్మానం..



**యాదాద్రి భువనగిరి జిల్లా జన సముద్రం ప్రతినిధి:**

భువనగిరి పట్టణంలోని కిసాన్ యూత్ వినాయక మండపం దగ్గర యాదాద్రి జిల్లా గ్రంథాలయ చైర్మన్ అవేజ్ చిస్తి ఆధ్వర్యంలో అన్న అన్నప్రసాదం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో పాల్గొన్న జిల్లా



కలెక్టర్ హనుమంతరావు. డిసిపి అక్షాంష్ యాదవ్ జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కుల మతాలకు అతీతంగా . హిందూ ముస్లిం భాయి భాయి అనే విధంగా గత 15 సంవత్సరాల నుంచి గ్రంథాలయ చైర్మన్అవేస్చిస్తిఆధ్వర్యంలోఅన్నదానంనిర్వహించడం ఆనందదాయకం అన్నారు. 15 సంవత్సరాల నుంచి మట్టి వినాయకుని పెట్టి పర్యావరణ కాపాడే విధంగా చేస్తున్నారని అదేవిధంగా అందరూ కూడా మట్టి వినాయకుడిని పెట్టి పర్యావరణాన్ని కాపాడాలని అన్నారు. భువనగిరి మున్సిపాలిటీ లో 350 విగ్రహాలు పెట్టారని ప్రతినిత్యం అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

అన్నదాన కార్యక్రమం వినాయకునికి ప్రత్యేక ఇష్టమని అన్నారు . ఐదో తారీకు వినాయకుని నిమర్జనాలకు జిల్లా వ్యాప్తంగా అన్ని రకాల బందోబస్తు చేశామని తెలిపారు దీనికి ప్రజలందరూ సహకరించాలని కోరారు కలెక్టర్. ఈ కార్యక్రమం లొ మందుల సామెల్ కుమారుడు మందుల సూర్య మున్సిపల్ కమిషనర్. పట్టణ సీఐ రాజేష్. చందా మహేందర్. గంగ తదితరులు పాల్గొన్నారు.




# ఘనంగా మాజీ ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి వర్ధంతి




**వెల్దండ,సెప్టెంబర్,03(జనసముద్రం న్యూస్)**

మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా వెల్దండ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మోతిలాల్ నాయక్, సింగల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఆ మహానేతను కోల్పోవడం కాంగ్రెస్ పార్టీకి తీరనిలోటని అన్నారు రాజశేఖర్ రెడ్డి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షునిగా ప్రతిపక్ష నాయకునిగా పార్టీకి ప్రజలకు ఎన్నో సేవలు అందించాలని అన్నారు అలాగే 2023లో పాదయాత్ర ద్వారా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మొత్తం పర్యటించి ప్రజా సమస్యలు తెలుసుకొని తన పాదయాత్ర ద్వారా అటు కేంద్రంలో ఇటు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి రావడానికి వారు ఎంతో కృషి చేశారని అన్నారు, అలాగే రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం రోజు మొదటి సంతకం రైతులకు ఉచిత కరెంటు ఫైల్ మీద సంతకం చేశారని అన్నారు ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు, రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా అనేకమందికి ఉచిత వైద్యం అందించిన ఘనత రాజశేఖర్ రెడ్డి అని అన్నారు ఈ కార్యక్రమంలో పుల్లయ్య, శ్రీను, ముదిగొండ రమేష్ తదితరులు పాల్గొన్నారు

# మాజీ ఎంపీటీసీ తండ్రి సుర్వి రాములు కుటుంబాన్ని

## పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే పైల శేఖర్ రెడ్డి

**జనసముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా:**

వంకమామిడి మాజి ఎంపీటీసీ సుర్వి సత్యనారాయణ గారి తండ్రి సుర్వి రాములు నిన్న మరిణించినందుకు ఈరోజు వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబసభ్యులను పరమర్శించిన భువనగిరి నియోజకవర్గ అభివృద్ధిప్రదాత మాజి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి పిఎసిఎస్ చైర్మన్ కందాల భూపాల్ రెడ్డి టిఆర్ఎస్ జిల్లా నాయకులు కోట మల్లా రెడ్డి మాజి వైస్ ఎంపీపీ పాక వెంకటేష్ యాదవ్ గారు మాజి సర్పంచ్ ల ఫోరం మండల అద్యక్షులు సామ రవీందర్ రెడ్డి గారు మున్సిపల్ వైస్ చైర్మన్ బాత్కా లింగస్వామి



యాదవ్ గారు మాజి మార్కెట్ కమిటీ డైరెక్టర్ నోముల మాధవ రెడ్డి బిఆర్ఎస్ పార్టీ మండల యూత్ ప్రెసిడెంట్ కల్యూరి శ్రీకాంత్ నోముల ఉపేందర్ రెడ్డి గ్రామ శాఖ అద్యక్షులు బొడిగె మల్లయ్య మరియు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా సింగర్ రాజేందర్ గౌడ్ ఆధ్వర్యంలో భజన కార్యక్రమం



**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (సెప్టెంబర్.02)**

జనసముద్రం న్యూస్ ఘట్కేసర్ మున్సిపాలిటీ పరిధిలోని కొండాపూర్ గ్రామంలో ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ నిలిపిన గణేష్ మండపం వద్ద నెమరగోముల గ్రామానికి చెందిన సింగర్ ఆముదాల రాజేందర్ గౌడ్ (శ్రీ భవాని భజన మండలి)భజన కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ భజన కార్యక్రమంలో ప్రజలు,భక్తులు అందరూ అత్యంత భక్తిశ్రద్ధలతో అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి

## కొణిదెల పవన్ కళ్యాణ్ గారి జన్మదిన వేడుకలు

**జనసముద్రం న్యూస్ జగిత్యాల నియోజకవర్గం ( ఆగస్టు 2)**

జగిత్యాల జిల్లా జనసేన hపార్టీ సట్ట సతీష్ గారి ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి వర్యులు జనహృదయనేత శ్రీ కొణిదెల పవన్ కళ్యాణ్ గారి 54వ జన్మదిన సందర్భంగా జగిత్యాల్ పట్టణంలోని స్థానిక వాల్మీకి ఆవాసంలో అన్న ప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించి అనంతరం చిన్నారులకు బుక్స్ మరియు పెన్నులు పంపిణీ చేసి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జనసేనకులు సట్ట సతీష్,శేఖర్ ( చింటూ), కాచం గణేష్ మానాల నటరాజ్ గుడిసె లవ్ కుమార్, గుగ్గిల శివకుమార్, వురేడి శ్రీకాంత్, అనంతుల సతీష్, బెజ్జారపు శివకుమార్,



కటకం సురేష్, కస ప్రణయ్,బింగి నవీన్, గుండేటి సాయి కృష్ణ,జోగ కళ్యాణ్,గంగారెడ్డి, ముత్యమ్ హరీష్ మరియు తదితరులు జనసేనకులు పాల్గొన్నారు

# డాక్టర్ మాజీ సీఎం విగ్రహాన్ని ఘనంగా నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు.



భువనగిరి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కూర వెంకటేష్ ఆధ్వర్యంలో విద్యానగర్లో వైఎస్ఆర్ విగ్రహానికి ఘనంగా పూలమాలవేసి నివాళులర్పించారు అనంతరం నాయకులు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టి విద్యార్థులకు ఫీజు రియంబర్మెంట్ ఆరోగ్యశ్రీ ద్వారా పేదోడికి హాస్పటల్ వైద్యం అందించాలని ఉద్దేశంతోనే ఆరోగ్యశ్రీని ప్రవేశపెట్టారన్నారు అదేవిధంగా వందరోజుల ఉపాధి



హామీ పథకాన్ని ప్రవేశపెట్టారని అన్నారు విద్యార్థులకు ఉపాధి అవకాశాలు నెలకొల్పారు ఈ కార్యక్రమంలో పిసిసి ప్రధాన కార్యదర్శి పోతున్న ప్రమోద్ కుమార్ తంగళ్ళపల్లి రవికుమార్ బర్రె జాంగిర్ గ్రంథాలయ చైర్మన ఆవేజ్ చిస్తి,పోతంశెట్టి వెంకటేశ్వర్లు పిట్టల బాలారాజు బసబోయిన రాజేష్ దేవరకొండ నరసింహ చారి పెంట ప్రవీణ్ నరాల జంగయ్య తాడూరి నరసింహ గ్యాస్ చిన్న సిరికొండ శివ రమేష్ తదితరులు పాల్గొన్నారు.




Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram